



# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

ప్రచురణ విశాఖపట్నం పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర సంపుటి:45 సంచిక మంగళవారం 30 9 2025 ఎడిటర్ కంచర్ల కంచర్ల అచ్యుతరావు పే పేజీలు 16 వేల రూ7/-

శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం తూర్పుగోదావరి పశ్చిమగోదావరి కృష్ణ గుంటూరు ప్రకాశం నెల్లూరు కర్నూలు కడప హైదరాబాద్





## ముగ్గురుంటే నో....!

### ఎలాంటి సవరణలు చేయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాత రూల్స్ ప్రకారమే స్థానిక ఎన్నికలకు..!



**హైదరాబాద్,(మనసులో మాట ) సెప్టెంబర్ 29 :** రాష్ట్రంలో స్థానిక ఎన్నికల హడావుడి మొదలైంది. మూడు విడుతల్లో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు, రెండు విడుతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధమవుతోంది. ఈ క్రమంలో సంతానం లిమిట్ ఎత్తేశారా..? లేదా..? అన్న అంశం హాట్ టాపిక్గా మారింది. ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతానం లిమిట్ ఎత్తివేశారు. 1994లో అప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించడంలో భాగంగా ఈ చట్టాన్ని అమల్లోకి తెచ్చింది. తర్వాత పలు మార్పులు జరిగాయి. 2018లో తెలంగాణ పంచాయతీరాజ్ చట్టాన్ని రూపొందించిన కేసీఆర్ ప్రభుత్వం ఈ విషయాన్ని టచ్ చేయలేదు. పాత పద్ధతికే రైట్ చెప్పింది. ప్రస్తుతం కుటుంబ నియంత్రణపై అవగాహన పెరిగినందున పాత నిబంధనను మార్చి ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వారికి సైతం పోటీ చేసే అవకాశం ఇవ్వాలని పలు రాజకీయ పార్టీలు కోరాయి. గతేడాది డిసెంబర్ 20న జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో ఈ ప్రతిపాదన రాగా మంత్రి వర్గం ఆమోదించలేదు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క కూడా ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తేసే యోచనలో ఉన్నట్టు తెలిపారు. అయితే అది కార్యరూపం దాల్చలేదు. పంచాయతీరాజ్ చట్టం 2018 సెక్షన్ 21(3) స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలున్న వారు అనర్హులు. 1994 తర్వాత మూడో సంతానం కలిగితే వారు అనర్హులని తేల్చింది. ఇటీవలి కాలంలో దక్షిణాదిలో జనాభా తగ్గిపోతోందని, ఈ క్రమంలో ఎంపీ, ఎమ్మెల్యే స్థానాలు తగ్గే చాన్స్ ఉందని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ క్రమంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇద్దరి కన్నా ఎక్కువ పిల్లలను కనాలని ఆదేశించారు. ఈ మేరకు ఏపీలోని పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించారు. దీంతో తెలంగాణలో సవరిస్తారని చర్చ జరిగింది. ఇటీవల పంచాయతీరాజ్ చట్టంలోని రిజర్వేషన్ల పరిమితిని ఎత్తేసిన రాష్ట్ర ప్రభుత్వం.. సెక్షన్ 21(3)ని సవరించలేదు. దీంతో ముగ్గురు పిల్లల నిబంధన యథాతథంగా ఉండనుంది. ఈ క్రమంలో పాత నిబంధనల ప్రకారమే సర్పంచ్, వార్డు మెంబర్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి.

## రాష్ట్రంలో ప్రతి చెరువు నిండాలి

**భూగర్భ జలాలు పెరగాలి**
**రాష్ట్రాన్ని కరువు రహితం చేయడమే లక్ష్యం**
**జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశం**

**అమరావతి, (మనసులో మాట ) సెప్టెంబర్ 29 :** మరో నెల రోజులు మాత్రమే వర్షాలు పడే అవకాశం ఉన్నందున ఈలోపుగానే రాష్ట్రంలోని అన్ని చెరువులను రిజర్వాయర్లతో పాటు నింపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లు, జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. అన్ని చెరువులను అనుసంధానిస్తూ ఈ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. భూగర్భ జలాలు పెరగాలి, కరువు అనేది తలెత్తకూడదని... దీనికి జిల్లా కలెక్టర్లే బాధ్యత తీసుకోవాలని సీఎం చెప్పారు. రాయలసీమ వరకు చూస్తే ఇంకా 9 టీఎంసీల నీటిని తరువాయి2లో



## ప్రాథమిక హక్కులను హరించొద్దు

స్థానిక ఎన్నికలు పూర్తయ్యేవరకూ వాయిదా వేయాల్సిందే

ఎస్ఐఆర్పై కేరళ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం

2లో



## డీఎస్సీలో సత్తాచాటిన విభిన్న ప్రతిభావంతుడికి కలెక్టర్ సత్కారం



2లో







# రాష్ట్రంలో చెరువు నిండాలి

**మొదటి పేజీ తరువాయి**

చెరువుల్లో నింపాల్సి ఉందన్నారు. ఒక పక్కన కృష్ణా, గోదావరి నుంచి రోజూ వేల క్యూసెక్కుల కొద్దీ వరద జలాలు సముద్రంలో కలుస్తుంటే... మరోవైపు 200 టీఎంసీల నీటిని వినియోగించుకునేందుకు పోరాడాల్సి వస్తోందని... నీటి విలువను గుర్తించి పనిచేయాలన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్లు, జలవనరుల శాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గతంలో అన్నాహజారే, రాజేంద్రసింగ్ వంటి వారితో... భూగర్భజలాలు పెంచడానికి, నీటి భద్రతకు ఎన్నో చర్యలు చేపట్టినట్టు ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అన్ని జిల్లాల్లో రిజర్వాయర్లు ఉన్నాయని వాటితో పాటు చిన్నచిన్న చెరువులు నింపడం కూడా ముఖ్యమేనని చెప్పారు. రాష్ట్రంలో 19 లక్షల వరకు వ్యవసాయ పంపుసెట్లు ఉన్నాయని... వాటి ద్వారా లక్షల ఎకరాల్లో సాగు జరుగుతోందని... ఇందుకు భూగర్భ జలాలు పెంచడం తప్పనిసరి అన్నారు.

గత ఏడాది కన్నా నిండుగా జలాశయాలు

రాష్ట్రంలో మేజర్, మీడియం రిజర్వాయర్ల సామర్థ్యం 1,106 టీఎంసీలు ఉంటే ప్రస్తుతం 965 టీఎంసీల నీటిని నింపినట్టు... గతేడాది ఇదే సమయానికి 907 టీఎంసీల మేరకు మాత్రమే నీటి నిల్వలు ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. మరో 13 శాతం మేర రిజర్వాయర్లు నింపాల్సి ఉందని వివరించారు. అలాగే రాయలసీమ వరకు చూస్తే మేజర్ రిజర్వాయర్లు 17 శాతం, మీడియం రిజర్వాయర్లు 22 శాతం నిండాల్సి ఉందన్నారు. ఈ సమీక్షకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ పాల్గొన్నారు

**డీఎస్సీలో సత్తాచాటిన విభిన్న**

## ప్రతిభావంతుడికి కలెక్టర్ సత్కారం

**కాలితో పరీక్ష రాసి విజయం**
**సాధించిన సింహాచలం నాయుడు**

**విశాఖపట్టణం(మనసులో మాట) సెప్టెంబర్ 29:** పుట్టకతోనే రెండు చేతులూ అంగవైకల్యం కలిగి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీలో ఎడమ కాలుతో పరీక్ష రాసి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉపాధ్యాయ ఉద్యోగానికి ఎంపికైన విభిన్న ప్రతిభావంతుడు జామి సింహాచలం నాయుడుని విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అభినందించారు. విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ కవిత.. సింహాచలం నాయుడిని కలెక్టర్ వద్దకు తీసుకురాగా మీటింగు హాలులో సోమవారం శాలువా కప్పి సత్కరించారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మరింత బాగా కష్టపడి చదవాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జేసీ కె. మయూర్ అశోక్, డీఆర్వో భవానీ శంకర్, ఇతర అధికారులు నాయుడ్ని కరతాళ ధ్వనులతో అభినందించారు. నాయుడుది విజయనగరం జిల్లా కొత్తవలస మండలం గనిశెట్టిపాలెం. ప్రాథమికోన్నత విద్యాభ్యాసం ఉమ్మడి విశాఖపట్టణం జిల్లాలో సాగటంతో లోకల్ కేటగిరీలో ఇక్కడి నుంచే ఎస్జీటీకి ఎంపికయ్యాడు. సింహాచలం నాయుడుకు రాష్ట్ర స్థాయిలో 320వ ర్యాంకు రాగా, దివ్యాంగుల కేటగిరీలో 4వ ర్యాంకు వచ్చింది. మెగా డీఎస్సీలో మాత్రం ఓపెన్ కేటగిరీలోనే ఉద్యోగం సాధించి అందరికీ స్ఫూర్తిగా నిలిచాడు.

## రేపు ఢిల్లీకి ముఖ్యమంత్రి చంద్రబాబు

**సీఐఐ సదస్సులో పాల్గొననున్న సీఎం**

అమరావతి, **(మనసులో మాట) సెప్టెంబర్ 29:**:– ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రేపు ఢిల్లీ వెళ్లనున్నారు. ఉదయం 10.15 గంటలకు విజయవాడ విమానాశ్రయం నుంచి ఢిల్లీ బయలుదేరి వెళ్లనున్నారు. మధ్యాహ్నం 12.50 గంటలకు ఆయన ఢిల్లీ చేరుకోనున్నారు. విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో సీఐఐతో కలిసి నిర్వహించనున్న పెట్టుబడుల సదస్సుకు పారిశ్రామిక వేత్తలను సీఎం ఆహ్వానించనున్నారు. భాగస్వామ్య సదస్సుకు దేశ విదేశాల్లోని పెట్టుబడిదారులను ఆహ్వానించేందుకు ప్రభుత్వం రోడ్‌షోలు నిర్వహిస్తూ పారిశ్రామిక వేత్తలను ఇప్పటికే ఆహ్వానిస్తోంది. ఈ క్రమంలో ఢిల్లీలో భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో సదస్సు నిర్వహిస్తున్నారు. రేపు సాయంత్రం 04.45 గంటలకు ఐటీసీ మౌర్యలో జరిగే సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్రమంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్‌తోనూ సీఎం భేటీ కానున్నారు. రాత్రికి ఢిల్లీలోనే సీఎం బస చేయనున్నారు.

1వ తేదీ గజపతినగరంలో పేదల సేవలో కార్యక్రమం

అక్టోబర్ 1వ తేదీన విజయనగరం జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటిస్తారు. ఢిల్లీ నుంచి నేరుగా విశాఖపట్నం చేరుకుని అక్కడి నుంచి గజపతినగరం నియోజకవర్గం దత్తి గ్రామానికి చేరుకుంటారు. అక్కడ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో భాగంగా పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 02.40 గంటలకు పార్టీ కార్యకర్తలతో సీఎం సమావేశమవుతారు. సాయంత్రం అమరావతి చేరుకుంటారు.

## నేడు పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు



**అమరావతి(మనసులో మాట) సెప్టెంబర్ 29:** ఉత్తరాంధ్ర, పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో మంగళవారం అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మరోవైపు కృష్ణా, గోదావరి నదులకు వరద ప్రవాహం హెచ్చుతగ్గులుగా కొనసాగుతుందని తెలిపారు. గోదావరి నదికి ధవళేశ్వరంలో కాటన్ బ్యారేజీ వద్ద ఇన్‌ఫ్లో 9.71 లక్షల క్యూసెక్కులుగా ఉందని, బుధవారం నాటికి 12 లక్షల నుంచి 12.50 లక్షలకు చేరే అవకాశం ఉందని హెచ్చరించారు. నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

**-ఇంద్రకీలాద్రి పై మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం-దుర్గమ్మ దయతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది-ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**
**ప్రభుత్వం తరఫున దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం దంపతులు**

**విజయవాడ, (మనసులో మాట) సెప్టెంబర్ 29:** దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూలానక్షత్రం సందర్భంగా సోమవారం ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మను సీఎం దంపతులు దర్శించుకున్నారు. చంద్రబాబు ఆలయానికి చేరుకోగానే మంత్రులు ఆనం రాంనారాయణ రెడ్డి, కొల్లు రవీంద్ర, ఎంపీ కేశినేని చిన్ని, జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, దేవదాయ శాఖ కమిషనర్, దేవాలయ పాలక మండలి ఛైర్మన్, ఈవో, ఆలయ కమిటీ సభ్యులతో పాటు వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబుకు వేద పండితులు పరివట్టం చుట్టారు. ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. దర్శనానంతరం ముఖ్యమంత్రి దంపతులకు వేద పండితులు వేదాశీర్వచనమిచ్చి..తీర్ధ ప్రసాదాలు అందించారు. సీఎంకు అమ్మవారి చిత్రపటాన్ని మంత్రి ఆనం అందించారు.

**ప్రజలు ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలి**

దుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలకు సేవలందిస్తున్నట్టు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. 'ప్రభుత్వం తరఫున దుర్గమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నాను. రాష్ట్ర ప్రజలకు సుఖసంతోషాలు అందించాలని కోరుకున్నాను. దుర్గమ్మ దయతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది.. ప్రాజెక్టులన్నీ జలకళతో ఉన్నాయి. ప్రజలంతా ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలి...రాష్ట్ర సంపద పెరగాలి. నవరాత్రుల సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు దుర్గమ్మను దర్శించుకుంటున్నారు. ఇవాళ ఒక్క రోజే 1.20 లక్షల మంది అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశాం. పవిత్రతను కాపాడుతూ ఎక్కువ మందికి దర్శన భాగ్యం కల్పించేలా ఏర్పాట్లు చేశాం. ప్రసాదంలో నాణ్యత పెంచాం, వీఐపీ దర్శనాలను క్రమబద్ధీకరించాం. ఎక్కువ సమయం సాధారణ భక్తులకే కేటాయించాం." అని సీఎం చెప్పారు. ఇంద్రకీలాద్రిని అభివృద్ధి చేసి భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు.

**ఘనంగా పుష్కరాల నిర్వహణ**

"దుర్గమ్మ ఆశీస్సులతో ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోంది. ప్రజలకు సేవ చేస్తున్న కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలను దుర్గమ్మ ఆశీర్వదించాలని కోరుకున్నాను. 2014–19 మధ్య కాలంలోనే దుర్గగుడి అభివృద్ధికి చర్యలు తీసుకున్నాం. నేడు మళ్లీ అభివృద్ధి పనులు చేస్తున్నాం. ఒకేసారి 1,500 మందికి సరిపడేలా రూ.26 కోట్లతో అన్నప్రసాద భవనం నిర్మిస్తున్నాం. ఆరు నెలల్లో దీన్ని అందుబాటులోకి తెస్తాం. రూ.27 కోట్లతో కొత్త ప్రసాదం తయారీ కేంద్రాన్ని మూడు నెలల్లో పూర్తి చేస్తాం. రూ.5 కోట్లతో పూజా మండపం, దాతల సహకారంతో యాగశాల నిర్మిస్తాం. రూ.14 కోట్లతో ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్ వంటి వాటిని ఐదు నెలల్లో పూర్తి చేస్తాం. 2027 గోదావరి, 2028 కృష్ణా పుష్కరాలు కూడా ఘనంగా నిర్వహిస్తాం. ప్రభుత్వం చేసే మంచి పనులకు దుర్గమ్మ దీవెనలు ఉండాలి. దసరా సందర్భంగా విజయవాడ ఉత్సవ్ నిర్వహిస్తున్నాం. దసరా అంటే విజయవాడ గుర్తుకు వచ్చేలా కార్యక్రమాలు చేపట్టాం. తిరుమల కొండపై ఉన్నంత



స్థలం..ఇంద్రకీలాద్రిపై లేదు. విజయవాడ నగరంలోనే వసతి ఏర్పాటు చేసుకోవాలి. అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతున్నాం. ఆదాయం లేని దేవాలయాలకు ప్రభుత్వం నిధులు ఇస్తోంది' అని ముఖ్యమంత్రి వివరించారు

## ప్రాథమిక హక్కులను హరించొద్దు

తిరువనంతపురం : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ద్వారా ప్రజల ప్రాథమిక హక్కులను హరించే చర్యలను ఎన్నికల సంఘం మానుకోవాలని, ఓటర్ల జాబితాను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నవీకరించాలని కేరళ అసెంబ్లీ ఏకగ్రీవంగా డిమాండ్ చేసింది. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ సోమవారం ప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి పాలక ఎల్‌డిఎఫ్, ప్రతిపక్ష యుడిఎఫ్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయి. ఇసిఐ ఎస్ఐఆర్ చేపడుతున్న సమయం, 2002 జాబితాను ఆధారంగా వినియోగించాలనే నిర్ణయం, ఓటర్ల కోసం నిర్దేశించిన అర్హత షరతులపై అసెంబ్లీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. మైనారిటీ కమ్యూనిటీలు, మహిళలు, పేద కుటుంబాలు, ఎస్‌సి, ఎస్‌టి తెగలు, విదేశీ ఓటర్ల హక్కును ఎస్ఐఆర్ నిరాకరించవచ్చునని తీర్మానంలో పేర్కొంది. కేరళలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయని, 2026లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని, ఈ సమయంలో ఎస్ఐఆర్ చేపట్టాలనే ఇసిఐ ఎత్తుగడ దురుద్దేశంతో కూడుకున్నదని విమర్శించిం ది. 2002లో రాష్ట్రంలో చివరిసారిగా ఎస్ఐఆర్ నిర్వహించినప్పుడు రూపొందించిన ఓటర్ల జాబితాలను ప్రస్తుత ఎస్ఐఆర్‌కు ఆధారపత్రంగా వినియోగించా లనే ప్రణాళిక అశాస్త్రీయమైనదని పేర్కొంది.ఎస్ఐఆర్‌కు లోబడి ఎలక్టోరల్ రోల్స్ తయారీ ఎన్ఆర్‌సి అమలుకు పరోక్ష మార్గంలక్టోరల్ రోల్స్‌ను ఎస్ఐఆర్‌కి లోబడి చేయాలనే ఇసిఐ నిర్ణయం జాతీయ పౌర రిజిస్టర్ (ఎన్ఆర్‌సి)ను అమలు చేయడానికి పరోక్ష మార్గంగా పేర్కొంటూ తీర్మానంలో ఆందోళన వ్యక్తం చేసింది. ఈ చర్య ఓటర్ల బహిష్కరణ రాజకీయాలుగా అభివర్ణించింది. బీహార్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియ ఇటువంటి ఆందోళనలను ధ్రువీకరించింది. ఎస్ఐఆర్ రాజ్యాంగ చెల్లుబాటు సుప్రీంకోర్టు పరిశీలనలో ఉన్నప్పటికీ .. ఎన్నికలు సమీపిస్తున్న కేరళ, తమిళనాడు, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ అమలు చేయడంలో చూపిన తొందరపాటును అమాయకపు చర్యగా గుర్తించలేమని పేర్కొంది. పౌరసత్వ సవరణ చట్టాన్ని పునరుద్ధరింపచేసేందుకు వినియోగించే సెక్షన్లను ఎస్ఐఆర్‌లో వినియోగిస్తున్నారని, పౌరసత్వాన్ని మత ఆధారితంగా చేయడానికి ప్రయత్నించడం ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న సవాలు అని తీర్మానం తెలిపింది. 1987 తర్వాత జన్మించిన వ్యక్తులు వారి తల్లిదండ్రుల్లో ఎవరికైనా పౌరసత్వానికి సంబంధించిన ఆధారాలను సమర్పించాలనే షరతు వయోజన ఓటు హక్కును విస్మరిస్తుంది. 2003 తర్వాత జన్మించిన వ్యక్తులు ఇద్దరు తల్లిదండ్రుల పౌరసత్వ ఆధారాలను సమర్పించాలి. రికార్డులను రూపొందించలేకపోయారనే కారణంతో జాబితా నుండి వ్యక్తులను మినహాయించడం రాజ్యాంగం హామీ ఇచ్చిన వయోజన ఓటు హక్కును తిరస్కరించడమేనని తీర్మానంలో పేర్కొంది.త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించనున్న నేపథ్యంలో..అవి పూర్తయ్యేంత వరకు ఎస్ఐఆర్‌ను వాయిదా వేయాలని ఎల్‌డిఎఫ్, యుడిఎఫ్ డిమాండ్ చేశాయి. సెప్టెంబర్ 20న తిరువనంతపురంలో సిఇఒ రతన్ యు. కేల్కర్ ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి సమావేశంలో వారి అభ్యంతరాలను అధికారికంగా తెలియజేసిన సంగతి తెలిసిందే. ఎస్ఐఆర్ కోసం తాజా జాబితాలను వినియోగించాలని, గుర్తింపు పత్రాల జాబితాలో రేషన్ కార్డును కూడా చేర్చాలని రాజకీయపార్టీలు ఇసిఐని కోరాయి.

## తగ్గని కృష్ణమ్మ ఉధృతి

**శ్రీశైలానికి ఆరు లక్షల క్యూసెక్కులు**
**నాగార్జున సాగర్, ప్రకాశం బ్యారేజీకి కొనసాగుతున్న వరద**
**లోతట్టు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : విపత్తు సంస్థ**



అమరావతి, **(మనసులో మాట) సెప్టెంబర్ 29:**కృష్ణమ్మ ఉధృతి కొనసాగుతుంది. ఎగువ జూరాల, సుంకేసుల, హంద్రీ నుంచి వరద కొనసాగుతుండడంతో శ్రీశైలానికి 6,00,363 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. దీంతో బ్యారేజీ పది గేట్లను 23 అడుగుల మేర ఎత్తి 5,22,040 క్యూసెక్కులను దిగువ నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. పులిచింతలకు 5.92 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా వచ్చిన నీటిని వచ్చినట్టు దిగువసాగర్‌కు విడుదల చేస్తున్నారు. పులిచింతల, నాగార్జున సాగర్ నుంచి ప్రకాశం బ్యారేజీకి 6,86,074 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుంది. ఇక్కడ రెండో నెంబరు ప్రమాద హెచ్చరికను కొనసా గిస్తున్నారు. బ్యారేజీకి చెందిన 69 గేట్లను ఎత్తి సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ఏడు లక్షల క్యూసెక్కుల వరద వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. కృష్ణా, గోదావరి పరీవాహక ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం రెండు ఎన్‌డిఆర్ఎఫ్, నాలుగు ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేశారు. పర్యాటకశాఖ బోట్లను తాళ్లతో కట్టేశారు. కృష్ణా నది పరీవాహక లోతట్టు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ సూచించారు.రాజధానికి వరద తాకిడగురటూరు జిల్లాలోని తుళ్లూరు, తాడేపల్లి, కొల్లిపర, దుగ్గిరాల మండలాల్లోని నదీ పరివాహక ప్రాంతంలోని పలు గ్రామాలకు వరద నీరు చేరింది. తుళ్లూరు, కొల్లిపర మండలాల్లోని లంక గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. కొల్లిపర, దుగ్గిరాల తుళ్లూరు, తాడేపల్లి మండలాల్లో 12 వేల ఎకరాల్లో వరి పంట నీటమునిగింది. కంద, అరటి, పసుపు, కూరగాయల తోటలు నీట మునిగాయి. దాదాపు నాలుగు వేల ఎకరాల్లో ఉద్యాన పంటలు నీట మునిగినట్టు అధికారులు తెలిపారు. పల్నాడు జిల్లా దాచేపల్లి, అమరావతి, అచ్చంపేట, మాచవరం మండలాల్లో పది వేల ఎకరాల్లో పత్తి పంట దెబ్బతింది. కృష్ణాతీరంలోని ఎనిమిది మండలాల్లో పంటలు నీట మునగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారకృష్ణాలో1087 హెక్టార్లలో ఉద్యాన పంటలు నష్టకృష్ణాలో 1634 మంది రైతులకు సంబంధించిన 2174 ఎకరాలు ఉద్యానవన పంటలు నీట మునిగాయి. కృష్ణానది పరీవాహక ప్రాంతాల్లోని అరటి, కంద, బొప్పాయి, తమలపాకులు, కూరగా యలు, మల్బరీ తదితర పంటలు ముంపుకు గురయ్యాయి.

## బల్క్ డ్రగ్ పార్కుకు బ్రేక్

**పూర్తిగా రద్దు చేసేంతవరకు**
**దీక్షలు కొనసాగిస్తాం : మత్స్యకారుల ప్రకటన**

నక్కపల్లి (అనకాపల్లి జిల్లా) : అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద ఏర్పాటు చేయతలపెట్టిన బల్క్‌డ్రగ్ పార్కుకు వ్యతిరేకంగా రాజయ్యపేట మత్స్యకారులు చేస్తున్న పోరాటానికి రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చింది. పనులను తాత్కాలికంగా ఆపివేసింది. ఈ మేరకు రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత సోమవారం ప్రకటించారు. సమస్య పరిష్కారమయ్యే వరకు పనులను ఆపాలని ఆదేశించినట్లు అనిత తెలిపారు. అయితే, మత్స్యకారులు మాత్రం బల్క్‌డ్రగ్ పార్కు ఏర్పాటు ప్రతిపాదనను పూర్తిగా రద్దు చేయాలని, అంత వరకు తమ నిరాహార దీక్షలు కొనసాగుతాయని ప్రకటించారు. అంతకుముందు మత్స్యకారులు నిర్వహిస్తున్న నిరాహారదీక్ష శిబిరం వద్దకు హోంశాఖ మంత్రి అనిత వెళ్లారు. మత్స్యకార నాయకులు, రాజకీయ పార్టీల నేతలు బల్క్‌డ్రగ్ పార్కు ఏర్పాటు వల్ల జరిగే నష్టాన్ని హోం మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మత్స్యకారుల ఉపాధి, ఉనికిని దెబ్బతీసే దీనిని తక్షణమే రద్దు చేస్తున్నట్లు ప్రకటించాలని కోరారు. హోంమంత్రి మాట్లాడుతూ, రాజయ్యపేట గ్రామానికి చెందిన కొంతమంది మత్స్యకారులు కమిటీగా ఏర్పడితే, వారందరినీ దసరా వెళ్లిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దగ్గరకు తీసుకెళ్తానని హామీ ఇచ్చి బయలుదేరుతుండగా, మత్స్యకారులంతా ఒక్కసారిగా ఆమె కాన్వాయ్‌ను అడ్డగించారు. బల్క్ డ్రగ్ పార్కు నిలుపుదల చేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో మంత్రి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



బల్క్‌డ్రగ్ పార్క్ ఏర్పాటు తలపెట్టాయని, తాను మాట ఇవ్వడానికి అవకాశం లేదని చెప్పారు. ఈ సమాధానంతో ఆగ్రహించిన మత్స్యకారులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు.వాహనాలు వెళ్లకుండా రోడ్డుపై తాటి చెట్టును అడ్డుగా పెట్టి, బైఠాయించారు. పోలీసులు అదుపు చేసే ప్రయత్నం చేసినప్పటికీ, మత్స్యకారులు ఎదురు తిరిగారు. తమ ఉనికిని, ఉపాధిని దెబ్బతీసే బల్క్‌డ్రగ్ పార్క్‌ను పూర్తిగా రద్దు చేస్తామన్న హామీ ఇచ్చేవరకు కదలనివ్వబోమని ప్రకటించారు. గతంలో హెటిరో డ్రగ్స్ పైప్‌లైన్ వేసే సందర్భంలో తామంతా చేపట్టిన ఆందోళనలో పాల్గొని కంపెనీకి వ్యతిరేకంగా అనిత మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. మత్స్యకారులకు చేపలు వేట తప్ప, మరే వృత్తి రాదని, సముద్రానికి దూరం చేయొద్దని కోరారు. పోలీసులు ఎంత ప్రయత్నించినప్పటికీ, మత్స్యకారులు రోడ్డుపై నుంచి పక్కకు జరగలేదు.


## పెన్షన్ ల పంపిణీకి నిధులు విడుదల

**63,50,765 మంది లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ల పంపిణీకి రూ. 2,745.05 కోట్లు విడుదల**
**కొత్తగా మంజూరైన 10,578 మంది స్పౌజ్ పెన్షన్ ల కోసం అదనంగా రూ. 4.23 కోట్లు**
**విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం దత్తి గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి సీఎం**

అమరావతి,(మనసులో మాట) సెప్టెంబర్ 29: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీర్ భరోసా పెన్షన్ పథకం కింద అక్టోబర్ ఒకటవ తేదీన 63,50,765 మంది లబ్ధిదారులకు పెన్షన్ మొత్తాన్ని పంపిణీ చేసేందుకు రూ. 2,745.05 కోట్లు గ్రామ, వార్డు సచివాలయాలకు విడుదల చేసిందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. కొత్తగా మంజూరైన 10,578 మంది స్పౌజ్ పెన్షన్ లబ్దిదారులకు అక్టోబర్ 1న పెన్షన్ పంపిణీ చేయడానికి రూ. 4.23 కోట్లు కూడా విడుదలచేశామని మంత్రి చెప్పారు. బుధవారం జరిగే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం దత్తి గ్రామంలో ముఖ్యమంత్రి సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని మంత్రి తెలియజేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత మొదటిసారిగా విజయనగరం జిల్లాలో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న గజపతినగరం నియోజకవర్గంలో పేదల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి పాల్గొనడం ఆనందించదగ్గ విషయమన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన ప్రారంభమైన తర్వాత పెన్షన్ల ద్వారా 45 వేల కోట్ల రూపాయలు లబ్ధిదారులకు అందించామని మంత్రి తెలిపారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి పింఛన్ల కోసం రూ. 32,143 కోట్లు బడ్జెట్ కేటాయించగా, ఇందులో ఏప్రిల్ నుంచి అక్టోబర్ 2025 వరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ల పంపిణీకి రూ. 19,111.85 కోట్లు విడుదలయ్యాయని తెలిపారు. దేశంలో మరే రాష్ట్ర ప్రభుత్వం కూడా పెన్షన్ కోసం ఏడాదిలో రూ. 10,000 కోట్లకు మించి కేటాయించడం లేదని తెలియజేశారు. పెన్షన్ పంపిణీ ప్రక్రియ మరింత పారదర్శకంగా ఉండేలా, లబ్ధిదారుల ఇంటి వద్దే పెన్షన్ అందించడం తోపాటు వారి జియో–కోఆర్డినేట్స్‌ను కూడా నమోదు చేస్తున్నామని అన్నారు. దేశంలో సామాజిక భద్రతా పెన్షన్ కోసం అత్యధిక మొత్తాన్ని ఖర్చు చేస్తున్నది

# ఆత్మవిశ్వాసమే భారత జట్టు బ్రహ్మాస్త్రం: ఆనంద్ మహీంద్రా

(మనసులో మాట) 29:టీమ్ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంపై ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ హర్షం వ్యక్తంచేశారు. పాక్‌పై భారత్ విజయం సాధించిన తీరుని ఆనంద్ మహీంద్రా ప్రశంసించారు. ఆత్మవిశ్వాసమే బ్రహ్మాస్త్రంగా చేసుకొన్న భారత క్రికెటర్లు కఠిన పరిస్థితుల్లోను పాక్‌ను సులభంగా ఓడించారన్నారు. మ్యాచ్ ప్రారంభంలో ప్రత్యర్థి ఓపెనర్ల దూకుడును మన బౌలర్లు చూసినప్పటికీ.. ఎటువంటి ఆందోళన లేకుండా ఏకాగ్రతతో వారిని కుప్పకూల్చారని పేర్కొన్నారు. బ్యాటింగ్ సమయంలో క్రికెటర్లు మన టాప్ బ్యాటర్లు త్వరగా ఔటవడాన్ని చూశారన్నారు. అయినా ఏమాత్రం వెనకడుగు వేయకుండా తమ ఉక్కు సంకల్పంతో ప్రశాంతంగా, ఓపిగ్గా లక్ష్య ఛేదన పూర్తి చేశారని కొనియాడారు.తెర వెనక కృషిని పట్టించుకోవట్లేదు: ఎంపీ శశిథరూర్‌పాకిస్థాన్‌ను ఫైనల్‌లో చిత్తు చేసిన టీమ్ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంతో దేశం మొత్తం సంబరాల్లో మునిగిపోయింది. ఈక్రమంలో ఆసియా కప్‌పై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. విజయాల సంబరాల్లో మునిగి అందరూ క్రికెటర్లను ప్రశంసిస్తున్నారే తప్ప.. ఎవరూ తెర వెనక కృషిని పట్టించుకోవట్లేదని విచారం వ్యక్తంచేశారు. తరచూ జట్టు కోసం నిందలు పడే కోచ్ గంభీర్ టీమ్‌ను ఎంపిక చేసిన సెలక్టర్ల ను అభినందించాలన్నారు. జట్టు తప్పు చేస్తే ఎప్పుడూ వారే నిందలు పడతారని.. అదే టీం విజయం సాధించినప్పుడు మాత్రం ఎవరూ వారిని పట్టించుకోరని పేర్కొన్నారు. ఈసారి అన్నీ పక్కాగా చేసినందుకు కోచ్‌ను, సెలక్టర్లను అభినందిద్దాం అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.పాకిస్థాన్‌పై అదిరే విజయం సాధించి భారత్ ఆసియా కప్ విజేత (గా నిలిచింది. ఉత్కంఠగా సాగిన ఫైనల్ పోరులో దాయాది జట్టుపై టీమ్ఇండియా 5 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత బౌలర్లు విజృంభించడంతో పాక్ 19.1 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు తమదైన శైలిలో విజృంభించి పాక్‌కు చెమటలు పట్టించారు.





# విస్కీ వినియోగంలో కర్ణాటక టాప్



(మనసులోమాట) 29: భారత్‌లో తయారయ్యే విదేశీ మద్యం (ఐఎంఎఫ్ఎల్) వినియోగంలో దక్షిణాది రాష్ట్రాలు ముందున్నాయి. మద్యం అమ్మకాలకు సంబంధించి గత ఆర్థిక సంవత్సరంలో 58 శాతం రాబడి ఈ రాష్ట్రాల నుంచే వచ్చింది. దేశవ్యాప్తంగా విస్కీ వినియోగంలో కర్ణాటక తొలిస్థానంలో నిలిచిందని (మొత్తం అమ్మకాల్లో 17 శాతం) కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఆల్కహాలిక్ బేవరేజ్ కంపెనీస్ (సీఐఏబీసీ) వెల్లడించింది. పుదుచ్చేరితోపాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, దేశవ్యాప్తంగా 40.17 కోట్ల విస్కీ కేసుల అమ్మకాలు జరగగా.. అందులో దక్షిణాది రాష్ట్రాల్లో 23.18 కోట్ల కేసులు విక్రయించినట్లు సీఐఏబీసీ తెలిపింది. కర్ణాటకలో అత్యధికంగా 6.88 కోట్ల కేసులు (17 శాతం) అమ్ముడుపోగా, 6.47 కోట్ల కేసులతో తమిళనాడు (16 శాతం) రెండోస్థానంలో నిలిచింది. ఆంధ్రప్రదేశ్ (3.55 కోట్లు), తెలంగాణ (3.1 కోట్లు), కేరళ (2.29 కోట్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

# అమెరికాలో కలకలం



అమెరికా,(మనసులోమాట) 29: కాల్పులు కలకలం సృష్టించాయి. నార్త్ కరోలినాలో కాల్పులు చోటుచేసుకున్న గంటల్లోనే మిషిగన్‌లోనూ కాల్పులు జరిగాయి. ఈ ఘటనల్లో నలుగురు మృతి చెందగా.. 17 మంది గాయపడ్డారు. మిషిగన్ రాష్ట్రంలోని గ్రాండ్ బ్లాంక్‌లోని మోర్మాన్ చర్చి వద్ద ఆదివారం ఓ దుండగుడు కాల్పులకు తెగబడ్డాడు. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా.. 9 మంది గాయపడ్డారు. నిందితుడు తొలుత వాహనంతో చర్చిని ఢీకొట్టి.. ఆ తర్వాత నిప్పుపెట్టినట్లు తెలుస్తోంది. చర్చి మంటల్లో చిక్కుకుంది. ఈ సమయంలో చర్చిలో వందల మంది ఉన్నారు. బాధితుల పరిస్థితి ఎలా ఉందనే విషయాన్ని వెల్లడించనప్పటికీ..నిందితుడు హతమైనట్లు పోలీసులు పేర్కొన్నారు. నార్త్ కరోలినాలోనూ..ఉత్తర కరోలినాలోని అమెరికన్ ఫిష్ కంపెనీ రెస్టారెంట్ సమీపంలో శనివారం రాత్రి (అమెరికా కాలమానం ప్రకారం) కాల్పుల ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందగా.. 8 మంది గాయపడ్డారు. గుర్తు తెలియని ఓ బోటు నార్త్ కరోలినాలోని సౌత్‌పోర్ట్ యాట్ బేసిన్‌లో ఉన్న అమెరికన్ ఫిష్ కంపెనీ రెస్టారెంట్ వద్దకు వచ్చింది. బోటులోని వ్యక్తి ఒక్కసారిగా కాల్పులకు పాల్పడ్డాడు. అనంతరం దుండగుడు అదే బోటులో పారిపోయాడు. మరోవైపు.. కాల్పులు జరిపినట్లు అనుమానిస్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# జిలేబీ ఆకారంలో మీసాలు.. ఆకట్టుకుంటున్న రావణుడి దిష్టిబొమ్మలు



సిర్సా,(మనసులోమాట) 29: దసరా పండగ సందర్భంగా రావణుడి దిష్టిబొమ్మలు దహనం చేయడం సర్వసాధారణం. ఈ ఏడాది హరియాణాలోని సిర్సాలో జిలేబీ ఆకారపు మీసాలతో రూపొందించిన రావణుడి దిష్టిబొమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. 70 అడుగుల పొడవున్న ఈ దిష్టిబొమ్మను దిల్లీకి చెందిన కళాకారుడు బాబా భగత్ రూపొందించారు. రావణ, కుంభకర్ణ, మేఘనాథ్ తదితరులు దిష్టిబొమ్మలు తయారు చేయడంలో ఆయనకు 40 ఏళ్లకుపైగా అనుభవం ఉంది. "ఈసారి మేం సిర్సావాసులకు భిన్నమైనదానిని చూపించాలనుకున్నాం. జిలేబీ ఆకారపు మీసాలతో ఉన్న రావణుడి బొమ్మలను పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించాం" అని తెలిపారుదిల్లీ, సిర్సా ప్రాంతాల్లో కొన్నేళ్లుగా వేలాది దిష్టిబొమ్మలను తయారు చేస్తున్నట్లు భగత్ చెప్పారు. తమ లక్ష్యం డబ్బు సంపాదన కాదని.. పిల్లలకు రామాయణ ఇతిహాసాల గురించి వివరించడమేనని వెల్లడించారు. వీటి నిర్మాణంల భారీ దిష్టిబొమ్మలను రూపొందించడానికి నెలల తరబడి కష్టపడుతున్నట్లు వివరించారు. ఈ దిష్టిబొమ్మలను లక్షల రూపాయల విలువైన పటాసులతో అలంకరించారు. దసరా పండగ సందర్భంగా అక్టోబర్ 2న వీటిని పేల్చి పండగ సంబరాలను జరుపుకోనున్నారు. ఇక ఈ జిలేబీ మీసాల రావణుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాడు. ఈ బొమ్మలతో సందర్శకులు సెల్ఫీలు, వీడియోలు తీసుకుంటూ సందడి చేస్తున్నారు.

# భారత్‌తో ఆర్థిక భాగస్వామ్యానికి ఎలాంటి ముప్పు లేదు



ఐరాస,(మనసులోమాట) 29: భారత జాతీయ ప్రయోజనాలను, ప్రధాని మోదీ అనుసరిస్తున్న స్వతంత్ర విదేశాంగ విధానాన్ని తమ దేశం ఎల్లప్పుడూ గౌరవిస్తుందని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ వ్యాఖ్యానించారు. అమెరికా లేదా మరే ఇతర దేశంతో భారత్ కొనసాగించే సంబంధాలు రష్యాపై ఎలాంటి ప్రభావాన్ని చూపవని ఆయన ఉద్ఘాటించారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 80వ సమావేశంలో సెర్గీ లవ్రోవ్ మాట్లాడుతూ.. "భారత్, రష్యా మధ్య చాలాకాలంగా విశేషమైన వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది. మేం అత్యున్నత స్థాయిలో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం. ఇరు దేశాల మధ్య విస్తృత ద్వైపాక్షిక ఎజెండా ఉంది. వాణిజ్యం, సైనిక, సాంకేతిక సహకారం, ఆర్థిక, కృత్రిమ మేధ, వంటి కీలక విషయాల్లో సన్నిహిత సమన్వయం కొనసాగిస్తున్నాం. భారత్-రష్యా ఆర్థిక భాగస్వామ్యానికి ఎలాంటి ముప్పు లేదు. భారత్ తన భాగస్వాములను తానే ఎంచుకుంటుంది" అని లవ్రోవ్ వ్యాఖ్యానించారు.డిసెంబరులో భారత్‌కు పుతిన్'డిసెంబరులో మా అధ్యక్షుడు పుతిన్ భారత్‌లో పర్యటించేందుకు సిద్ధమవుతున్నారు. ఇరు దేశాల మధ్య జరిగే సాధారణ దౌత్య చర్చల్లో భాగంగా ఈ ఏడాదిలో విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ రష్యాలో పర్యటించే అవకాశం ఉంది" అని లవ్రోవ్ వెల్లడించారు. రష్యా, నాటో దేశాల నడుమ ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో.. తమ దేశానికి ఐరోపాపై దాడిచేసే ఉద్దేశం లేదని, కానీ తమకు వ్యతిరేకంగా దుందుడుకు చర్యలకు పాల్పడితే మాత్రం ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని లవ్రోవ్ హెచ్చరించారు.

## సినిమాలనూ వదలని ట్రంప్..

# విదేశీ చిత్రాలపై 100% సుంకాలు



: అమెరికా (మనసులోమాట) 29:అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. అమెరికా వెలుపల నిర్మించే చిత్రాలపై 100 శాతం సుంకం విధిస్తామని పేర్కొన్నారు. చిన్న పిల్లల నుంచి క్యాండీని లాక్కున్నట్లు ఇతర దేశాలు తమ సినిమా నిర్మాణ వ్యాపారాన్ని లాక్కున్నాయని ఆరోపించారు. ఈ మేరకు ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. అయితే ఈ సుంకాలు ఎప్పటి నుంచి వర్తించేదీ మాత్రం వెల్లడించలేదు."అమెరికా వెలుపల నిర్మించే అన్ని సినిమాలపై నూరు శాతం సుంకం విధించబోతున్నాం. మా సినిమా నిర్మాణ వ్యాపారాన్ని ఇతర దేశాలు దొంగిలించాయి. పిల్లాడి నుంచి మిఠాయిని దొంగిలించినట్లు మా వద్ద నుంచి లాక్కున్నాయి. ముఖ్యంగా కాలిఫోర్నియాకు ఉన్న బలహీన, అసమర్థత గవర్నర్ వల్ల ఈ పరిస్థితి తలెత్తింది. దీర్ఘకాలికంగా ఉన్న ఈ సమస్యను నూరు శాతం సుంకాలు విధించడం ద్వారా పరిష్కరించి అమెరికాను మరోసారి అగ్రస్థానంలో నిలుపుతాను" అంటూ ట్రంప్ ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు.సుంకాలు ఎప్పటి నుంచి? ఎలా విధిస్తారు? అనేది దానిపై ఇంకా స్పష్టత రాలేదు. దీనిపై వైట్‌హౌస్ నుంచి అధికారిక ప్రకటనేదీ వెలువడలేదు. అయితే, హాలీవుడ్‌ను దృష్టిలో పెట్టుకుని ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం కారణంగా భారతీయ చలనచిత్ర పరిశ్రమపై కూడా ప్రభావం పడుతుందని నిపుణులు భావిస్తున్నారు. ముఖ్యంగా తెలుగు సినిమాలకూ అమెరికా పెద్ద మార్కెట్. ట్రంప్ తాజా నిర్ణయం సినీ పరిశ్రమపై ఏ స్థాయిలో పడుతుందో తెలియాలంటే దీనికి సంబంధించిన మార్గదర్శకాలు రావాల్సి ఉంటుంది. అమెరికా అధ్యక్షుడి సుంకాల నిర్ణయం వేళ అమెరికా మార్కెట్‌లో నెట్‌ఫ్లిక్స్ షేరు విలువ 1.5 శాతం మేర పతనమైంది.

# ఉద్యోగులకు లుఫ్తాన్సా షాక్.. రాబోయే 5 ఏళ్లలో 4,000 ఉద్యోగాల కోత




జర్మనీ (మనసులోమాట) 29:జర్మనీ జర్మనీకి చెందిన ప్రముఖ ఎయిర్‌లైన్స్ లుఫ్తాన్సా భారీ ఉద్యోగాల కోతకు సిద్ధమైంది. వచ్చే ఐదేళ్లలో 4,000 ఉద్యోగులను తొలగించనున్నట్లు ప్రకటించింది. పైలట్లు, కేబిన్ క్రూ, గ్రౌండ్‌స్టాఫ్ వంటి ఆపరేషనల్ పోస్టులతో పోలిస్తే అడ్మిన్‌స్ట్రేటివ్ పోస్టులే ఎక్కువ ప్రభావితం కానున్నట్లు సమాచారం. ఆర్థిక సవాళ్ల కారణంగా లుఫ్తాన్సా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోం ది.లుఫ్తాన్సా ఎయిర్‌లైన్స్‌కు యూరోవింగ్స్, ఆస్ట్రియన్ ఎయిర్‌లైన్స్, స్విస్, బ్రస్సెల్స్ ఎయిర్‌లైన్స్ వంటి అనుబంధ సంస్థలూ ఉన్నాయి. మొత్తంగా ఈ కంపెనీలో ప్రపంచవ్యాప్తంగా 1.03 లక్షల సిబ్బంది పనిచేస్తున్నారు. అయితే, జర్మనీ వరుసగా రెండో ఏడాది మాంద్యంలోకి వెళ్లింది. నిరుద్యోగం 10 ఏళ్ల గరిష్ఠానికి చేరింది. ఒక్క లుఫ్తాన్సానే కాదు.. జర్మనీకి చెందిన మరో దిగ్గజం బాష్ కూడా ఇటీవలే ప్రపంచవ్యాప్తంగా 13 వేల ఉద్యోగాలను.. అంటే తమ మొత్తం సిబ్బందిలో 3 శాతం తొలగిస్తున్నట్లు ప్రకటించింది.'భవిష్యత్తులో డిజిటలైజేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వాడకం పెరగడంతో చాలా ప్రాసెస్‌లు ఆటోమేటిక్‌గా మారతాయి. దీనివల్ల కొన్ని అడ్మినిస్ట్రేటివ్ పనులకు మానవ వనరులు అవసరం ఎక్కువగా ఉండదు" అని లుఫ్తాన్సా ప్రకటనలో పేర్కొంది. 2028 నుంచి 2030 మధ్యకాలానికి 8-10 శాతం ఆపరేటింగ్ మార్జిన్ సాధించడమే తమ లక్ష్యమని కంపెనీ తెలిపింది. అంతర్జాతీయ విమానయాన రంగంలో తీవ్ర పోటీ, ప్రతికూల ఆర్థిక పరిస్థితులు ఎదుర్కొనేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు లుఫ్తాన్సా స్పష్టం చేసింది.

# రెండు గంటలు సలహా ఇచ్చి..రూ.11 కోట్లు తీసుకున్నా: ప్రశాంత్ కిశోర్ ప్రచారం




బిహార్(మనసులోమాట) 29:బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతోన్న వేళ.. జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ముమ్మర ప్రచారం చేస్తున్నారు. ఈసందర్భంగా తన పార్టీ విరాళాల గురించి వస్తోన్న ఆరోపణలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఒక రెండు గంటల పాటు సలహా ఇచ్చినందుకు రూ.11 కోట్లు తీసుకున్నా. ఇది ఈ బిహార్ కుర్రాడి శక్తి" అని ప్రశాంత్ కిశోర్ వ్యాఖ్యలు చేశారు. తాను నిధులను వృత్తిపరమైన ఫీజులతోనే సమకూర్చుకొన్నట్లు వెల్లడించారు. జీఎస్టీ, ఇన్‌కమ్‌ట్యాక్స్ చెల్లించి.. తన సొమ్మును పార్టీకి విరాళంగా ఇచ్చినట్లు వివరించారు. డొల్ల కంపెనీల నుంచి విరాళాలు వస్తున్నాయని ఆరోపించిన వారికి మీడియా ఎదుట గట్టి కౌంటర్ ఇచ్చారు. డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి గురించి మాట్లాడుతూ.. 1995లో ఓ హత్య కేసులో ఆయన దోషిగా తేలారని, ఆయన్ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అప్పట్లో తాను మైనర్‌నంటూ తప్పుడు పత్రాలు సమర్పించడం వల్ల ఆయన శిక్ష నుంచి తప్పించుకున్నారని ఆరోపించారుప్రస్తుతం అధికారంలో ఉన్న జేడీయూ, విపక్ష ఆర్జేడీ పై ప్రశాంత్ తీవ్ర విమర్శలు చేస్తున్నారు. పదోతరగతి పూర్తిచేయని ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి.. డిగ్రీ పట్టా పొందడంపై ఆశ్చర్యం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో కాషాయ పార్టీ నేతలు తీవ్రస్థాయిలో అవినీతికి పాల్పడుతున్నారని, వాళ్లు లాలూ కంటే ఎక్కువ అవినీతిపరులని ఆరోపించారు. ఓ సందర్భంలో ఆర్జేడీ నాయకుడు లాలూప్రసాద్ యాదవ్ కుటుంబం గురించి మాట్లాడుతూ.. 'ప్రజలంతా తమ పిల్లలను ఎలా చూసుకోవాలో లాలూప్రసాద్ యాదవ్ ) నుంచి నేర్చుకోవాలి. ఆయన కుమారుడు తేజస్వీ యాదవ్ 9వ తరగతి కూడా పాస్ కాలేదు. లాలూ తన కుమారుడి భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతున్నారు. తేజస్వీని బిహార్‌కు రాజును చేయాలని తెగ ఉబలాటపడుతున్నారు. సామాన్యుల పిల్లలు గ్రాడ్యుయేషన్ పూర్తిచేసినా.. వారికి ఉద్యోగాలు రావడం లేదు" అని పీకే దుయ్యబట్టారు.

# నేను ఎక్కడికీ పారిపోను: నేపాల్ మాజీ ప్రధాని ఓలి



నేపాల్ (మనసులోమాట) 29:ఇటీవల నేపాల్ లో జరిగిన జెన్-జెడ్ ఆందోళనల నేపథ్యంలో నేపాల్ మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలీ దేశం వీడి వెళ్లనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ వార్తలపై ఓలీ స్పందిస్తూ.. తనపై జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. తాను దేశం విడిచి ఎక్కడికీ పారిపోనని అన్నారు. ఎటువంటి ఆధారం లేని ఈ ప్రభుత్వానికి దేశాన్ని అప్పజెప్పి తాను పారిపోతానని అనుకుంటున్నారా..? అని పార్టీ యువ విభాగాన్ని ప్రశ్నించారు. ప్రస్తుత ప్రభుత్వం తన భద్రత, అధికారిక హక్కులను రద్దు చేయడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారుతాను ఎవరికీ భయపడనని.. దేశంలోనే ఉండి తన రాజకీయ పోరాటాన్ని కొనసాగిస్తానని ఓలీ అన్నారు. దేశంలో శాంతిభద్రతలు, రాజ్యాంగ పాలనను తిరిగి పునరుద్ధరించడానికి కట్టుబడి ఉన్నానన్నారు. సుశీలా కార్కి నేతృత్వంలోని పరిపాలనకు ఎటువంటి చట్టబద్ధత లేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజల తీర్పుతో కాకుండా.. విధ్వంసం శక్తుల ద్వారా అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. ఇప్పటికి కూడా తనకు బెదిరింపు సందేశాలు వస్తున్నాయన్నారు. నిరసనకారులు తన నివాసాన్ని ధ్వంసం చేయడంతో ప్రస్తుతం గుండు ప్రాంతంలోని అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. నేపాలీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేర్ బహదూర్ దేవుబా, అర్జు రాణా దేవుబా, రమేష్ లేఖక్ సహా ఇతర నాయకుల పాస్‌పోర్ట్‌లను నిలిపివేయాలని తన నేతృత్వంలోని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు వస్తున్న వార్తలన్నీ అవాస్తవాలని స్పష్టం చేశారు. ఇటీవల సామాజిక మాధ్యమాల నిషేధంతో మొదలై.. అవినీతికి వ్యతిరేక ఉద్యమంగా మారిన నేపాల్ ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. దీంతో ప్రధాని కేపీ శర్మ సహా పలువురు మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే సుశీలా కార్కిని తాత్కాలిక ప్రధానిగా జెన్-జీ ఎంపిక చేసింది. కార్కి సిఫార్సు మేరకు దేశ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ పార్లమెంటును రద్దు చేశారు. 2026 మార్చి 5న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు.

# ఎన్‌పీటీ నుంచి వైదొలగనున్న ఇరాన్

దుబాయ్,(మనసులోమాట) 29: తమ అణు కార్యక్రమంపై ఐరాస మళ్లీ ఆంక్షలు విధించడంమీద ఎలా స్పందించాలనే విషయంలో ఇరాన్ మల్లగుల్లాలు పడుతోంది. అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందం (ఎన్‌పీటీ) నుంచి వైదొలగే విషయాన్ని పార్లమెంటు పరిశీలించనుందని చట్టసభ సభ్యుడు ఇస్మాయిల్ కొవాసారి వెల్లడించారు. అక్రమ తీర్మానాల ద్వారా తమపై చర్యలు తీసుకోవాలని ఏ దేశమైనా భావిస్తే తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని స్పీకర్ మొహమ్మద్ బఘేర్ ఖాలిబఫ్ ఆదివారం పార్లమెంటు వేదికగా స్పష్టంచేశారు. ఇరాన్‌పై ఆంక్షలు అమల్లోకి రావడంతో ఇప్పటికే ఆహారం, నిధుల కొరత ఎదుర్కొంటున్న దేశం మరింత కష్టాల్లోకి జారనుంది. ఆంక్షలను ఆపేందుకు ఇరాన్ ప్రయత్నించినా విఫలమైంది. ఐరాస ఆంక్షల ప్రకారం.. ఇరాన్‌కు విదేశాల్లో ఉన్న ఆస్తులను స్తంభింపజేయడం, ఆయుధ ఒప్పందాలు నిలిపివేయడం వంటివి చేయనున్నారు. ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమంపై చర్యలు తీసుకోవడం కూడా ఈ జాబితాలో ఉంది. ఇరాన్‌పై ఆంక్షల విషయంలో ఐరోపా దేశాల చొరవను అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కొనియాడారు.

# జార్జియా మెలోనీ ఆత్మకథకు మోదీ ముందుమాట



దిల్లీ,(మనసులోమాట) 29: భారత్, ఇటలీ ప్రధానులు నరేంద్రమోదీ, జార్జియా మెలోనీ మంచి స్నేహితులు అంతర్జాతీయ వేదికలపై వారిద్దరూ కలుసుకొన్నప్పుడు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటుం టారు. ఈ స్నేహంతో మెలోనీ పుస్తకానికి మోదీ ముందుమాట రాశారు. పేరిట రాసిన మెలోనీ ఆత్మకథ ఇండియన్ ఎడిషన్‌ను త్వరలో మార్కెట్‌లోకి తీసుకురానున్నారు. దీనిని 'హర్ మన్‌కీ బాత్' అని అభివర్ణించిన ప్రధాని మోదీ.. ముందుమాట రాశారు. అది తనకు దక్కిన గొప్ప గౌరవం అని ఎక్స్ వేదికగా వెల్లడించారు. "పీఎం మెలోనీ జీవితం, నాయకత్వం కాలంతో సంబంధం లేని సత్యాలను మనకు గుర్తుచేస్తాయి. ఈ ఉత్తేజకర జీవిత చరిత్రకు భారత్‌లో మంచి ఆదరణ లభిస్తుంది" అని రాసుకొచ్చారు. సాంస్కృతిక వారసత్వం, సమానత్వంపై ఆమెకు అమితమైన విశ్వాసం ఉందని కొనియాడారు. ఎన్నో అంశాల్లో ఇరుదేశాల మధ్య సారుప్యతలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ బుక్ అసలు వెర్షన్ 2021లోనే పబ్లిష్ అయి, బెస్ట్ సెల్లర్‌గా నిలిచింది. అప్పుడు మెలోనీ విపక్షంలో ఉన్నారు. 2025, జూన్‌లో దీనిని అమెరికాలో విడుదల చేశారు. అప్పుడు దానికి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెద్ద కుమారుడు ముందుమాట రాశారు. ఈ పుస్తకంలో మెలోనీ తాను ఎదుర్కొన్న సవాళ్లు, ఎన్నికల ప్రచార సమయంలో గర్భిణిగా, అవివాహితురాలైన తల్లిగా ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రస్తావించారు.కాగా.. మోదీ, మెలోనీలు దిగిన ఫొటోలు ఎప్పుడూ నెట్టింట్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్న సంగతి తెలిసిందే. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని దుబాయ్ వేదికగా జరిగిన 'కాప్ 28' సదస్సు సందర్భంగా వీరిద్దరూ సెల్ఫీ తీసుకున్నారు. దీన్ని మెలోని ఎక్స్‌లో షేర్ చేశారు. దానికి మెలోడీ (ఇద్దరి పేర్లలోని అక్షరాలు కలిసేలా) అనే హ్యాష్‌ట్యాగ్‌ను జత చేశారు. అప్పటినుంచి ఈపదం ట్రెండ్ అయ్యింది. నాటి ఫొటోపై ప్రధాని మోదీ కూడా స్పందిస్తూ.. "స్నేహితుల్ని కలుసుకోవడం ఎల్లప్పుడూ సంతోషంగా ఉంటుంది" అని బదులిచ్చారు. ఇటలీ, కెనడాలో జరిగిన జీ7 సదస్సులోనూ వీరు దిగిన ఫొటోలు నెట్టింట చక్కర్లు కొట్టాయి.




మనసులో మాట KANCHARLA

EDITORIAL

# ప్రపంచంలో అశాంతి పవనాలు

ఈ పరిస్థితులను ఇలాగే వదిలేస్తే మూడో ప్రపంచ యుద్ధాన్ని ఏరికోరి ఆహ్వానించడమే అవుతుంది. శాంతి భద్రతలు కరువైతే యుద్ధోన్మాదం విలయతాండవం చేయక తప్పదు. ఇప్పటి వరకు జరిగిన యుద్ధాలు, పలు దేశాల మధ్య జరుగుతున్న సంఘర్షణలు ఈ విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ఇటీవలి కాలంలో ప్రపంచంలో అ శాంతి పడగవిప్పి బుసలు కొడుతున్నది. గాజాలో రక్తపాతమైనా,- ఇజ్రాయి ల్-హమాస్‌ల పోరాటమైనా, ఇరాన్‌పై అమెరికా, -ఇజ్రాయిల్ దాడులైనా, భారత్‌లోని పహల్గాంలో పాక్ ఉగ్రవాదులు సాగించిన నరమేథమైనా, రష్యా-, ఉక్రెయిన్ దేశాల మధ్య సంవత్సరాల తరబడి కొనసాగుతున్న భీకర యుద్ధం ఇలా ఏదీ తీసుకున్నా ప్రపంచంలో అశాంతి పవనాలు వీచేలా చేస్తున్నాయి. అమెరికా అ ధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన లక్ష్య సాధన కోసం ప్రపంచ దేశాలపై అధిక సుంకాలు విధించి ట్రేడ్ వార్‌కు తెర తీశారు. నేపాల్ వంటి దేశాలు ప్రజాగ్రహజ్వాలల్లో చిక్కుకున్నాయి. గతంలో శ్రీలంక, బంగ్లాదేశ్ వంటి దేశాల్లో ప్రజల తిరుగుబాటుతో ప్రభుత్వాలే పతనమయ్యాయి. ఈ దెబ్బకు ప్రపంచంలో పలు దేశాలు ఆర్థికంగా చితికిపోయాయి. ఒక వైపు యుద్ధాలతో.. మ రో వైపు అగ్రరాజ్యాల ఆధిపత్య ధోరణులతో ప్రపంచ శాంతికి తీవ్ర విఘాతం కలు గుతున్నది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపుల పర్వం.. భారత్‌కు చైనాను దగ్గరయ్యేలా చేసింది. మూడు బలమైన దేశాలైన భారత్, రష్యా, చైనాలు ఏకమైతే అమెరికాకు దీర్ఘకాలంలో ఎదురయ్యే సమస్యల గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. బ్రిక్స్ దేశాల బలోపేతం ఏక ధృవ ప్రపంచ విచ్ఛిన్నానికి మార్గం సుగమం చేస్తుంది. ట్రంప్ విధిస్తున్న టారిఫ్‌ల వల్ల ప్రపంచ వాణిజ్య రంగం అతలాకుతలం కావడమే కాకుండా ట్రేడ్ వార్ వల్ల వివిధ దేశాల మధ్య సం బంధాలు దెబ్బతింటున్నాయి. ఇటీవల ఖతార్‌పై ఇజ్రాయిల్ ఆకస్మికంగా వైమానిక దాడులు జరపడం ఆశ్చర్యం కలి గించింది. దీంతో వర్తమాన ప్రపంచం అశాంతికి నిలయంలా మారిపోయింది. యుద్ధాలతో నరకయాతనఈ పరిస్థితులను ఇలాగే వదిలేస్తే మూడో ప్రపంచ యుద్ధాన్ని ఏరికోరి ఆ హ్వానించడమే అవుతుంది. శాంతి భద్రతలు కరువైతే యుద్ధోన్మాదం విలయతాం డవం చేయక తప్పదు. ఎక్కడైతే శాంతి సుస్థిరతలకు భంగం వాటిల్లుతుందో, అక్కడ అభివృద్ధి కుంటుపడుతుంది. ఇప్పటి వరకు జరిగిన యుద్ధాలు, పలుదేశాల మధ్య సంఘర్షణలు ఈ విషయాన్ని స్ప ష్టంగా తెలియజేసున్నాయి. ప్రపంచంలోని ఇప్పటికీ చాలా దేశాల్లో ప్రజలు జీవించడానికి కనీస మౌలిక సదుపాయాలు లేవు. ఆకలి, దరిద్రం, నిరుద్యోగం, నిరక్షరాస్యత, అవినీతి వంటి పలు అంశాలు ప్రజలను పట్టి పీడిస్తున్నాయి. మూలిగే నక్కపై తాటి పండు పడిన చందంగా సామ్రాజ్య విస్తరణ కోసం వివిధ దేశాల మధ్య జరిగే యు ద్ధాల వలన ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. ఇక భా రతదేశం కూడా అనేక దండయాత్రలకు గురైంది. స్వాతంత్ర్యానంతరం కూడా చై నా, పాకిస్తాన్ దేశాలతో భారతదేశం అనేక ఇబ్బందులకు గురికావడం చూస్తునే ఉన్నాం. భారతదేశం ప్ర పంచంలో అత్యధిక జనాభా గల ప్రజాస్వామ్య దేశం. అణ్వస్త్ర సామర్ధ్యం కలిగిన బాధ్యతాయుతమైన దేశం. ప్రపంచ దేశాలతో వి స్తృ తమైన వాణిజ్య సంబంధాలు కలిగి, 4.19 ట్రిలియన్ డాలర్లతో నాల్గవ బలమైన ఆర్థిక వ్యవస్థగా అవతరించిన భారత్‌కు ఇతర దేశాల సమస్యలను పరిష్కరించగల నేర్పు, ఓర్పు ఉన్నాయి. అం దుకే రష్యా, ఉక్రెయిన్ల మధ్య యుద్ధాన్ని నిలువరించడానికి భారత్ మధ్యవర్తిత్వం వహించాలని కొన్ని ప్రపంచ దేశాలు భావిస్తున్నాయి. రష్యా చమురును కొనుగోలు చేసే దేశాల్లో భారత్ ముందు వరుసలో ఉంది. అందువల్లే రష్యా-, ఉ క్రెయిన్ల మధ్య యుద్ధ విరమణకు మన దేశం పూర్తి స్ధాయిలో చొరవ తీసుకునే అవకాశం ఉండడం లేదు.శక్తిమంతంగా భారతరష్యా వద్ద భారత్ చమురు కొనుగోలు చేయడమే ఉక్రెయిన్-, రష్యాల మధ్య యుద్ధ విరమణ జరగకపోవడానికి కారణమని ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యలు అర్ధ రహితం. నోబెల్ శాంతి బహుమతి కోసం ఆరాటపడుతున్న రష్యా-, ఉక్రెయిన్ యుద్ధం విషయంలో మాత్రం ఏం చేయలేకపోతున్నారు. అయితే ఈ ఏడాది చి వర్లో లేదా వచ్చే ఏడాది ప్రథమార్ధంలో ర ష్యా, ఉక్రెయిన్ యుద్ధానికి చరమగీతం పా డే అవకాశముంది. ఇదే గనుక జరిగితే ప్ర పంచం ఒక గండం నుంచి బయటపడిన ట్లే. ఇక భారత్ భవిష్యత్తులో ప్రపంచంలో శాంతి స్థాపన విషయంలో కీలక భూమిక పోషించే అవకాశముంది. పాలస్తీనా విషయంలో భారత్ తన విదేశాంగ విధానం మార్చుకుని ఇజ్రాయిల్‌కు మద్దతు పలకడాన్ని పలు రాజకీయ పక్షాలు ఇప్పటి వ రకు విమర్శించాయి. అయితే గాజాపై ఇ జ్రాయిల్ జరుపుతున్న దాడులకు వ్యతిరేకంగా, పాలస్తీనాకు మద్దతుగా ఇటీవల ఐ క్యరాజ్య సమితిలో భారత్ ఓటు వేయడం గమనార్హం. భారత్ శాంతి కాముక దేశమ ని ఈ పరిణామం నిరూపించింది. ప్ర పంచ వ్యాప్తంగా భారత్‌కు పెరుగుతున్న ఆ దరణ దృష్ట్యా.. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు వీటో హక్కు దక్కాల్సిన అవసరముంది. ఐక్యరాజ్య సమితి ఆ విర్భావ సమయంలో 51 దేశాలకు సభ్యత్వముంటే ఇప్పుడా సంఖ్య 193కు పె రిగింది. భద్రతా మండలిలో 15 సభ్య దేశాలుంటే.. వీటిలో అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స్, బ్రిటన్‌లు శాశ్వత సభ్య దేశాలుగా అధికారం చెలాయిస్తుండడంతో . ప్రపంచంలో శాంతి స్థాపనే ధ్యేయంగా ఉ న్నత ఆశయాలతో ఏర్పడిన ఐరాస సంస్థ ఇలా నిస్తేజంగా మారడం ఘోరవైఫల్యం కింద లెక్కకట్టొచ్చు. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన హసీనా ప్ర భుత్వాన్ని కూల్చినప్పుడు ప్రపంచ దేశాలను శాసిస్తున్న పెద్దరికం ఎక్కడికి పో యింది? గాజా విషయంలో ఐక్యరాజ్యసమితి పాత్ర ఎంత? దశాబ్దాల తరబడి భా రత్ పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదంతో యుద్ధం చేస్తున్నా మౌనంగా ఉండడంపై ఐరాస సమాధానం చెప్పాల్సిందే.

# నిద్ర లేవగానే ఫోన్ చెక్ చేస్తున్నారా



ఉదయం నిద్ర లేవగానే మొబైల్ చెక్ చేసుకోవడం చాలామందికి అలవాటు. ఈ క్రమంలో అలారం ఆఫ్ చేయడానికనో లేదంటే రాత్రి నుంచి ఏయే నోటిఫికేషన్లు వచ్చాయన్న ఆతృతతోనో ఫోన్లో లీనమైపోతుంటారు. మరి, మీకూ ఈ అలవాటుందా? అయితే వెంటనే మానుకోమంటున్నారు నిపుణులు.ఉదయం నిద్ర లేవగానే మొబైల్ చెక్ చేసుకోవడం చాలామందికి అలవాటు. ఈ క్రమంలో అలారం ఆఫ్ చేయడానికనో లేదంటే రాత్రి నుంచి ఏయే నోటిఫికేషన్లు వచ్చాయన్న ఆతృతతోనో ఫోన్లో లీనమైపోతుంటారు. మరి, మీకూ ఈ అలవాటుందా? అయితే వెంటనే మానుకోమంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఉదయాన్నే మొబైల్‌తో గడపడం వల్ల ఆరోగ్యపరంగా పలు సమస్యలు తలెత్తడమే కాదు.. జీవనశైలి కూడా దెబ్బతింటుందని చెబుతున్నారు. మరి, అదెలాగో తెలుసుకుందాం రండి..ఈ సమస్యలు!నిద్ర లేవగానే మొబైల్‌లో నెట్ ఆన్ చేస్తాం. దాంతో నోటిఫికేషన్లు వెల్లువలా వచ్చేస్తాయి. వాటిలో పాజిటివ్ సమాచారమే కాదు.. నెగెటివ్ సమాచారమూ ఉంటుంది. ఇవి చూశాక ఒత్తిడి, ఆందోళనలు తలెత్తడం సహజమే! వీటి ప్రభావం ఇటు వ్యక్తిగత పనుల పైనే కాదు.. ఆఫీస్ బాధ్యతల పైనా పడుతుందంటున్నారు నిపుణులు.ఉ దయాన్నే ఫోన్ చూడడం వల్ల జీవ గడియారం పైనా ప్రతికూల ప్రభావం పడుతుందంటున్నారు నిపుణులు. తద్వారా నిద్రలేమి సమస్య తలెత్తుతుంది. దీనివల్ల ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ విడుదలై.. ఈస్ట్రోజెన్, ప్రొజెస్టరాన్ హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీస్తుందంటున్నారు నిపుణులు. ఫలితంగా వివిధ సమస్యలు తలెత్తుతాయట. మొబైల్ ఫోన్ల నుంచి వచ్చే నీలి కాంతి ఇటు పిల్లల పైనా, అటు పెద్దల పైనా ప్రతికూల ప్రభావం చూపుతుందంటున్నారు నిపుణులు.రోజంతా ఆఫీస్ పనులతో హడావిడే సరిపోతుంది! ఇక ఆఫీస్ నుంచి ఇంటికొచ్చే సరికే అలసిపోతుంటాం.. మరోవైపు పిల్లల బాధ్యతలు, ఇంటి పనులూ చేసుకోక తప్పదు. ఇలాంటప్పుడు భాగస్వామితో, కుటుంబ సభ్యులతో కాస్త సమయం గడపడానికి ఉదయమే సరైన సమయం అంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఆ సమయంలోనే మనసు ప్రశాంతంగా ఉంటుంది కాబట్టి! అయితే ఆ సమయాన్ని కూడా ఫోన్ చూడ్డానికి వినియోగిస్తుంటారు చాలామంది. ఈ అలవాటు అనుబంధాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందంటున్నారు నిపుణులు.ఫోన్‌కు బదులు ఇవి!ఉదయాన్నే ఫోన్ చెక్ చేస్తూ లేని సమస్యల్ని కొని తెచ్చుకునే కంటే దీనికి దూరంగా ఉ ండడమే మేలంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో లేవగానే మొబైల్ నుంచి దృష్టిని మళ్లించాలంటే ఈ సింపుల్ చిట్కాలు పనికొస్తాయంటున్నారు.చాలామంది అలారం కోసం మొబైల్‌ను పక్కనే పెట్టుకుంటారు. ఉదయాన్నే అలారం ఆఫ్ చేస్తూ స్క్రోలింగ్ మొదలుపెట్టేస్తుంటారు. అందుకే దీనికి బదులు గడియారంలోనే అలారం సెట్ చేసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.ఫోన్‌ను పక్కన పెట్టి.. వ్యాయామం, ధ్యానం, నడక, ఇంటి పనులపై దృష్టి పెడితే సరి! వీటితో శారీరకంగా ఆరోగ్యం.. మానసికంగా ప్రశాంతత.. రెండూ చేకూరతాయి. ఉదయాన్నే ఫోన్ పైకి దృష్టి మళ్లకుండా ఉండాలంటే.. కాసేపు నోటిఫికేషన్లు రాకుండా ఆఫ్ చేసుకొని పెట్టుకోవడం మంచిది. అత్యవసరమైతే మధ్యమధ్యలో చెక్ చేసుకొని.. వెంటనే ఆఫ్ చేసేయడం మంచిది.చాలామంది మహిళలు తమ అభిరుచులపై దృష్టి పెట్టే సమ–యమే లేదంటారు. నిద్ర లేవగానే ఓ అరగంట సమయం దీనికి కేటాయించుకోవచ్చు. తద్వారా ఈ సమయంలో ఫోన్ ఉపయోగం కూడా తగ్గుతుంది.ఉదయాన్నే ఫోన్ ఉపయోగాన్ని ఒక్కసారిగా తగ్గించడానికి ఇబ్బంది పడుతుంటారు కొందరు. దీంతో ఒత్తిడిగా ఫీలవుతుంటారు. ఇలా జరగకుండా.. మొదట ఓ వారం పాటు ఓ పావు గంట ఫోన్ చూడకుండా ఉండేలా ప్లాన్ చేసుకోవాలి. ఆ తర్వాత క్రమంగా సమ–యాన్ని పెంచుకుంటూ పోవాలి. దీనివల్లా మేలు జరుగుతుంది.


# మీకు 40 దాటాయా

పెట్టిన వస్తువు ఓ పట్టాన దొరకదు... ఆలోచన ఎంతకీ ఓ కొలిక్కిరాదు... విసుగు, అలసట, నీరసం, నొప్పులు... నలభైలు దాటగానే మహిళలంతా ఎదుర్కొనే విషయాలే. అలాగని తేలిగ్గా తీసుకోకూడదు. జీవనశైలిలో మార్పులు చేసుకోవాలి. ఎట్టిన వస్తువు ఓ పట్టాన దొరకదు... ఆలోచన ఎంతకీ ఓ కొలిక్కిరాదు... విసుగు, అలసట, నీరసం, నొప్పులు... నలభైలు దాటగానే మహిళలంతా ఎదుర్కొనే విషయాలే. అలాగని తేలిగ్గా తీసుకోకూడదు. జీవనశైలిలో మార్పులు చేసుకోవాలి. నాలుగు పదులు దాటితే మహిళల శరీరంలో హార్మోన్లలో మార్పులు, ఎముకల బలహీనత, గుండె జబ్బుల ప్రమాదం, మానసిక చింతలు... ఎక్కువే. వీటిని అడ్డుకోగల రోగనిరోధకశక్తిని పెంచుకోవాలంటే ఆహారంతో పాటు జీవనశైలిలోనూ మార్పు చేసుకోవాలి. ముఖ్యంగా గుడ్లు, చికెన్, చేపలు, పప్పు, పనీర్, నట్స్... వంటి ప్రొటీన్ పుష్కలంగా ఉన్న ఆహారం తీసుకోవాలి. ఇవి మెటబాలిజాన్ని మెరుగుపరిచి కండరాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. అలానే కాల్షియం కోసం పాలు, పెరుగు, ఆకుకూరలు, చీజ్ వంటివి డైట్‌లో చేర్చుకుంటే ఎముకలు బలంగా మారి ఆస్టియో పోరోసిస్ వంటి సమస్యలు రావు. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచి, ఒంట్లోని వాపులు తగ్గాలంటే... క్యారెట్లు, బెర్రీలు, ఆకుకూరలు... వంటివి తీసుకోవాలి. వీటిల్లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇక, జీర్ణప్రక్రియ సక్రమంగా సాగాలంటే ఓట్స్, బ్రౌన్‌రైస్, బీన్స్, డ్రైఫ్రూట్స్ వంటివాటికి ప్రాధాన్యం ఇవ్వాలి. ఈ మార్పులు చేసుకుంటూనే



తగినంతగా నిద్రపోవడం, రోజులో కనీసం 45 నిమిషాలు వ్యాయామానికి సమయం కల్పించుకోవడం... వంటివన్నీ అవసరం. మీకు తెలుసా? నవజాత శిశువులు నలుపు, తెలుపు, బూడిద వర్ణాల్ని మాత్రమే చూడగలరని కొందరంటే, ఇతర రంగుల్నీ చూడగలరనీ అయితే అవి అస్పష్టంగా కనిపిస్తాయనీ అంటున్నారు మరికొందరు నిపుణులు. వాటిల్లోనూ మొదట గుర్తించేది ఎరుపు రంగేనట.

# కంటి చూపు మందగి-



మీకు ఎప్పుడైనా మీ కంటిచూపు మసకబారుతోందని, రంగులు వెలసినట్లు కనిపిస్తున్నాయని, లేదా గతంలో కంటే ఎక్కువగా ప్రకాశవంతమైన కాంతి మిమ్మల్ని ఇబ్బంది పెడుతోందని, మీకు ఎప్పుడైనా అనిపించిందా? ఈ లక్షణాలు కంటి శుక్లం యొక్క ప్రారంభ సంకేతాలు కావచ్చు. ఈ సమస్య చాలా సాధారణమైనప్పటికీ ఇది చికిత్స చేయగల కంటి వ్యాధి. మీ కంటిలోని స్పష్టమైన కంటి లెన్స్‌పై తెల్లటి పొరలు వ్యాపించినపుడు కంటి శుక్లం వస్తుంది. దీనివల్ల స్పష్టంగా చూడటం చాల ఇబ్బందికరంగా మారుతుంది. హైదరాబాద్ నిజాంపేట్‌లోని శ్రీశ్రీ హొలిస్టిక్ హాస్పిటల్స్‌లో అత్యుత్తమ నేత్రవైద్య నిపుణురాలు డాక్టర్ తుశారా అలూరి.. కంటి శుక్లాలని త్వరగా గుర్తించడం యొక్క ప్రాముఖ్యతను మరియు దృష్టిని కాపాడటానికి సకాలంలో శస్త్రచికిత్స ఎంత కీలకమో వివరిస్తున్నారు.అంధత్వానికి ఇదే ప్రధాన కారణం..!భారతదేశంలో, ముఖ్యంగా వృద్ధులలో, కంటి శుక్లం చికిత్స చేయగలిగే అంధత్వానికి ప్రధాన కారణంగా ఉంది. దీన్ని అధిగమించడానికి, భారతదేశం 2022 రికార్డు స్థాయిలో 83.4 లక్షల కంటి శుక్లానికి శస్త్రచికిత్సలు నిర్వహించింది. ప్రస్తుతం సంవత్సరానికి ఒక్క మిలియన్ జనాభాకు సుమారు 3,000 శస్త్రచికిత్సల రేటు అవసరం ఉన్నప్పటికీ, చికిత్స పొందని కేసుల రేటుని తగ్గించడానికి 2030 నాటికి కనీసం 30% వృద్ధి అవసరమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దృష్టి లోపానికి ప్రధాన కారణంకంటి శుక్లాలు భారతదేశంలో దృష్టి లోపానికి ప్రధాన కారణం, అయితే సకాలంలో శస్త్రచికిత్సతో వాటిని పూర్తిగా నయం చేయవచ్చునేది శుభవార్త. దీనికి చికిత్సను ఆలస్యం చేయడం వల్ల దృష్టి మరింత దిగజారడమే కాకుండా వ్యక్తి భద్రత, స్వాతంత్ర్యం మరియు మొత్తం జీవన నాణ్యతపై కూడా ప్రభావం చూపుతుంది. శ్రీ శ్రీ హొలిస్టిక్ హాస్పిటల్స్‌లో నిపుణులైన కంటి సంరక్షణ బృందం అధునాతన కంటి శుక్ల నిర్ధారణ, తాజా ఇంట్రాఓక్యులర్ లెన్స్ టెక్నాలజీతో శస్త్రచికిత్సను అందిస్తారు. మీ కంటిచూపు మరియు జీవన నాణ్యతను కాపాడుకోవడానికి వీలైనంత త్వరగా సంప్రదింపులను బుక్ చేసుకోండి.కంటి శుక్లాల ఎందుకు ఏర్పడుతాయి?కంటి శుక్లాలు కంటి యొక్క సహజ లెల్స్‌ను ప్రోటీన్లు ఒకదానితో ఒకటి గుమిగూడినప్పుడు ఏర్పడతాయి. దీనివల్ల చూపు మసకబారుతుంది. దీనికి వృద్ధాప్యం అత్యంత సాధారణ కారణం అయితే, మధుమేహం, ధూమపానం, దీర్ఘకాల సూర్యరశ్మికి గురికావడం, లేదా గతంలో కంటి గాయాలు వంటివి ఇతర ప్రమాద కారకాలు. ఈ లక్షణాలు తరచుగా నెమ్మదిగా అభివృద్ధి చెందుతాయి. చూపు మందగించడం, రాత్రిపూట సరిగా కనిపించకపోవడం, మరియు అధిక కాంతికి చూడలేకపోవడం వంటివి సాధారణ సంకేతాలు.శస్త్రచికిత్సను ఆలస్యం చేస్తే నష్టాలుస్పష్టంగా చూడగలిగే దృష్టి లోపం: కంటి శుక్లాలు కాలక్రమేణా తీవ్రమవుతాయి. చికిత్స చేయకపోతే, రోగులు చివరికి తీవ్రమైన దృష్టి లోపం లేదా పూర్తి అంధత్వానికి గురవుతారు. ఇది వారి రోజువారి జీవనం మరియు వారి కదలికపై ప్రభావం చూపుతుంది.ప్రమాదాల సంఖ్య అధికంగా ఉ ంటుంది: బలహీనమైన దృష్టి ముఖ్యంగా వృద్ధులలో పడిపోవడం మరియు రహదారి ప్రమాదాలని గణనీయంగా పెంచుతుంది. శస్త్రచికిత్స తర్వాత స్పష్టమైన కంటిచూపు ఈ ప్రమాదాలను బాగా తగ్గిస్తుంది.క్లిష్టమైన శస్త్రచికిత్స: కంటి శుక్లాలను ఎక్కువ కాలం చికిత్స చేయకుండా వదిలేస్తే, అవి మరింత దట్టంగా మారతాయి. అధికమైన కంటి శుక్లాలను తొలగించడం మరింత కష్టతరం మరియు శస్త్రచికిత్స సమయంలో మరిన్ని సమస్యల సంభావ్యతను పెంచుతుంది. మానసిక ప్రభావం: దృష్టి సమస్యల వలన చదవడం, వంట చేయడం, లేదా డ్రైవింగ్ చేయడం వంటి రోజువారీ కార్యకలాపాలకు ఆటంకంగా ఉ ంటుంది, దీనివల్ల నిరాశ, ఇతరులపై ఆధారపడటం మరియు డిప్రెషన్ వంటివి సంభవించవచ్చు.సరైన సమయంలో కంటి శుక్ల శస్త్రచికిత్స స్పష్టమైన దృష్టి: శస్త్రచికిత్స మసకబారిన కంటి లెన్స్‌ను కృత్రిమ ఇంట్రాఓక్యులర్ లెన్స్‌తో భర్తీ చేస్తుంది. స్పష్టమైన దృష్టి మరియు రంగుల గ్రహణ శక్తిని పునరుద్ధరిస్తుంది.మెరుగైన జీవన నాణ్యత: రోగులు నిరంతరమైన ఒత్తిడి లేకుండా అభిరుచులు, సామాజిక కార్యకలాపాలు మరియు వారి పనిని తిరిగి ప్రారంభించవచ్చు.సమస్యల ప్రమాదం తగ్గుతుంది: ముందుగానే ఆపరేషన్ చేయడం వలన సురక్షితమైన చికిత్స, మరియు వేగంగా కోలుకోవడానికి సహకరిస్తుంది.నష్టాన్ని నివారించడం: చికిత్స చేయని కంటి శుక్లాలు కొన్నిసార్లు గ్లాకోమా మరియు శాశ్వత దృష్టి లోపానికి దారితీస్తాయిశుక్ల చికిత్సపై అపోహలు, వాస్తవాలుఅపోహ: శస్త్రచికిత్సకు ముందు కంటి శుక్లాలు పరిణితి చెందాలి.వాస్తవం: చికిత్స కొరకు వేచి ఉండటం అనవసరం అంతే కాకుండా అది చాల ప్రమాదకరం. ముందస్తు శస్త్రచికిత్స సురక్షితమైన మరియు మెరుగైన ఫలితాలను అందిస్తుంది.

అపోహ: శస్త్రచికిత్స ప్రమాదకరం లేదా దృష్టిని మరింత దిగజార్చవచ్చు. వాస్తవం: కంటి శుక్ల శస్త్రచికిత్స ప్రపంచవ్యాప్తంగా అత్యంత సురక్షితమైన మరియు అత్యంత సాధారణ శస్త్రచికిత్సలలో ఒకటి, దీనికి అధిక సక్సస్ రేటు ఉంది.

# అందుకే నవరాత్రి ఉపవాసంలో ఈ నాలుగూ ఉండాల్సిందే



అందుకే నవరాత్రి ఉపవాసంలో ఈ నాలుగూ ఉండాల్సిందే

చాలామంది ఉపవాసం అనగానే డీటాక్సిఫికేషన్ ప్రక్రియగానే పరిగణి–స్తారు. రోజంతా ఏమీ తినకుండా ఉండడం వల్ల శరీరంలోని విషతుల్యాలు బయటికి వెళ్లిపోయి జీవక్రియల పనితీరు మెరుగుపడుతుందనుకుంటారు.చాలామంది ఉపవాసం అనగానే డీటాక్సిఫికేషన్ ప్రక్రియగానే పరిగణిస్తారు. రోజంతా ఏమీ తినకుండా ఉండడం వల్ల శరీరంలోని విషతుల్యాలు బయటికి వెళ్లిపోయి జీవక్రియల పనితీరు మెరుగుపడుతుందనుకుంటారు. కానీ ఉపవాసం వల్ల ఇంతకుమించిన ప్రయోజనాలు చేకూరాలంటే రోజంతా కడుపును పస్తులుంచడం కాకుండా కొన్ని ఆహార పదార్థాల్ని తప్పనిసరిగా తీసుకోవాలంటున్నారు ప్రముఖ సెలబ్రిటీ పోషకాహార నిపుణురాలు రుజుతా దివేకర్. ఫలితంగా జీర్ణవ్యవస్థ ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు ఈ బిజీ లైఫ్‌స్టైల్‌లో ఎదురయ్యే ఒత్తిడి నుంచి కూడా ఉపశమనం పొందచ్చంటున్నారు. ఈ క్రమంలోనే దసరా శరన్నవరాత్రుల్లో ఉపవాసం ఉండే మహిళల కోసం నాలుగు ఆహార పదార్థాల్ని సూచించారామె. అవేంటి? వాటి వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలియజేస్తూ ఇన్‌స్టాలో ఆమె పోస్ట్ చేసిన వీడియో పలువురినీ ఆకట్టుకుంటోంది.నిద్ర లేచింది మొదలు రాత్రి పడుకునే దాకా ఇంటి పనులు, ఆఫీస్ బాధ్యతలతో సతమతమవుతున్నారు ఈతరం మహిళలు. ఇలాంటి బిజీ లైఫ్‌స్టైల్‌లో ఉపవాసం పేరుతో రోజంతా ఏమీ తినకుండా ఉంటే శరీరంలోని శక్తి క్షీణించి అలసిపోతాం. ఇలా అలసట లేకుండా ఇటు ఉపవాసం వల్ల కలిగే ప్రయోజనాల్ని సొంతం చేసుకుంటూనే.. అటు అదనపు ప్రయోజనాలు పొందాలంటే.. ఉపవాస దీక్ష సమయంలో మహిళలు ఈ నాలుగు పదార్థాల్ని తప్పనిసరిగా తీసుకోవాలంటున్నారు రుజుత. దీనివల్ల ఈ సమయంలో శరీరానికి శక్తి అందడంతో పాటు ఇతర ప్రయోజనాలూ చేకూరతాయని చెబుతున్నారామె.

రాజ్‌గిరా లడ్డూశక్తిని, సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే మిల్లెట్స్‌ని ఆహారంలో భాగం చేసుకునే వారు క్రమంగా పెరిగిపోతున్నారు. ఇలాంటి చిరుధాన్యాల్లో ఒకటైన రాజ్‌గిరా ఉపవాస దీక్ష చేసే మహిళలకు చక్కటి ఆహారం అంటున్నారు రుజుత.రాజ్‌గిరాను లడ్డూలు, థాలీపీట్, రోటీ, చిక్కీ.. ఇలా ఏ రూపంలోనైనా తీసుకోవచ్చు. ఇందులో ఐరన్ పుష్కలంగా లభిస్తుంది. దీనివల్ల హిమోగ్లోబిన్ స్థాయిలు పెరుగుతాయి. ఫలితంగా చర్మం ప్రకాశవంతంగా కనిపిస్తుంది. జుట్టు కూడా షైనీగా మారుతుంది. ఐరన్ లోపిస్తే ఒత్తిడి, ఆందోళన, యాంగ్జైటీ.. వంటి మానసిక సమస్యలు వేధిస్తాయి. రాజ్‌గిరాను ఆహారంలో చేర్చుకుంటే శరీరానికి ఐరన్ అంది ఈ సమస్యలూ దూరమవుతాయి. తద్వారా మానసిక ఆరోగ్యాన్నీ పెంపొందించుకోవచ్చు..' అంటూ దీంతో కలిగే ప్రయోజనాల గురించి చెబుతున్నారామె.జీడిపప్పుజిసాధారణంగా ఉపవాసం ఉన్నప్పుడు నట్స్, డ్రైఫ్రూట్స్.. వంటివి తినడం చాలామందికి అలవాటే! అయితే అందులోనూ జీడిపప్పుకి ఎక్కువ ప్రాధాన్యమివ్వమంటున్నారు రుజుత.'జీడిపప్పులో మెగ్నీషియం అధికంగా లభిస్తుంది. ఇది లోపిస్తే రాత్రుళ్లు కాళ్ల నొప్పులు, గ్యాస్ట్రిక్ సమస్యలు వేధిస్తాయి. అలాగే రాత్రుళ్లు నిద్ర కూడా సరిగ్గా పట్టదు. ఇవి దరిచేరకుండా ఉండాలంటే ఈ పోషకం ఎక్కువగా ఉండే జీడిపప్పును తీసుకోవాలి. ఫలితంగా నరాల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. అలాగే ఇది శరీరంలో క్యాల్షియం స్థాయుల్ని క్రమబద్ధీకరించి.. నాడీ కణాల్లో అధికంగా క్యాల్షియం చేరకుండా కాపాడుతుంది. ఫలితంగా రక్తనాళాలు, కండరాల పనితీరూమెరుగవుతుంది..' అంటున్నారీ న్యూట్రిషనిస్ట్.అరటిపండ్లు అందుకే..!ఉపవాస సమయంలో చాలామంది అరటిపండ్లు తినడానికి ప్రాధాన్యమిస్తారు. దీనివల్ల శరీరానికి తక్షణ శక్తి వస్తుందనుకుంటారు. అయితే ఇదొక్కటే కాదు.. ఇంకా దీనివల్ల ఎన్నో ప్రయోజనాలు చేకూరతాయని చెబుతున్నారు రుజుత.అరటిపండ్లలో విటమిన్ బి6 అధికంగా ఉంటుంది. ఇది మూడ్‌స్వింగ్స్‌ని దూరం చేసి మానసిక ప్రశాంతతను అందిస్తుంది. జ్ఞాపకశక్తిని పెంచుతుంది. అంతేకాదు.. నెలసరికి ముందు, పిరియడ్స్ సమయంలో హార్మోన్ల అసమతుల్యత కారణంగా చాలామంది వక్షోజాల్లో నొప్పితో ఇబ్బంది పడుతుంటారు. ఈ సమస్యకు చెక్ పెట్టడంలోనూ ఈ పోషకం పాత్ర కీలకం. అలాగే ఇందులో ఉండే ప్రిబయోటిక్స్ జీర్ణశక్తిని పెంచడంలో సమర్థంగా పనిచేస్తుంది.. ఇక శరీరానికి తక్షణ శక్తినీ అందించే అరటిపండ్లను ఉ పవాస సమయంలో తప్పకుండా తీసుకోవాలి..' అంటున్నారామె.

మొలకలు మంచివి!ఉపవాస దీక్ష చేసే వారు మొలకల్ని ఆహారంలో చేర్చుకోవడం మంచిదంటున్నారు రుజుత. వీటిని తినడం వల్ల ఆరోగ్యానికెంతో ప్రయోజనకరం అని చెబుతున్నారు.దక్షిణాదిలో కాయధాన్యాలు, గింజధాన్యాలకు అధిక ప్రాధాన్యమిస్తారు. వీటితో వివిధ రకాల కూరలు తయారుచేసుకొని తీసుకుంటుంటారు. ఇవే కాదు.. ఈ ధాన్యాల్ని మొలకెత్తించి తీసుకోవడం మరింత ఆరోగ్యకరం. శెనగలు, రాజ్మా, బఠానీ.. వంటివి నానబెట్టి, మొలకలు రానివ్వాలి. ఆపై వీటిని నేరుగానైనా తినచ్చు.. లేదంటే కూరలా తయారుచేసుకొని కూడా తీసుకోవచ్చు. ఈ ధాన్యాల్లో ఉండే ప్రొటీన్లు, అమైనో ఆమ్లాలు శరీరానికి శక్తిని అందించడంతో పాటు ఎముకల్ని దృఢంగా మారుస్తాయి. అలాగే మెదడు ఆరోగ్యాన్ని, చురుకుదనాన్ని పెంపొందించడంలోనూ తోడ్పడతాయి..' అంటున్నారు రుజుత. అంతేకాదు.. ఉపవాసం ఉన్నా ఈ నాలుగు పదార్థాల్ని ఆహారంలో భాగం చేసుకుంటే.. దాండియా, గర్బా.. వంటి నృత్యాల్ని అలసట లేకుండా ఎంజాయ్ చేయచ్చనీ చెబుతున్నారామె.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం



# ఆహార శుద్ధితో యువతకు ఉపాధి



**అనకాపల్లి (మనసులో మాట ) సెప్టెంబర్ 29:** జీడి పప్పు గ్రేడింగ్ పనుల్లో మహిళలు వ్యవసాయ ఉత్పత్తులకు మెరుగైన ధర దక్కేలా చేయడంతోపాటు యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోంది. రైతులు తమ ఉత్పత్తులను నేరుగా విక్రయించే కంటే ఉప ఉత్పత్తులుగా అమ్మకం చేస్తే అధిక ఆదాయం వస్తుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. పంటలను ముడి సరకుగా కొనుగోలు చేసే వ్యాపారులు వాటిని ఉప ఉత్పత్తులుగా అధిక ధరకు విక్రయిస్తున్నారు. వినియోగదారులు అధిక ధర చెల్లించి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి. యువ రైతులు వ్యవసాయాన్ని వీడి పట్టణ ప్రాంతాలకు వలస పోతున్నారు. ఈ క్రమంలో వ్యవసాయ ఉత్పత్తులను శుద్ధి చేసి ఉప ఉత్పత్తులుగా విక్రయించేలా వారిని ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అనకాపల్లి జిల్లాకు 240 యూనిట్లు మంజూరు కాగా.. వీటి ఏర్పాటుకు 265 మంది రైతులు ముందుకొచ్చారు. వీరిలో 44 మందికి యూనిట్లు కేటాయించారు. ఆహార శుద్ధి క్రమబద్ధీకరణ పథకం కింద రాయితీ ఇస్తున్నారు. మార్కెటింగ్, ఉత్పత్తుల నిల్వ, శుద్ధి, రవాణా తదితర అంశాలపై నాబార్డు శిక్షణ ఇస్తోంది. రైతులు వ్యక్తిగతంగా లేదా బృందాలుగా, రైతు ఉత్పత్తి సంఘాలుగా ఏర్పడి పథకాలను సద్వినియోగం చేసుకోవచ్చు. పది శాతం చెల్లిస్తే చాలు.. యూనిట్ ఏర్పాటుకు వయసు, ఆదాయంతో పని లేదు. వచ్చే ఏడాది మార్చిలోగా ఎవరైనా ఏర్పాటు చేసుకోవచ్చు. మండలానికి పది యూనిట్లు మంజూరు చేస్తారు. ఒక్కో మండలానికి ఒక అధికారిని నియమించారు. యూనిట్ విలువలో లబ్ధిదారులు పది శాతం చెల్లించాలి. మిగిలిన 90 శాతం బ్యాంకు రుణంగా ఇస్తుంది. రుణంలో 30 నుంచి 35 శాతం రాయితీగా వస్తుంది. యూనిట్ ఏర్పాటు చేశాక రాయితీ మొత్తం బ్యాంకు ఖాతాకు జమవుతుంది. యూనిట్లు ఇవీ.. జీడిపిక్కల నుంచి పప్పు, చిక్కీలు, బెల్లం అచ్చుల తయారీ. చెరకు నుంచి బెల్లం పొడరు, తేనె. చిరుధాన్యాల నుంచి నూక, పిండి. పాలు నుంచి పన్నీరు, కోవా, నెయ్యి. వేరుసెనగ, పొద్దుతిరుగుడు, నువ్వులు నుంచి నూనె. మిర్చి నుంచి కారం, ధాన్యం నుంచి బియ్యం, నూక, పిండి తయారీ. ఉప ఉత్పత్తులను నిల్వ చేసేందుకు గోదాముల నిర్మాణం. రవాణా సౌకర్యాలు తదితరాల ఏర్పాటు చేసుకోవచ్చు.

# జీవితాలు కాపాడేందుకు అవయవదానం ఆవశ్యం



విజయనగరం:(మనసులో మాట):"స్వస్థ నారి స్వస్తక్ పరివార్ అభియాన్" కార్యక్రమం లో భాగం గా ఈ సోమవారం గవర్నమెంట్ మెడికల్ కాలేజీ విజయనగరం నందు "ఆర్గాన్ డొనేషన్" గురించి వైద్య విద్యార్థులకు, ట్రైనీ డాక్టర్స్ కు, సిబ్బంది కి అవయవ దానం యొక్క ప్రాధాన్యత గురించి అవగాహన కార్యక్రమము జరిగింది .దీనిలో భాగము గా ఈ క్రింది కార్యక్రమాలు నిర్వహించడమైంది . అడిషనల్ డి .ఎం .ఇ / ప్రిన్సిపాల్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీ,విజయనగరం దేవీ మాధవి మాట్లాడుతూ అవయవ దానం ద్వారా గుండె కాలేయం మూత్రపిండాలు ఊపిరితిత్తులు మొదల్కైన అవయవాల లోపాలు తో భాదపడుతున్న రోగుల జీవితాలు కాపాడవచ్చని తెలిపారు . దానం చేసిన కార్నియాలుతో అనేక మందికి కంటి చూపును ఇవ్వవచ్చని తెలిపారు ..డి .ఎం .ఇ /సూపరింటెండెంట్ , ప్రభుత్వ సర్వ జన

**జీవితాలు కాపాడేందుకు అవయవదానం ఆవశ్యం**

ఆసుపత్రి పద్మజ మాట్లాడుతూ అడిషనల్ బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి మరణానంతరము అవయవాలను దానము చేయడము ద్వారా అనేక మందికి నూతన జీవితాలు ఇవ్వవచ్చని తెలిపారువిజయనగరం వారు అవయవ దానం చేసే ప్రక్రియను వివరించారు. అవయవ దానం చేయాలనుకొనే దాతలు ఆన్లైన్ ప్రక్రియ ద్వారా వెబ్ పోర్టల్ నందు తమ వివరాలతో రిజిస్ట్రేషన్ చేయుంచుకోవాలని తెలిపారు . స్వస్థ నారి స్వస్తక్ పరివార్ అభియాన్ ప్రోగ్రాం నోడల్ అధికారి అసిస్టెంట్ ప్రొఫెసర్ కమ్యూనిటీ మెడిసిన్ డిపార్ట్మెంట్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో క్రింది కార్యక్రమాలు నిర్వహించారు. మహిళా విద్యార్థినులను మహిళా ట్రైనీ డాక్టర్స్ ను మహిళా సిబ్బందిని అవ-యవదానం రిజిస్ట్రేషన్ చేసి వారి తో ప్రతిజ్ఞ చేయించడమైంది మొదటి సంవత్సరం విద్యార్థులకు అనీమియా స్క్రీనింగ్ గురించి, ఐరన్ ఎక్కువుగా వున్న ఆహార వివరాలు తెలుపుతూ సమతుల్య ఆహార ప్రాముఖ్యత సరైన ఆహారము వివరాలు తో పోస్టర్స్ మరియు ప్లే కార్డ్స్ ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమము లో .బి .సుదర్శి ,వైస్ ప్రిన్సిపాల్ కె .ఎస్ . ఎస్ . సరోజినీ దేవి , వైస్ ప్రిన్సిపాల్ మరియు వివిధ విభాగాధిపతులు అసోసియేట్ ప్రొఫెస్సర్స్ అసిస్టెంట్ ప్రొఫెస్సర్స్ వైద్య విద్యార్థులు ట్రైనీ డాక్టర్స్ పాల్గొన్నారు.

# ఎస్సీఆర్డబ్ల్యుఏ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు

**విశాఖపట్నం, మనసులోమాట,సెప్టెంబర్ 29:** నూతనంగా ఎన్నిక కాబడిన స్మార్ట్ సిటీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులకు మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలియజేశారు.. సోమవారం ఎంవిపి లో గల క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ను స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు..అసోసియేషన్ స్థాపించి 10 ఏళ్లు కావస్తుందని ఇప్పటి వరకు అసోసియేషన్ పేరిట చేసిన కార్యక్రమాలను అశోక్ కుమార్ ఎమ్మెల్యే గంటాకు వివరించారు.. సభ్యుల ఆరోగ్యపరమైన కార్యక్రమాలపై అసోసియేషన్ ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు సూచించారు.. అనంతరం నూతనంగా ఎన్నిక కాబడిన కార్యవర్గం తరపున అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్ ను దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు..ఈ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి



కర్రి సత్యనారాయణ (సత్య), సభ్యులు ఓలేటి శ్రావణ్ కుమార్,బొబ్బిలి జయరాం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శారదా పీఠంలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసాలు

**విశాఖపట్నం(మనసులోమాట )సెప్టెంబర్ 29:** విశాఖ శ్రీ శారదా పీఠంలో దసరా శరన్నవరాత్రి మహెూత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మహెూత్సవాల ఎనిమదవ రోజు, మహా సరస్వతీ దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం నుంచే అమ్మవారికి ప్రత్యేక అలంకారాలు, పూజలు మరియు అభిషేకాలు నిర్వహించబడ్డాయి. అమ్మవారి దివ్యమంగళ స్వరూపాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పీఠానికి తరలివచ్చారు. అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం సందర్భంగా చిన్నారుల కోసం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. వందలాది మంది చిన్నారులు తమ మొదటి అక్షరాలను పీఠంలో దిద్దడం ద్వారా భవిష్యత్తులో విజయం, శ్రద్ధ, జ్ఞానం పొందుతారని భక్తులు ప్రగాఢంగా నమ్ముతున్నారు. అందుకే కేవలం విశాఖపట్నం నుంచి మాత్రమే కాకుండా, ఇతర జిల్లాలు మరియు ఇతర రాష్ట్రాల నుండి కూడా ఎంతో మంది తమ చిన్నారులకు విశాఖ శ్రీ శారదా పీఠంలో అక్షరాభ్యాసం చేయించడం కోసం తీసుకునివచ్చారు. పీఠాధిపతులు, శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారు, ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామివారు నేరుగా అక్షరాభ్యాసం చేయించుకుంటున్న చిన్నారులను, భక్తుల వద్దకు వచ్చి అందరికీ ఆశీర్వచననాలు అందించారు. సాయంకాలం నిర్వహించిన సరస్వతీ పూజలో విద్యను అభ్యసిస్తున్న చిన్నారులు కూడా పాల్గొన్నారు, పూజలో పాల్గొన్న వారు అమ్మవారి అనుగ్రహం లభించినట్టుగా సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కోలాటం,



భరతనాట్యం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉదయం నుంచే వేలాది మంది భక్తులు రావడంతో పీఠ ప్రాంగణం భక్తజనులతో కిటకిటలాడింది.



# మహిళా శక్తి సమాజానికి బలం

మహిళ ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యం-అవసరమైన ఔషధాలపై జి.ఎస్.టి తగ్గింపు మంచిదే-
అబా యాప్‌లో ఆరోగ్య రికార్డులు నమోదు తప్పనిసరి



**అనకాపల్లి (మనసులో మాట ) సెప్టెంబర్ 29: మహిళలు** శక్తివంతంగా ఉంటేనే సమాజం బలంగా ఉంటుందని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ అన్నారు. స్వస్త్ నారీ ససక్త్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. సోమవారం అనకాపల్లి ఎన్.టి.ఆర్. ఆసుపత్రి ఎదుట డి.ఎ.సి. ఆవరణలో, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మే-రకు దేశవ్యాప్తంగా జరుగుతున్న "స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్"లో భాగంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య సేవలను సీఎం రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా హాజరు అయిన మహిళలతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయి అని ఆరా తీశారు. అదే విధంగా స్థానిక వైద్యులతో మాట్లాడి, అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్ అందజేస్తున్న వైద్య సేవలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సభలో ఎంపీ మాట్లాడుతూ ముందుగా ఆరోగ్యవంతమైన స్త్రీ శక్తివంతమైన కుటుంబం అనే శపథం అందరితో చేయించారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరిగే ఈ ప్రత్యేక ప్రచారం ద్వారా 123 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మహిళలకు అవసరమైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు సమ-యానుకూల వైద్యసేవలు, పోషకాహార ప్రోత్సాహం, ఆరోగ్య అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యమని చెప్పారు. తల్లి ఆరోగ్యంగా ఉంటే పిల్లలు ఆరోగ్యంగా పెరుగుతారని, మహిళ శక్తి సమాజ శక్తికి బలమైన పునాది అవుతుందని పేర్కొన్నారు. ప్రజలు తప్పనిసరిగా అబా యాప్‌లో తమ ఆరోగ్య వివరాలు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

అదనంగా ఎంపీ తెలిపారు. ప్రజలకు తక్కువ ధరలలో మందులు అందించేందుకు జి.ఎస్.టి సంస్కరణల్లో భాగంగా అత్యవసర మందులపై జీరో శాతం పన్ను అమలు చేస్తూ, మిగిలిన మందులపై కూడా కేవలం 5% మరియు 12% స్లాబులకు తగ్గించామని చెప్పారు. గ్రామీణపట్టణాల తేడా లేకుండా అన్ని మహిళలకు ఈ కార్యక్రమం చేరాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ప్రతి మహిళ ఆరోగ్యం కాపాడటం ద్వారానే "వైబ్రంట్ భారత్" సాధ్యమని ఆయన అన్నారు. కార్యక్రమం అనంతరం ఎంపీ గారు సమీపంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, పిల్లలకు అందించే ఆహార పదార్థాలను స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎం. హైమావతి, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా. శ్రీనివాస్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కృష్ణారావు, డిఐఒ డా. చంద్రశేఖర్ దేవ్, ఎపిఎంఒ డా. జె. ప్రశాంతి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ పై విస్తృత అవగాహన

**జీఎస్ బ్ల్యూఎస్ రివ్యూ మీటింగులో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**
**నోడల్ అధికారులు, ఎంపీడీవోలు క్షేత్రస్థాయి పరిస్థితిని పర్యవేక్షించాలని సూచన**



**విశాఖపట్టణం(మనసులో మాట) సెప్టెంబర్ 29:** జీఎస్టీ 2.0 సంస్క-రణల ద్వారా ప్రజలకు చేకూరుతున్నలబ్ధి, ఇతర ప్రయోజనాలపై క్షేత్ర-స్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. సచివాలయాల సిబ్బందిని ఛాంపియన్లుగా గుర్తించామని, వారు ప్రజలకు సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రత్యేక క్యాంపెయిన్ చేపట్టాలన్నారు. గ్రామీణంలో డీఆర్డీఏ, పట్టణంలో యూసీడీలోని మహిళల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. గతానికి ఇప్పటికీ ధరలు ఎలా మారాయి అనే విషయాన్ని విడమరిచి చెప్పాలన్నారు. సచివాలయాల పరిధిలో ఐదు రోజుల పాటు ప్రత్యేక క్యాంపెయిన్ లో భాగంగా సిబ్బంది ఫీల్డ్ లోకి వెళ్లినప్పుడు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. నాలుగు వారాలకు తగిన విధంగా షెడ్యూల్ రూపొందించి అందించాలని, సచివాలయాల కో-ఆర్డినేటర్ ను ఆదేశించారు. సెలవులను మినహాయించి మిగిలిన రోజుల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రచార మెటీరియల్ పంపించాలని సంబంధిత అధికారులకు చెప్పారు. నోడల్ అధికారులు, ఎంపీడీవోలు పరిస్థితిని పర్యవేక్షించాలన్నారు. ఒకటో తేదీన పింఛన్లు పంపిణీ చేయడానికి వెళ్లిన సమయంలో సచివాలయ సిబ్బంది జీఎస్టీపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. కమర్షియల్ ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్ శేఖర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు చేపట్టిన చర్యలను కలెక్టర్ కు వివరించారు. డ్యాష్ బోర్డు సమచారానికి అనుగుణంగా చర్యలు చేపడుతున్నామని, నోడల్ అధికారులు క్షేత్రస్థాయి పరిస్థితిని సమీక్షిస్తున్నారని చెప్పారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్, పీఎం సూర్యఘర్, పీ-4 మ్యాపింగ్.. మార్గదర్శుల రిజిస్ట్రేషన్ స్టేటస్, వాహన మిత్ర రిజిస్ట్రేషన్, రైస్ కార్డుల పంపిణీ, తల్లికి వందనం, వర్క్ ఫ్రం హెూమ్ డ్యాష్ బోర్డు నిర్వహణ, ఆధార్ సీడింగ్, ఇ-కేవైసీ, ఏపీ సేవా పోర్టల్ లో పెండింగ్ దరఖాస్తులు, గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది హాజరు తదితర అంశాలపై సోమవారం సాయంత్రం కలెక్టర్ వెబెక్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

సచివాయాల్లో సేవలను మరింత విస్తృతం చేయాలి

పీ-4లో భాగంగా మార్గదర్శులను బంగారు కుటుంబాలకు అనుసంధానం చేసి కార్యాచరణ మొదలు పెట్టాలని సూచించారు. తల్లికి వందనంలో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలన్నారు. వర్క్ ఫ్రం హెూమ్ వివరాల గురించి అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఆధార్ సీడింగ్, ఈ-కేవైసీ ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు. ఫలితాలు మెరుగుపడాలని నిర్దేశించారు. సచివాలయ సిబ్బంది పనితీరు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని జడ్పీలను, ఎంపీడీవోలను ఆదేశించారు. ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, సమయపాలన పాటించని సిబ్బందికి నోటీసులు ఇవ్వాలని చెప్పారు. 79 మోడల్ పంచాయతీల్లో కమ్యూనిటీ వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, 165 కేటిల్ షెడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. పారిశుద్ధ్య చర్యలు క్రమం తప్పకుండా చేపట్టాలని సూచించారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. డెంగీ, మలేరియా, డయేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలకుండా తాగునీటిని శుద్ధి చేయాలని, ట్యాంకులను, పైప్ లైన్లను శుభ్రం చేయాలని ఆదేశించారు.

## స్మార్ట్ పోలీసింగుతో ప్రజలకు మెరుగైన సేవలందించాలి



**విజయనగరం: (మనసులో మాట): సెప్టెంబర్ 29:** విజయనగరం 2వ పట్టణ పోలీసు స్టేషన్ను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ సెప్టెంబరు ఆకస్మికంగా సందర్శించి, పోలీసు స్టేషను పరిసరాలను పరిశీలించారు. అనంతరం, పోలీసు స్టేషనులో పని చేసే పోలీసు సిబ్బందితో మమేకమై, వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. పోలీసు సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించడంతోపాటువ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ సూచించారు.పోలీసు స్టేషనుకు వచ్చే బాధితులు, వృద్ధులు, మహిళలు పట్ల అప్యాయంగా మాట్లాడి, వారి సమస్యలను ఓపికగా విని, వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు స్టేషనుకు వచ్చే బాధితులపట్ల సామరస్యంగాను, నేరస్థులు పట్ల కఠినంగా వ్యవహరించాలని పోలీసు సిబ్బందిని, అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. 2వ పట్టణ పోలీసు స్టేషను పరిసరాలు ఎంతో ఆహ్లాదకరంగా ఉన్నాయని, భవిష్యత్తులో ఐ.ఎస్.ఓ. సర్టిఫికేటులభించే అవకాశం, అర్హత ఉన్నందున, మరింత సుందరంగా తీర్చిదిద్దాలని, స్టేషను పరిసరాలను, ప్రాంగణంను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు.స్మార్ట్ పోలీసింగుతో ప్రజలకు మెరుగైన సేవలందించాలని, అందుకు టెక్నాలజీని వినియోగించుకోవాలన్నారు. 2వ పట్టణ సిఐ ప్రత్యేక శ్రద్ధతో పోలీసు స్టేషను పరిధిలో ఎక్కువగా సిసి కెమెరాలను అమర్చి, వాటిని పోలీసుస్టేషను నుండే పర్యవేక్షించే విధంగా చేసేందుకు కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేయడాన్ని జిల్లా ఎస్పీప్రశంసించారు. పోలీసు సిబ్బందికి నిరంతం అండగా ఉంటూ, వారి పని తీరును మెరుగుపర్చడంలో మంచి నాయకత్వాన్ని అందిస్తున్నారని 2వ పట్టణ సిఐను జిల్లా ఎస్పీ అభినందించారు. చట్టాన్ని ఉల్లంఘించి నేరాలకు పాల్పడే వారిని, గంజాయి, మహిళలు పట్ల దాడులకు పాల్పడే వారిని, బాలలపైఅఘాయిత్యాలకు పాల్పడే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని పోలీసు అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీఆదేశించారు.పోలీసు స్టేషనులో రికార్డులు, సిడి ఫైల్స్ ను, కోర్టు మోనటరింగు విధులను సక్రమంగా నిర్వహిస్తున్న పోలీసుసిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించి, వారికి రివార్డులను అందజేసారు.శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను 2వ పట్టణ పోలీసు స్టేషను పరిధిలో ఉన్నందున ఎటువంటి అవాంఛనీయసంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని, సిరిమాను దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని 2వ పట్టణ సిఐను జిల్లా ఎస్పీ ఆదేశించారు. గంజాయి వినియోగించే స్థావరాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, గంజాయి వినియోగించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు.మహిళలు, బాలలు, సైబరు, రహదారి భద్రత పట్ల ప్రజల్లో చైతన్యం నింపాలని, నిరంతరం అవగాహనకార్యక్రమాలు ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. పోలీసు స్టేషనులో పని చేసే పోలీసు సిబ్బందితో జిల్లా ఎస్పీ మమేకమై, వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. సమర్ధవంతంగా విధులు నిర్వహించే పోలీసు సిబ్బందిని ప్రోత్సహిస్తామని, వారికి రివార్డులనుఅందిస్తామన్నారు. విధులను సమ-ర్ధవంతంగా నిర్వహించడంతోపాటు వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబం, పిల్లలభవిష్యత్తు పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ సూచించారు. అనంతరం, పోలీసు సిబ్బందికి అల్పాహారం ఏర్పాటు చేసి, సిబ్బంది, అధికారులతో జిల్లాఎస్పీ అల్పాహారం చేసి, పోలీసు సిబ్బందిలో ఆత్మ విశ్వాసాన్ని కల్పించి, వారికి అండగా ఉంటామన్న భరోసాను కల్పించారు. పోలీసు స్టేషన్లులో దర్యాప్తులో ఉన్న వివిధ కేసులను, రికార్డులను జిల్లా ఎస్పీ పరిశీలించి, ఆయా కేసుల్లో దర్యాప్తును పూర్తి చేయాలని, అధికారులకు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ దిశా నిర్దేశం చేసారు.జిల్లా ఎస్పీ నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో 2వ పట్టణ సిఐ టి.శ్రీనివాసరావు, ఎస్ఐలు కృష్ణమూర్తి, చంద్ర, కనకరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్



**పెందుర్తి(మనసులోమాట) సెప్టెంబరు 29 :** జీవిఎంసీ 95వ వార్డు సుజాతనగర్ ఆర్ కె ఫంక్షన్ హాల్ పక్కన శ్రీ లక్ష్మి నరసయ్యమ్మ తల్లి ఆటో స్టాండ్ సభ్యులు నిర్వహిస్తున్న శ్రీ దుర్గా దేవి నవరాత్రి మహోత్సవాలలో పెందుర్తి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నంరెడ్డి అదీప్ రాజ్ పాల్గొన్నారు. నిర్వాహకుల ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించుకున్నారు. అర్చకులు అదీప్ రాజ్ కు తీర్థ ప్రసాదాలు అందచేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో 95వ వార్డు అధ్యక్షులు రాపర్తి మాధవరావు,97వ వార్డు అధ్యక్షులు మెంతి మహేష్,మాజీ ట్రస్ట్ సభ్యులు కోరాడ చందు యాదవ్,రోమాల నూకరాజు, ఆకుల వాసు,వేపాడ శ్రీనివాస్,మజ్జి రఘు,అప్పలస్వామి, నూక రాజు, పెంటరావు,కనకరాజు తదితరులు పాల్గొన్నారు

## ఫిర్యాదుదారులకు న్యాయం చేసేందుకు చట్టపరిధిలో చర్యలు



**విజయనగరం,(మనసులో మాట), సెప్టెంబరు 29 :** ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ ఆదేశాలతో విజయనగరం మహిళా పిఎస్ డిఎస్పీ ఆర్.గోవిందరావు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించిన డిఎస్పీ వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో కాన్ఫరెన్సులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు వివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, చట్ట పరిధిలో ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను డిఎస్పీ ఆర్.గోవిందరావు ఆదేశించారు.పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ కార్యక్రమంలో భాగంగా డిఎస్పీ గారు 30 ఫిర్యాదులను స్వీకరించారు. ఆయా ఫిర్యాదుల్లో భూతగాదాలకు సంబంధించినవి 13, కుటుంబ కలహాలకు సంబంధించినవి 2, నగదు వ్యవహారాలకు సంబంధించి 3, ఇతర అంశాలకు సంబంధించినవి 12 ఫిర్యాదులు ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదు అంశాలను పరిశీలించాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాల్లో వాస్తవాలనుగుర్తించి, చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను డిఎస్పీ ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, 7 దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను నివేదిక రూపంలో జిల్లా పోలీసు కార్యాలయానికి పంపాలని సంబంధిత పోలీసు అధికారులను డిఎస్పీ ఆర్.గోవిందరావు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఆర్.గోవిందరావు, డిసిఆర్బి ఎస్ఐ ప్రభావతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## దూరదర్శన్ ఆడిషన్స్ కు నిర్మలా నృత్య నికేతన్ విద్యార్థులు



**పెందుర్తి(మనసులోమా) సెప్టెంబరు 29:** జీవిఎంసీ 97వ వార్డు చినముషిడివాడలోని ప్రముఖ డ్యాన్స్ స్కూల్ శ్రీ నిర్మల నృత్య నికేతన్ విద్యార్థులు దూరదర్శన్ హైద్రాబాద్ నిర్వహించిన ఆడిషన్స్ కు ఎంపికైనట్లు ఆ సంస్థ ప్రిన్సిపల్ డాక్టర్. విజయజ్యోతి తెలియచేసారు. శ్రీ నిర్మల నృత్య నికేతన్ లో నృత్యం నేర్చుకున్న సిహెచ్. సాయి పూజిత, ఏ.వీ.శర్వాణి దేవి దూరదర్శన్ గ్రేడ్ బి కార్యక్రమానికి ఎంపికయ్యారని ప్రిన్సిపల్ తెలిపారు. గత కొన్నేళ్లుగా శ్రీ నిర్మల నృత్య నికేతన్ విద్యార్థులు పలు జాతీయ, అంతర్జాతీయ వేదికలపై ప్రదర్శనలిచ్చి సత్తా చాటుతున్నారు. అలాగే అనేక వేదికలపై జాతీయ అవార్డులు అందుకున్నారు. కాగా దూరదర్శన్ కార్యక్రమానికి ఎంపికైన శ్రీ నిర్మల నృత్య నికేతన్ విద్యార్థులకు స్థానిక ప్రముఖులు అబినందనలు తెలియచేసారు.

## 11 వేదికల్లో ఉత్సవాలు ఘనంగా జరగాలి

**విజయనగరం: (మనసులో మాట): సెప్టెంబర్ 29:** విజయనగరం ఉత్సవాలను 11 వేదికల్లో నిర్వహిస్తున్నామని, ప్రతి వేదిక వద్ద ఘనంగా జరపాలని వేదికల ఇంచార్జ్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిర లో ఆదివారం ఉత్సవ వేదికల ఇంచార్ అధికారులతో ఏర్పాట్ల పై వేదిక వారీగా సమీక్షించారు. ఉత్సవాల పని పై దృష్టి పెట్టాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని తెలిపారు. ల్కెఫ్ సభ్యులతో మాట్లాడుత్కొని, ఉత్సవ ఏర్పాట్లలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని అన్నారు. ఉత్సవాల నిర్వహణ లో వేదికల ఇంచార్జ్ లే బాధ్యత వహించాలని, ఎక్కడా లోపం జరిగిన ఆ వేదిక ఇంచార్జ్ నే బాధ్యత చేయడం జరుగుతుందని, ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ఏద్కెనా సమస్య ఉంటె వెంటనే జే.సి దృష్టి లో పెట్టి పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ సమావేశం లో




సంయుక్త కలెక్టర్ సేదు మాధవన్ , డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, ఆర్.డి.ఓ లు, వేదికల ఇంచార్ అధికారులు, ముఖ్యమంత్రి పర్యటన లో డ్యూటీ వేసిన అధికారులు, సిబ్బంది ప్రల్గొన్నారు.

## పిజిఆర్ఎస్‌కు 134 వినతులు



**విజయనగరం,(మనసులో మాట): సెప్టెంబరు 29 :** కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి మొత్తం 134 వినతులు అందాయి. జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి, స్పెషల్ డిప్యుటీ కలెక్టర్లు వెంకటేశ్వర్రావు, మురళి, నూకరాజు ప్రజలనుంచి వినతులను స్వీకరించారు. వాటిని పరిశీలించి, పరిష్కారం కోసం ఆయా శాఖలకు పంపించారు. లబ్దిదారులు సంతృప్తి చెందే విధంగా నిర్ణీత సమయంలో వినతులకు పరిష్కారం చూపాలని డిఆర్ఓ ఆదేశించారు. వచ్చిన వినత-ుల్లో ఎప్పటిలాగే ఈ వారం కూడా రెవెన్యూ శాఖకు సంబంధించి 63 వినతులు రాగా, ఇతర శాఖలకు సంబంధించి మిగిలినవి అందాయి.

## అక్టోబరు 5న జిల్లా ఓపెన్ చెస్ టోర్నమెంట్




**విశాఖపట్నం(మనసులోమాట) సెప్టెంబరు 29 :**జానకమ్మలు 6 వ వె-ుమోరియల్ డిస్ట్రిక్ట్స్ ఓపెన్ చెస్ టోర్నమెంట్ అక్టోబర్ 5న విశాఖ వ్యాలీ స్కూల్, విశాఖపట్నం వేదికగా నిర్వహిస్తున్నట్లు ఆల్ విశాఖ చెస్ అసోసియేషన్ అద్యక్షులు డాక్టర్ రంగల బాబురావు తెలియచేసారు. ఆల్ విశాఖ చెస్ అసోసియేషన్, ఆంధ్ర చెస్ అసోసియేషన్, శ్రీ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ జరుగుతుందని ఆయన తెలిపారు. విజేతలకు లక్ష రూపాయల నగదు బహుమతి, ట్రోఫీలు అందచేస్తారని తెలిపారు. విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, మన్యం జిల్లా క్రీడాకారులు వయోపరిమితి లేకుండా అందరూ ఈ చదరంగా క్రీడలో పాల్గొనవచ్చునని తెలిపారు. ఈ టోర్నమెంటులో పాల్గొన్న ఛాంపియన్ కు రోలింగ్ ట్రోఫీ క్యాష్ ప్రైజ్ మొత్తంతో పాటు 76 స్థానాలు అండర్ - 8 బాల బాలికలందరకీ ట్రోఫీలు అందిస్తామన్నారు. శ్రీ చెస్ అకాడమీ గత ఐదు సంవత్సరాల నుంచి స్వర్గీయ జానకమ్మలు మెమోరియల్ రోలింగ్ ట్రోఫీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారని, 2019 లో రాహుల్ విశ్వనాథ్. 2021లో రామ్ కుమార్. 2022 లో జే ఎన్ రాజు. 2023లో అరవ్ బైడ్. 2024లో వెంకటరుత్విక్. ఛాంపియనులుగా నిలిచారని చెప్పారు. ఆసక్తి గల చదరంగ క్రీడాకారులు అక్టోబర్ 2వ తేదీ లోపు ఏపీ చెస్. ఓఆర్ జి లో తమ పేర్లు రిజిస్టర్ చేసుకోవాలని డాక్టర్. ఆర్ బాబురావు తెలియజేశారు.

## ఫిన్ ట్రస్టు హబ్ ఫైనాన్సియల్ సొల్యూషన్స్ ప్రారంభం

**ముఖ్యఅతిధులుగా కంచర్ల మీడియా గ్రూపు సీఈఓ శంకర్ నాయుడు, ఏజీఎం రవీంద్ర.**

**విశాఖపట్నం(మనసులోమాట) సెప్టెంబరు 29:** విశాఖనగరం, ద్వారకానగర్ లో ఫిన్ ట్రస్ట్ హబ్ ఫైనాన్సియల్ సొల్యూషన్స్ కార్యాలయం ప్రారంభోత్సవం సోమవారం సందడిగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా కంచర్ల మీడియా గ్రూప్ సీఈఓ శంకర్ నాయుడు. ఏజీఎం రవీంద్ర హాజరై నూతన సంస్థను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఈఓ శంకర్ నాయుడు మాట్లాడుతూ ఫిన్ ట్రస్ట్ హబ్ ఫైనాన్సియల్ సొల్యూషన్స్ సంస్థ మంచి ప్రగతిని సాధించాలని ఆకాంక్షించారు. ప్రజలకు నాణ్యమైన సేవలందించి మంచి పేరుప్రతిష్టలు సాధించాలన్నారు. అలాగే ఏజీఎం రవీంద్ర మాట్లాడుతూ ఫిన్ ట్రస్ట్ హబ్ ఫైనాన్సియల్ సొల్యూషన్స్ కు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఫిన్ ట్రస్ట్ హబ్ ఫైనాన్సియల్ సొల్యూషన్స్ మేనేజంగ్ పార్టనర్ వారణాసి శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ, తమ సంస్థ ముఖ్య ఉద్దేశ్యం ప్రజలు అందరకు ఫైనాన్సియల్ ప్లానింగ్, ఫైనాన్సియల్ సొల్యూషన్స్ మీద అవగాహన కల్పించడం, అలాగే అన్ని రకాల సర్వీసెస్ ఇవ్వడం, అన్ని బ్యాంకులు నుంచి లోన్స్, బ్యాంకు సర్వీసులు ఇవ్వడమని వెల్లడించారు. అలాగే అన్ని బ్యాంకులతో లోన్స్ ఒప్పందం, బ్యాంకు అకౌంట్స్, క్రెడిట్ కార్డు డిస్ట్రిబ్యూషన్, ఐటీఆర్ ఫిల్లింగ్స్, జిఎస్టీ, ఫర్మ్ రిజిస్ట్రేషన్, అన్ని రకాల



లైసెన్స్ ఫుడ్, కంపెనీ లిమిటెడ్స్, యూటీలిటీ బిల్స్, ట్రావెల్స్, మ్యూచువల్ ఫండ్స్ నిర్వాహణ, ఇంకా ఎన్నో రకాల సర్వీసులు అందిస్తామని తెలిపారు. సంభందిత అంశాలపై వినియోగదారులకు అవగాహన కల్పించి, సరి అయిన మార్గం చూపించడం తమ సంస్థ ముఖ్యం ఉద్దేశ్యమని శ్రీనివాసకుమార్ తెలియచేసారు.

## రామాలయాలకు శంకుస్థాపన చేసిన గంటా

**పద్మనాభం(మనసులో మాట) సెప్టెంబర్ 29:** మండలంలో రూ. 1.80 కోట్లతో నిర్మించ తలపెట్టిన రెండు రామాలయాలకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సోమవారం శంకుస్థాపన చేశారు. రెడ్డిపల్లిలో రూ. 1.20 కోట్లతోనూ.. తునివలసలో రూ. 60 లక్షలతో ప్రతిపాదించిన రామాలయాలకు కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) కింద దేవాదాయ శాఖ నిధులను సమకూర్చింది. రెడ్డిపల్లిలో ఆలయానికి రూ. 20 లక్షలు.. తునివలసలో ఆలయానికి రూ. 10 లక్షలు చొప్పున స్థానికంగా ఆర్థిక సహకారం అందించాల్సి ఉంటుంది. ఆలయాల ప్లాన్ లకు దేవాదాయ శాఖ ఆస్థానపతి ఆమోదం తెలియజేశారు. రెండు నిర్మాణాలకు టెండర్లు కూడా ఖరారు చేసిన నేపథ్యంలో నాణ్యతలో రాజీ పడకుండా.. అనుకున్న సమయానికి పనులు పూర్తి చేయాలని అధికారులను గంటా ఆదేశించారు. రెడ్డిపల్లి మెయిన్ రోడ్ లోని డ్రైనేజీని పరిశీలించి.. పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోరాడ రమణ, కూటమి నాయకులు కసిరెడ్డి దామోదరరావు,





చిక్కాల విజయ్ బాబు, కాళ్ల నగేష్ కుమార్, కంటుభుక్త వెంకటలక్ష్మి, కర్రోడి శ్రీరాములు, ఆవాల గంగరాజు, వాళ్ల నందిని, పావని, ఆర్.ఎస్.ఎ.ఎన్.మూర్తి, జి.పెద్ద ఎర్రి నాయుడు, ఈగల శ్రీరామ్మూర్తి

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
మంగళవారం 30 -9 -2025


# విద్యార్థులపై సరస్వతీ దేవి ఆశీస్సులు ఉండాలి

## మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు



రాజమండ్రి (మనసులో మాట), సెప్టెంబరు 29:సరస్వతి దేవీ కరుణా కటాక్షాలు, ఆశీస్సులు విద్యార్థులపై పుష్కలంగా ఉండాలని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, నగర తొలి మహిళా మేయర్ ఆదిరెడ్డి వీరరాఘవమ్మ ఆకాంక్షించారు. తిలక్ రోడ్డులోని సాయిబాబా ఆలయం వద్ద దసరా నవరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల్లో భాగంగా మూలా నక్షత్రం సందర్భంగా దుర్గాదేవి సరస్వతి దేవీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు విద్యార్థులతో సరస్వతి పూజలు నిర్వహించారు. అక్కడకు వచ్చిన విద్యార్థులకు ఆదిరెడ్డి అప్పారావు, ఆదిరెడ్డి వీరరాఘవమ్మ దంపతులు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. అలాగే ఆ దంపతులు పుణ్య తిథి మహోత్సవం సందర్భంగా బాబాకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ ప్రతి ఏటా మాదిరిగానే దసర ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని అమ్మ వారిని వేడుకున్నట్టు మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు తెలిపారు.

# శిలాఫలకాలు ధ్వంసం..ఘన కార్యమా?!

**ఇదేనా కూటమి ప్రభుత్వంలో మంచి అంటే ?ప్రజల మనోఫలకాలపై ఉన్న అభిమానాన్ని తొలగించలేరు 40వార్డులో శిలాఫలకం పగులగొట్టడంపై మాజీ ఎంపీ భరత్ విస్మయంకలెక్టర్, సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తిరాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్**



రాజమండ్రి, సెప్టెంబరు 29 (మనసులో మాట): స్థానిక 40వ వార్డులో తన హయాంలో వాటర్ ట్యాంకు నిర్మాణం చేయించిన చోట వేసిన శిలాఫలకాన్ని ధ్వంసం చేయటం ఘన కార్యం కాదని, దిగజారుడు తనానికి నిదర్శనమని మాజీ ఎంపీ, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ అన్నారు. ఆఖరికి ఈ విధంగా శిలాఫలకాలపై ప్రతాపం చూపిస్తున్నారా అని ఆయన విస్మయం వ్యక్తం చేశారు. ఈ మేరకు భరత్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుర్వం వచ్చాక నగరంలో చేసిన పనులు ఏమీ లేనప్పటికీ వైసీపీ హయాంలో వేసిన శిలా ఫలకాలు ధ్వంసం చేస్తున్నారని విమర్శించారు. గతంలో మోరంపూడి ఫ్లై ఓవర్ దగ్గర శిలా ఫలకాన్ని ఈ విధంగానే ధ్వంసం చేసి ఆ తర్వాత ప్రజల్లోంచి వ్యతిరేకత రావడంతో పునరుద్ధరించారని భరత్ గుర్తు చేశారు. అయినప్పటికీ శిలా ఫలకాలు కూలగొట్టడం ఆపలేదన్నారు. తిలక్ రోడ్డు సీసీ డ్రెయిన్ శంకుస్థాపన శిలాఫలకం కూడా ధ్వంసం చేశారన్నారు. తాజాగా 40వ వార్డు వాటర్ ట్యాంకు నిర్మాణం చేసిన దగ్గర ఉన్న శిలా ఫలకాన్ని పడగొట్టేశారని భరత్ విమర్శించారు. ఇది చాలా దిగజారుడుతనమని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం మంచి పాలన అంటే ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. శిలాఫలకాలు కూలగొట్టగలరేమో గానీ, చేసిన అభివృద్ధికి సంబంధించిన వాస్తవాలను ప్రజల



మనోఫలకాల నుంచి తొలగించలేరని భరత్ వ్యాఖ్యానించారు. శిలా ఫలకం తొలగించడానికి చెబుతున్న కారణాలు సహేతుకంగా లేవని ఆయన పేర్కొన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. భవిష్యత్తులో ఇలా జరగకుండా చూడాలని భరత్ అధికారులను కోరారు.

# ఎర్రాప్రగడకు కేవీఎస్ సాహిత్య ప్రతిభా పురస్కారం



రాజమండ్రి, సెప్టెంబరు 29 (మనసులో మాట): స్థానిక సాహిత్య మండలి 'శ్రీ పుల్లాబొట్ల శ్రీరామమూర్తి' ప్రాంగణంలో నిర్వహించిన దసరా సాహిత్యోత్సవ కార్యక్రమంలో భాగంగా 2025 సంవత్సరానికి గాను కళారత్న కేవీ సత్యనారాయణ సాహిత్య పురస్కారాన్ని సుప్రసిద్ధ సాహితీ వేత్త, పత్రికా రచయిత, వక్త, రచనా రాజహంస బిరుదాంకితులు ఎర్రాప్రగడ రామకృష్ణకి అందజేశారు. సభకు అధ్యక్షత వహించిన కళారత్న కేవీ సత్యనారాయణ మాట్లాడుతూ రామకృష్ణ గత 18 సంవత్సరాలుగా ఓ ప్రముఖ దినపత్రికలో ఆదివారం సాహిత్య సంపాదకీయం రాస్తున్నారని, అలాగే రెండు దశాబ్దాలుగా అంతర్యామి ఆధ్యాత్మిక వ్యాసాలు, ఎన్నో శీర్షికలు నిర్వహిస్తున్నారని తెలిపారు. సింగపూర్, అమెరికా వంటి దేశాలలో కుడా వీరు సాహిత్య ప్రసంగాలు, ప్రవచనాలు చేశారని తెలిపారు. గోదావరి గలగలలు , చీకట్లోంచి వెలుగు లోకి, చెంగల్వ పూదండ, కావ్య ప్రభందాలలో ఆధ్యాత్మిక కథలు వంటి రచనలు చేశారని, నేడు కేవీఎస్ ట్రస్టు- సాహిత్య మండలి సంయుక్త ఆధ్వర్యంలో వారికి సాహిత్య పురస్కారం అందజేయడం చాల సంతోషంగా ఉందన్నారు. అనంతరం నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 130 వ జయంతిని పురస్కరించుకుని పశ్చిమ గోదావరి జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు, విశ్రాంత జిల్లా రిజిస్ట్రార్ డాక్టర్ లంకా వెంకటేశ్వర్లు...జాషువా రచనలు, వారి రచనా శైలి అనే అంశంపై ప్రసంగించారు. సాహిత్య మండలి ప్రధాన కార్యదర్శి పురూరుషోత్తమ రావు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి కేవీ సత్యనారాయణ ట్రస్టు ద్వారా ఎందరో గొప్ప వ్యక్తులకు వారి పేరున పురస్కారాలు ఇవ్వటం చాల ప్రశంసనీయమని అన్నారు. సంస్థ అభివృద్ధి కై తీసుకుంటున్న చర్యల గురించి తెలుపుతూ దాతల సహాయం కొరకు అభ్యర్థించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే నిర్వహించిన ఉగాది పురస్కార సభలో కళారత్న అవార్డు పొందిన ఏలూరుకి చెందిన నాట్య మయూరి పార్వతీ రామచంద్రన్ కి, ఉగాది పురస్కారాలు అందుకున్న దువ్వి రామారావుని సత్కరించారు. గరికపాటి కాళిదాసు, పెద్దపాటి రామకృష్ణ తదితరులు ప్రసంగించారు.

# తూర్పులో హడలెత్తిస్తున్న 'ధార్ గ్యాంగ్

రాజమండ్రి, సెప్టెంబరు 29 (మనసులో మాట): దసరా పండుగలు వచ్చాయన్న మాటే గానీ..'ధార్ గ్యాంగ్' ఉంది జాగ్రత్త అంటూ పోలీసుల హెచ్చరికలతో సరదానే మర్చిపోయారు తూర్పు గోదావరి జిల్లా ప్రజలు. జిల్లాలో 'ధార్ గ్యాంగ్' దిగిందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముందస్తు హెచ్చరికతో ప్రజల్లో అలజడి నెలకొంది. జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు పోలీసులు పలు సూచనలు, హెచ్చరికలు మీడియా ద్వారా విడుదల చేశారు. రాజమండ్రి, చుట్టు పక్కల పరిసర ప్రాంతాలలో రాత్రి వేళల్లో ప్రజలు ఒంటరిగా తిరగవద్దని, ముఖ్యంగా అర్ధరాత్రుళ్లు ఎవరైనా తలుపు తడితే తీయవద్దని హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే 112కు ఫోన్ చేయాలని పోలీస్ అధికారులు సూచిస్తున్నారు. దోపిడీలకు, దాడులకు పాల్పడే మధ్యప్రదేశ్ కి చెందిన 'ధార్ గ్యాంగ్' తూర్పు గోదావరి జిల్లా పరిసరాల ప్రాంతాల్లో తిరుగుతోందని పోలీసులు ప్రజలను హెచ్చరిస్తున్నారు. ఈ ధార్ గ్యాంగ్ గ్రామాల శివారు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుంటున్నట్లు వెల్లడించారు. రాత్రి సమయాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఈ గ్యాంగ్ ఇప్పటికి ఈ నెల (సెప్టెంబరు) 18న రాత్రి నెల్లూరు జిల్లా కావాలి 2 టౌన్ ఏరియాలో ఒక ఇంటిలో దొంగతనం, 23న రాత్రి కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో ఒక గోల్డ్ షాప్ దొంగతనము,24న రాత్రి తూర్పు గోదావరి జిల్లా నల్లజర్లలో ఒక ఇంట్లో రాబరీ చేశారు. అలాగే 26న తణుకులో ఒక దొంగతనం చేసినట్టు పోలీసులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యంగా రాజమండ్రి రూరల్ ధవళేశ్వరం, కడియం, రాజవోలు, బొమ్మూరు ఏరియాలలో దొంగతనాలు చేసే అవకాశం ఉందని, కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ఆ ప్రకటనలో తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వ్యక్తులు ఎవరన్నా మీ ఏరియాలలో తిరుగుతూ ఉంటే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని సూచించారు. ఈ గ్యాంగ్ పగలు రక్కీ చేసి రాత్రులు నలుగురు లేక ఐదుగురు కలసి చోరీలు చేస్తారన్నారు. ఈ గ్యాంగ్ ఉదయం వేళల్లో ఆటోల్లో తిరుగుతూ రెక్కీ నిర్వహిస్తున్నారు. ఇక అర్ధరాత్రి కాగానే రెక్కీ నిర్వహించిన ఇళ్లలోకి చొరబడి దొంగతనాలకు పాల్పడు తున్నారు. అడ్డువచ్చిన కుటుంబ సభ్యులపై దాడులు చేస్తున్నారు. ఆపై ఇళ్లల్లో ఉన్న బంగారం, డబ్బు, ఇతర విలువైన ఆభరణాలు ఎత్తుకెళ్లిపోతున్నారని తెలిపారు. అర్ధరాత్రుళ్లు ఎవరైనా తలుపు తడితే తీయవద్దని... వచ్చిన వారు ఎవరో నిర్ధారించుకోవాలన్నారు.అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే డయల్ 112కు ఫోన్ చేయాలన్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులు సూచిస్తున్నారు. అదే విధంగా పోలీసులు కూడా నైట్ డ్యూటీలకు గాను ఎక్కువ మంది పోలీసులను రంగంలోకి దింపినట్టు చెబుతున్నారు. ఏది ఏమైనా ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. రాత్రి సమయాల్లో ఒంటరిగా బయటకు వెళ్ళవద్దని



పోలీసులు మరీమరీ హెచ్చరిస్తున్నారు. పండుగల పేరుతో ఇంటికి తాళాలు వేసి బంధువుల ఇళ్ళకు వెళ్ళితే గనుక పోలీసు స్టేషన్లో సమాచారం ఇస్తే, ప్రత్యేక నిఘా పెట్టేటందుకు అవకాశం ఉంటుందని, అలాగే విలువైన బంగారం, వెండి వస్తువులు, నగదు ఇళ్ళలో ఉంచుకోవద్దని పోలీసులు సూచిస్తున్నారు

# నిడదవోలు బ్రాండ్ ఇమేజ్ ను పెంచుదాం..

**-రుడా, మున్సిపల్ శాఖ సహకారంతో మరిన్ని కార్యక్రమాలకు త్వరలోనే శ్రీకారం**

**-నిడదవోలు పురపాలక సంఘ సాధారణ సమావేశంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి..**



నిడదవోలు/ రాజమండ్రి, సెప్టెంబరు 29 (మనసులో మాట): తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలో నిడదవోలు పట్టణంలో కోట్లాది రూపాయల విలువైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. సోమవారం నిడదవోలు మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పురపాలక సంఘ సాధారణ సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొని నిడదవోలు పట్టణ అభివృద్ధికి తీసుకున్న, తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజావసరాలకు అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలపై మున్సిపల్ సభ్యులు, అధికారులతో మంత్రి కందుల దుర్గేష్ సుదీర్ఘంగా చర్చించి పలు సలహాలు, సూచనలు స్వీకరించారు. రుడా, రాష్ట్ర మున్సిపల్ శాఖ నుండి ఇతోధికంగా నిధులు తీసుకువచ్చి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని మంత్రి దుర్గేష్ అన్నారు. రూ.7.74 కోట్ల అంచనా వ్యయంతో ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తి పనులు మంజూరు చేసినట్లు తెలిపారు. అంతే కాదు తమ ప్రత్యేక కృషితో నిడదవోలులో షాపింగ్ కాంప్లెక్స్, మార్కెట్ తదితర అభివృద్ధి పనులకు రుడా నిధులు సమీకరించామన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి రూ.1 కోటి 60 లక్షలు రావాల్సి ఉందన్నారు. రుడా సాధారణ నిధుల నుండి రూ.86 లక్షలు తీసుకువచ్చామన్నారు. ఈ విషయమై రుడా ఛైర్మన్, వీసీతో మాట్లాడానన్నారు. డీపీఎస్, ఎల్ఆర్ఎస్ నుండి రూ.3 కోట్ల నిధులు వస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ. కోటి మంజూరు అయిందన్నారు. వాస్తవానికి ఒక కోటి రూపాయల నిధులు మాత్రమే మున్సిపాలిటీలకు కేటాయిస్తుండగా నిడదవోలు మున్సిపాలిటీ కోసం మున్సిపల్ శాఖ మంత్రి నారాయణతో ప్రత్యేకంగా మాట్లాడి రూ.3 కోట్ల నిధుల విడుదలకు చర్యలు తీసుకున్నానన్నారు. తద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అవకాశముందన్నారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి విషయంలో చాలా ప్రగతి సాధించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. ప్రస్తుతం టెండర్ దశలో ఉన్నామన్నారు. మంచినీటి పథకం విషయంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జికి రైల్వే శాఖ 8 కోట్ల 67 లక్షల 61 వేల 539 రూపాయలు ఇస్తే, మున్సిపల్ శాఖ నుండి రూ.75 లక్షలు ఏర్పాటు చేసామన్నారు. మొత్తంగా 9 కోట్ల 42 లక్షల 61 వేల 539 రూపాయలతో ఫుట్ ఓవర్ బ్రిడ్జి సాధించామని వెల్లడించారు. రహదారులపై చెత్తా చెదారం, మురుగు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్వచ్ఛ నిడదవోలుకు బాటలు వేయాలన్నారు. ప్రణాళికాబద్ధంగా నిడదవోలు పట్టణ అభివృద్ధికి నడుం బిగిద్దాం అని వెల్లడించారు.

**అమృత్ పథకం ద్వారా నిడదవోలుకు మంచినీరు..**

నిడదవోలు పట్టణంలో అమృత్ పథకం, గ్రామాల్లో జల్ జీవన్ మిషన్ నిధులను గత ప్రభుత్వం పక్కదారి పట్టించిందని మంత్రి దుర్గేష్ విమర్శించారు. సరిగ్గా ఆ కార్యక్రమాలు చేపట్టకపోవడం వల్ల నిడదవోలు పట్టణానికి అందాల్సిన గోదావరి జలాలు అందలేకపోయాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన అనంతరం ఏషియన్ బ్యాంక్ తో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు చర్చించి సంబంధిత నిధుల విడుదలకు చర్యలు తీసుకున్నారన్నారు. తాము రాసిన లేఖలకు ఏషియన్ బ్యాంక్ స్పందించి సహకారం అందిస్తామన్నారు. ఈ క్రమంలో నిడదవోలు పట్టణానికి గోదావరి వాటర్ ప్రాజెక్ట్ అమృత్ క్రింద నీళ్లు రప్పించేందుకు ఆమోదం లభించిందన్నారు. ప్రాజెక్టు వ్యయం రూ.85 కోట్ల 82 లక్షలు కాగా అందులో ఎన్టీఆర్ నగర్ కు రూ.5 కోట్ల 96 లక్షలు, మాలకొండ చెరువుకు రూ. 4 కోట్ల 53 లక్షలు, ఎస్ టీపీ (సూయజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్) కి రూ.11 కోట్ల 5 లక్షలు మొత్తంగా రూ.105 కోట్ల అంచనా వ్యయంతో అమృత్ పథకం ద్వారా నిడదవోలు పట్టణానికి మంచినీరు అందించనున్నామన్నారు. గతంలో సోర్స్ సరిగా లేకపోవడం వల్ల ఎక్కడి నుండి నీరు తీసుకుంటున్నామో స్పష్టత కొరవడిందన్నవారు. తద్వారా ప్రాజెక్టు పట్టాలెక్కలేదని, ఈ క్రమంలో కేవలం పైప్ లైన్లతో సరిపెట్టడం వల్ల నీళ్లు రాలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సోర్స్ ను ఏర్పాటు చేసి విజ్జేశ్వరం దగ్గర గేట్ల ఏర్పాటు ద్వారా గ్రిడ్ నుండి నీరు వచ్చేలా చర్యలు తీసుకున్నామన్నారు.

జీఎస్టీ 2.0 ప్రయోజనాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పన..

ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు ఉపయోగం ఉందని మంత్రి దుర్గేష్ వివరించారు. జీఎస్టీ తగ్గించడం వల్ల చాలా వస్తువులు, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గిపోయన్నారు. దసరా నుండి దీపావళి వరకు నెలరోజుల పాటు జీఎస్టీ వల్ల ప్రజలకు కలిగే మేలుపై అవగాహన కల్పిద్దామన్నారు. అక్టోబరు 19న పెద్ద పండుగగా నిర్వహిద్దామని సూచించారు. స్త్రీ శక్తి ద్వారా మహిళలకు కూటమి ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని మంత్రి దుర్గేష్ అన్నారు. తద్వారా ఆటో డ్రైవర్లు నష్టపోకుండా అక్టోబరు 4న వారి ఖాతాల్లో వాహన మిత్ర క్రింద రూ.15వేలు జమ చేయనుందన్నారు. ప్రభుత్వ నిర్ణయం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 2.9 లక్షల మంది ఆటో డ్రైవర్లకు లబ్ధి జరుగనుందన్నారు.

**అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో ప్రజలకు లబ్ధి..**

ప్రభుత్వం చేసే కార్యక్రమాలు అధికారుల ద్వారా తెలుసుకునే హక్కు ప్రజలకుందని మంత్రి దుర్గేష్ అన్నారు. అదే విధంగా ప్రజా ప్రతినిధులకు సమాచారాన్ని చేరవేసే బాధ్యత అధికారులకుందని అన్నారు. ప్రజలకు, ప్రజాప్రతినిధులకు ఎప్పటికప్పుడు సమాచారం చేరవేయడంలో అధికారులు కీలక పాత్ర పోషించాలన్నారు. తద్వారా ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన ఏర్పడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ యోజన ద్వారా రైతన్నలకు అందిస్తున్న రూ.20వేల ఆర్థికసాయం, దీపం-2 ద్వారా ఏటా ప్రజలకు అందిస్తున్న 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, ధాన్యం సేకరించిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్న విషయాలు ప్రజలకు తెలపాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా మెప్మా ద్వారా చేపట్టే కార్యక్రమాలు అందరికీ తెలియాలన్నారు. వివిధ పథకాల క్రింద కూటమి ప్రభుత్వం మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నామన్నారకోటసత్తెమ్మ ఆలయం వెనుక మురుగునీరుకు శాశ్వత పరిష్కారం చేపట్టాలని అధికారులకు మంత్రి కందుల దుర్గేష్ ఆదేశాలుతిమ్మరాజుపాలెంలో కొలువైన కోట సత్తెమ్మ ఆలయం వెనుక ఉన్న మురుగు అమ్మవారి పాదాల చెంతకు వచ్చి అపవిత్రం అవుతోందని, అధికారులు యుద్ధ ప్రాతిపదికన పరిష్కార చర్యలు చేపట్టాలని మంత్రి దుర్గేష్ ఆదేశించారు. కాలయాపన చేయకుండా త్వరితగతిన సమస్యను పరిష్కరించాలన్నారనిడదవోలు సమగ్రాభివృద్ధి చేసి చూపిస్తాను.నిడదవోలులో 100 పడకల ఆసుపత్రి, మినీ స్టేడియం నిర్మాణాలకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్టిలో ఉంచుకొని ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిడదవోలులో మంచి బస్ సర్వీసులు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ఈ విషయమై ఇప్పటికే చర్చించానన్నారు. సాంకేతిక సమస్యలు పరిష్కారం అయిన వెంటనే నిడదవోలు పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. క్లౌడ్ స్పేస్ పెంచే విషయమై ఇప్పటికే మంత్రి నారా లోకేష్ తో, ఐటీ సెక్రటరీ కాటమనేని భాస్కర్ తో మాట్లాడానన్నారు. నవంబరు 14, 15 తేదీల్లో విశాఖ పట్టణంలో నిర్వహించే భాగస్వామ్య సదస్సుకు తాను హాజరవుతున్నానన్నారు.తద్వారా పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందన్నారు. నిడదవోలుకు మంచి పరిశ్రమలు వచ్చేందుకు కృషి చేసాన్నారు. అందరి సహకారంతో నిడదవోలు అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి దుర్గేష్ అన్నారు. నిడదవోలు గొప్పతనం ప్రజలకు తెలియాలన్నారు. శాతావాహనుల కాలం నుండి నిడదవోలుకున్న చరిత్రను బయటి ప్రపంచానికి తెలపాల్సిన అవసరాన్ని వెల్లడించారు. నిడదవోలులోని ఆలయాలు, చర్చిలు, మసీదులకు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. వాటిని పబ్లిసిటీ చేసుకోవాలన్నారు. ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీలకు అతీతంగా అందరూ నియోజకవర్గం అభివృద్ధికి పనిచేయాలన్నారు. నిడదవోలు ఖ్యాతి పెరిగేలా పనిచేద్దామని పిలుపునిచ్చారు. నిడదవోలు చరిత్ర అందరికీ తెలిసేలా వేడుకలు నిర్వహించుకుందామన్నారు. విజయవాడ ఉత్సవ్ లా నిడదవోలు బ్రాండ్ ఇమేజ్ ను వివిధ ఉత్సవాల ద్వారా పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సాంస్కృతిక శాఖ మంత్రిగా తాను అనేక శాశ్వత సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టేలా కృషి చేస్తానన్నారు. భవిష్యత్తులో నిడదవోలు అభివృద్ధికి ఏ తరహా చర్యలు చేపడితే బాగుంటుందో అభిప్రాయాలు తెలపాలని కోరారు. కార్యక్రమంలో నిడదవోలు మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ రాజమండ్రిలో పర్యటించడం ప్రజలకు మహా భాగ్యం

**130 వ జయంతి సందర్భంగా**

**గుర్రం జాషువా విగ్రహం సొంత ఖర్చుతో ఏర్పాటు చేస్తా**

**సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



రాజమండ్రి, సెప్టెంబరు 29 (మనసులో మాట): రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాజమండ్రిలో పర్యటించడం, ప్రజాకవి గుర్రం జాషువా రాజమండ్రి కోటిలింగాల పేటలో ఐదేళ్ళు నివసించడం ఇక్కడి ప్రజలకు మహా భాగ్యమని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) కొనియాడారు. డాక్టర్ అంబేడ్కర్ రాజమండ్రి పర్యటించిన 81 సంవత్సరాల వేడుక, గుర్రం జాషువా 130 వ జయంతి వేడుకలు దళిత గిరిజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదురుగా గల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కాంస్య విగ్రహం వద్ద నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు కోరుకొండ చిరంజీవి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, ఇతర నాయకులు తొలుత అంబేడ్కర్ విగ్రహానికి, గుర్రం జాషువా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజమండ్రి నగరంలో దళిత నాయకుల కోరిక మేరకు పలు ప్రాంతాల్లో అంబేడ్కర్, బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహాలు నెలకొల్పుతున్నామని చెప్పారు. అంబేడ్కర్ లాంటి గొప్ప మేధావి రాజమండ్రిలో పర్యటించిన సంగతిని నేటి తరం ప్రజలకు నిర్వాహకులు ఈ కార్యక్రమం ద్వారా తెలియజేయడం ఎంతో అవసరమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. 1930 సంవత్సరం నుంచి కోటిలింగాలపేటలో ఐదేళ్ళు నివసించిన గుర్రం జాషువా చిత్ర పరిశ్రమకు చేసిన సేవలు అమోఘమని, కవికోకిల గుర్రం జాషువా విగ్రహం ఎక్కడ ఏర్పాటు చేయాలో నాయకులు సూచిస్తే ఆ ప్రాంతంలో తన సొంత ఖర్చుతో ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ముఖ్య శిష్యుడైన పంతగడ బాలకృష్ణ కుమారులైన పంతగడ పావన పండరిరామ్ (బీఎస్ఎన్ఎల్ డివిజనల్ ఇంజనీర్), పీహెచ్ వీవీ ప్రసాద్( టుబాకో బోర్డు ఆక్షన్ సూపరింటెండెంటు) ను ఎమ్మెల్యే చేతుల మీదుగా దుశ్శాలువాతో సత్కరించి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ నాయకులు తాళ్లూరి బాబు రాజేంద్రప్రసాద్, దారా ఏసురత్నం, అర్ధాల కుమార్ బాబు, టీకే విశ్వేశ్వరరెడ్డి, మజ్జి రాంబాబు, చాపల చినరాజు, సోమా బత్తుల విజయ్, మొకమాటి సత్యనారాయణ, కాపారపు రాజబాబు, బొర్ర చిన్ని ,మోతా నాగ లక్ష్మి, తురకల నిర్మల, మహమ్మద్ భాష, బీ రత్నం, కోరుమిల్లి విజయ శేఖరు, తాళ్లూరు విజయ్ కుమార్, అజ్జరపు రమేష్, కోరుకొండ మురళీకృష్ణ, గండి ప్రదీప్ కుమార్, పాడి రామారావు, డీఎంఆర్ శేఖర్, విజయ్ పాల్, దాసి వెంకట్రావు, ఎల్వీ ప్రసాద్ రావు, కేకే సంజీవరావు, సానబోయిన రామారావు, బీ సత్య వెంకట ప్రతాప్, పోలవరపు రాము, రఫాయల్, దియ్యన ఠాగూర్, కాశీ నవీన్ కుమార్, రాచపల్లి ప్రసాద్, మర్రి బాబ్జి, సీహెచ్ సుబ్బారావు, అంబటి సత్యనారాయణ, జల్లి ప్రసాద్, మోత్రపు రాజబాబు, కొల్లాటి చిట్టిబాబు, బర్రె కొండబాబు, నాయక్, బత్తుల కిరణ్ బాబు, కడలి రామకృష్ణ, మామిడి శ్రీనివాసరావు, ఉల్లంపర్తి ఆనంద్, ఉడమల నాగేశ్వరరావు, జాగృతి కుమార్, బీ రత్నం, తగరం సురేష్, పీవీ సమీరా, టీఎస్ ప్రభాకర్, సీహెచ్ కూర్మయ్య, కొమ్మర్తి బాబ్జి, ప్రభాకర్, కొండపు ప్రాన్సీస్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ కు పెద్ద ఎత్తున అర్జీలు

**ప్రీ ఆడిట్ జరపకుండా అర్జీల పరిష్కార విధానం**

**క్షేత్ర స్థాయి అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సూచనలు**

**కలెక్టర్ కీర్తి చేకూరి , జేసి వై మేఘ స్వరూప్ తదితరులు**



రాజమండ్రి, సెప్టెంబరు 29 (మనసులో మాట):అర్జీల పరిష్కారం కోసం వచ్చే అర్జీదారులతో నేరుగా మాట్లాడి మాత్రమే, వాటిని ముగింపు చేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులు ఆదేశించారు. సోమవారం బొమ్మూరు కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్ కార్యక్రమంలో కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ వై మేఘ స్వరూప్, డీఆర్ఓ టీ సీతారామ మూర్తి, ఇతర అధికారులతో కలిసి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ కొంత మంది అధికారులు అర్జీదారులను సంప్రదించకుండానే అర్జీలను పరిష్కారం చేయడం గమనించామని, ఆ మేరకు నివేదికలు ఇవ్వడం జరిగిందని, ఈ విధానం పూర్తిగా తప్పని ఆమె స్పష్టం చేశారు. అర్జీలు స్వీకరించడం, వాటిని పరిష్కారం చూపడం తో సరికాదని, ప్రజలకు చూపిన పరిష్కారం పట్ల వారు సంతృప్తి చెందడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ సూచించారు. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ముగింపు పలికిన వాటి వివరాలు ఆధారంగా ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేసి సంతృప్తి స్థాయి పై అధ్యయనం చేస-్తున్నట్లు తెలిపారు. గ్రీవెన్స్ కార్యక్రమం అనంతరం అధికారులను ఉద్దేశించి కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ మండల లేదా సచివాలయ స్థాయిలోనే పరిష్కరించాల్సిన సమస్యలు జిల్లా స్థాయి గ్రీవెన్స్ కార్యక్రమానికి రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, రేషన్ కార్డులు వంటి సాధారణ సమస్యలు స్థానిక స్థాయిలోనే పరిష్కరించాలన్నారు. అర్జీల పరిష్కారంలో అర్జీదారులతో నేరుగా మాట్లాడి సమస్యను పరిష్కరించగలిగితే వెంటనే ముగింపు చేసి, వారితో ఆ విషయం తెలియజేయడం జరగాలన్నారు. పరిష్కరించలేని సందర్భంలో ఏ కారణం చేత పరిష్కారం సాధ్యం కాలేదో అర్జీదారునికి స్పష్టంగా వివరించాల్సిన బాధ్యత అధికారులదే అని కలెక్టర్ తెలిపారు. అలాగే పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై క్రమం తప్పకుండా ఆడిట్ నిర్వహించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం సమయానికి జరుగుతుందనే నమ్మకాన్ని కలిగించేలా ప్రతి శాఖాధికారి వ్యక్తిగతంగా పర్యవేక్షించి, ప్రజలకు సంతృప్తి కలిగించే విధంగా వ్యవహరించాలని ఆమె అధికారులకు సూచించారు. జిల్లా కార్యాలయాలలో జీఎస్టీ హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసి, సంస్కరణల తరువాత వస్తువులు, సేవల ధరల్లో వచ్చిన తగ్గింపును ప్రజలకు తెలియజేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జీఎస్టీ తగ్గింపు వల్ల కలిగే మేలును ప్రజలకు ఇంటి ఇంటికీ వెళ్లి వివరించడం ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. ఇందులో భాగంగా అక్టోబరు 19 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిడదవోలు, కోవూరు మున్సిపాలిటీలలో మున్సిపల్ కమిషనర్లు, గ్రామీణ ప్రాంతాలలో ఎంపీడీవోలు త్రాగునీరు కలుషితం అయ్యే ప్రమాదం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. జిల్లాలో జ్వరాలు అధికంగా నమోదవుతున్న ప్రాంతాల్లో బోరు నీటిని కూడా పరీక్షించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే విధంగా క్షేత్ర స్థాయిలో సిబ్బంది వ్యక్తిగత బాధ్యత వహించాలని, ఆ మేరకు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీకి ఏర్పాట్లు పూర్తి..

అక్టోబరు1న పింఛన్లు ప్రతి లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి అందజేయాలని, అందరినీ ఒకే చోటకు పిలిచి ఇవ్వకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ పంట నమోదు..జిల్లాలో ఈ పంట నమోదు ఇప్పటికే 90 శాతం పూర్తయిందని, మిగిలిన వివరాల నమోదు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ కీర్తి సూచించారు. కాగా నేడు అర్జీలు స్వీకరించిన వారిలో జాయింట్ కలెక్టర్ వై మేఘ స్వరూప్, డీఆర్వో టీ సీతారామ మూర్తి, డీఎస్పీ భవ్య కిషోర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు ఎంఆర్ఆర్ ప్రేమ్ కుమార్, ఎస్ భాగ్యలక్ష్మి, డీఎల్డీవో ఏ స్లీవా రెడ్డి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలకోసం కృషి

**గత ప్రభుత్వ తప్పిదాలను సరిచేస్తున్నాం**

**20శాతం ఉన్న సిబ్బందిని పెంచాం .. అయినా లోటు ఉంది**

**అవసరమైతే కాంట్రాక్టు పద్ధతిలో తీసుకుంటాం**

**రక్తం శాంపిల్స్ రెండుసార్లు ఇవ్వడంపై వివరణ కోరాం**

**వ్యాధుల నియంత్రణంపై సచివాలయాల ద్వారా సూచనలు**

**అర్బన్ హెల్త్ సెంటర్లకు కమిటీలు వేసి పటిష్టం చేస్తున్నాం**

**ఫలితంగా ప్రభుత్వ ఆసుపత్రిపై తగ్గుతున్న వత్తిడి**

**ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యంపై ప్రజల్లో నమ్మకం కల్గించాం**

**పాజిటివ్ సూచనలపై స్పందించి చర్యలు తీసుకుంటాం**

**ప్రభుత్వాసుపత్రి ఆకస్మిక తనిఖీ అనంతరం మీడియాతో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు**



రాజమండ్రి, సెప్టెంబరు 29 (మనసులో మాట):ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. గత ప్రభుత్వ తప్పిదాలను సరిచేస్తూ ముందుకు వెళుతున్నామని చెప్పారు. స్థానిక సామాన్య ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే వాసు మీడియాతో మాట్లాడుతూ గతంలో 20 శాతం సిబ్బంది ఉండేవారని, కూటమి అధికారంలోకి వచ్చాక వైద్యులను, సిబ్బందిని పెంచుకుంటూ రావడం వలన ఇంకా 40శాతం లోటు ఉందని తెలిపారు. కొన్ని స్పెషలిస్ట్ పోస్టులను భర్తీ చేసినప్పటికీ ఇక్కడ జాయిన్ కావడం లేదని ఆయన తెలిపారు. ఇవన్నీ పరిశీలించి పక్కాగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే వాసు చెప్పారు. రక్తం శాంపిల్స్ ఒకటికి రెండు సార్లు తీసుకుంటున్నారని ఫిర్యాదులు రావటంతో అకస్మాత్తుగా వచ్చి తనిఖీ చేసి వివరణ కోరామన్నారు. థైరాయిడ్ తదితర కారణాల వలన ఇలాంటి పరిస్థితి వచ్చిందన్నారు. థైరాయిడ్ టెస్టింగ్ మిషన్ లో కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తడంతో చెన్నై నుంచి టెక్నీషియన్స్ కూడా వచ్చారని, సరిచేయడానికి నాలుగైదు రోజుల సమయం పడుతుందని ఆయన తెలిపారు. అందుకే ఫ్రెష్ గా శాంపిల్స్ తీసుకోవాల్సి వచ్చిందన్నారు. అవసరమైన సిబ్బందిని కాంట్రాక్టు పద్ధతిలో తీసుకునైనా సరే ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వాసు స్పష్టం చేశారు. మొదటి నుంచీ ఇక్కడకి రావడం, సమస్యలు తెలుసుకోవడం, అవగాహన చేసుకుని పరిష్కరించడంతో చిన్నపాటి సమస్య ఉన్నా ప్రజలు నేరుగా తమ దృష్టికి తెస్తున్నారని ఆయన తెలిపారు. ఇది మంచి సంప్రదాయమన్నారు. సక్రమమైన పద్ధతిలో సమస్యలను తమ దృష్టికి తెస్తే వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే వాసు స్పష్టం చేశారు. ప్రజలు నేరుగా తమకు చెప్పడం వలన తమకు వాస్తవ పరిస్థితులు తెల్సి పరిష్కరించడానికి వీలవుతుందని అన్నారు. రోజూ 1600నుంచి 1800 ఓపీ నమోదు కావడం, యాక్సిడెంట్ కేసులు రావడం జరుగుతోందని, ఇంత పెద్ద వ్యవస్థలో లోపాలు సహజమని అన్నారు. అయితేచిన్నపాటి లోపాలు తరచూ జరిగితే నేరుగా తెలియజేయాలని ప్రజలకు ఎమ్మెల్యే వాసు సూచించారు. సిటీ స్కానింగ్ విషయమై అడిగిన ప్రశ్నకు ఎమ్మెల్యే వాసు స్పందిస్తూ రేడియాలజిస్ట్ వచ్చారని తెలిపారు. జీఎస్ఎల్ కాలేజీ వాళ్ళు , ఐఎంఏ నుంచి కూడా కొంతమంది పీజీ స్టూడెంట్స్ ని ప్రభుత్వ ఆసుపత్రిలో రెండేళ్లు పని చేసే విధంగా సపోర్ట్ చేస్తామని చెప్పారని ఎమ్మెల్యే వాసు తెలిపారు. వాతావరణ మార్పుల వలన వ్యాధులు ఎక్కువ అవుతున్నాయని ఎమ్మెల్యే ఒక ప్రశ్నకుసమాధానంగా చెప్పారు. హెల్త్ డిపార్ట్‌మెంట్ అప్రమత్తంగానే ఉందని, ఎక్కడికక్కడ సచివాలయాల ద్వారా సమీక్షించి, వారికి మార్గనిర్దేశం చేస్తున్నారని చెప్పారు. అర్బన్ హెల్త్ సెంటర్లు నగరంలో 8 ఉన్నాయని, అక్కడ కూడా ఓపీ రోజుకి 80 వరకు కేసులు వస్తున్నాయని, ఫలితంగా ప్రభుత్వ ఆసుపత్రిపై వత్తిడి తగ్గుతోందని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం కల్గించగలిగామని, అందుకే కూటమి వచ్చాక అర్బన్ హెల్త్ సెంటర్స్ లో ఓపీ పెరగడమే కాకుండా జీజీహెచ్ లో కూడా ఓపీ పెరిగిందని ఎమ్మెల్యే వాసు అన్నారు. ప్రయివేటు హాస్పిటల్స్ కన్నా ప్రభుత్వ ఆసుపత్రులలో ఇంకా మంచి వైద్యం అందుతుందన్న భరోసా కల్గించగలిగామని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఎమ్మెల్యే వాసు వెంట ఉన్నారు.

# పునరావాస కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో కృష్ణ నాయక్



రాజమండ్రి, సెప్టెంబరు 29 (మనసులో మాట):రాజమండ్రి అర్బన్ పరిధిలో గల ఆల్ కాట్ గార్డెన్ మున్సిపల్ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వరద సహాయక పునరావాస కేంద్రాన్ని రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) ఆర్ కృష్ణ నాయక్ సోమవారం ఉదయం తనిఖీ చేశారు. మెడికల్ క్యాంప్, భోజన, ఇతర వసతులను పరిశీలించారు. ప్రస్తుతం ఈ పునరావాస కేంద్రంలో బ్రిడ్జి లంక నుండి 123 మంది, కేతావారీ లంక నుండి 75 మంది, వెదురమ్మలంక నుండి 76 మంది.. వెరసి 98 కుటుంబాలకు చెందిన 274 మంది నివాసం పొందుతున్నారని ఆర్డీఓ కృష్ణ నాయక్ తెలిపారు. ఆర్డీఓ పునరావాసం పొందుతున్న కుటుంబాలతో మాట్లాడి వారి అవసరాలను తెలుసుకున్నారు. భోజన, వైద్య సదుపాయాలు సరైన సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద సంబంధిత అధికారుల సూచనలు పూర్తిగా పాటించాలని, పరిస్థితి సాధారణ స్థితికి వచ్చే వరకు పునరావాస కేంద్రాల్లోనే ఉండాలని ప్రజలకు ఆర్డీఓ సూచించారు.

# వరదలపై అన్ని శాఖల అధికారులూ సమన్వయంతో చర్యలు చేపట్టాలి



రాజమండ్రి, సెప్టెంబరు 29 (మనసులో మాట):ధవళేశ్వరం ప్రాంతంలో వరదల దృష్ట్యా ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించడం అత్యంత ప్రాధాన్యమని జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘ స్వరూప్ అన్నారు. ఈ సందర్భంగా అన్ని శాఖలకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. రెవెన్యూ శాఖ బాధితులను సురక్షిత ప్రదేశాలకు తరలించి సహాయ శిబిరాలు ఏర్పాటు చేయాలని, పోలీసు శాఖ ట్రాఫిక్ నియంత్రణ, గస్తీ పెంపు చేయాలన్నారు. ఇరిగేషన్ శాఖ ఆనకట్టలు పర్యవేక్షించి నీటి మట్టం వివరాలు అందించాలన్నారు. పోలీసు, ఆర్ఎంసీ అధికారులతో ఘాట్ల వద్ద బ్యారికెంటింగ్ ఏర్పాటు చేసి 24%ఇ%7 పర్యవేక్షణ వ్యవస్థ సజావుగా సాగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖలు చెత్త తొలగింపు, తాగునీటి క్లోరినేషన్ చేపట్టాలని స్పష్టం చేశారు. ఫైర్ సర్వీసెస్ రెస్క్యూ పరికరాలు సిద్ధంగా ఉంచి అత్యవసర కాల్స్‌కి వెంటనే స్పందించాలన్నారు. ఫిషరీస్ శాఖ జాలర్లను సురక్షిత ప్రాంతాలకు తరలించి పడవల భద్రతను నిశితంగా గమనించాలన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా నదిలోకి వెళ్ళే వారి విషయంపై దృష్టి సారించాలని కోరారు. విద్యా శాఖ పాఠశాలలను శిబిరాలుగా వినియోగించి విద్యార్థుల భద్రతపై దృష్టి పెట్టాలన్నారు. వైద్య శాఖ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి దోమల నివారణా చర్యలు చేపట్టాలని, విద్యుత్తు శాఖ ప్రభావిత ప్రాంతాల్లో సరఫరా నిలిపి వేయాలని, రవాణా శాఖ రహదారులు, వంతెనలను పర్యవేక్షించాలన్నారు. పౌర సరఫరాలు, సంక్షేమ, వ్యవసాయ, పరిశ్రమలు తదితర శాఖలు తమ పరిధిలో అవసరమైన చర్యలు తీసుకోవాలని జేసీ మేఘ స్వరూప్ ఆదేశించారు. ఈ క్రమంలో ఆలస్యం చేయరాదు, నిర్లక్ష్యం చేయరాదు, ప్రమాదకర పరిస్థితులు ఎదుర్కొనేలా వదిలేయరాదని జేసీ స్పష్టం చేశారు. ముఖ్యంగా వరద హెచ్చరికలు ఆలస్యం చేయకుండా అందించాలని, శానిటేషన్ లోపాలు వదిలేయరాదు, తడి ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా ఇవ్వరాదు, ధ్వంసమైన రోడ్లపై వాహన రాకపోకలు అనుమతించరాదు, కలుషిత నీరు అందించరాదు, సహాయ సామగ్రి పంపిణీలో అసమానతలు ఉండరాదన్నారు. ప్రతీ శాఖ సమన్వయంతో పనిచేస్తేనే బాధితులకు సమ-యానికి సాయం చేరుతుందని జాయింట్ కలెక్టర్ వై మేఘ స్వరూప్ స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించవలసిన నంబర్లు: కలెక్టరేట్ కంట్రోల్ రూమ్, బొమ్మూరు 89779 35611, ఆర్డీవో కార్యాలయం, రాజమహేంద్రవరం 0883-2442344, ఆర్డీవో కార్యాలయం, కొవ్వూరు 79953 67797. కామన్ టోల్ ఫ్రీ నంబర్లు: 1070, 112, 1800-425-0101, 8333905022. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై కలెక్టర్ సమీక్ష



రాజమండ్రి, సెప్టెంబరు 29 (మనసులో మాట): రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాజమండ్రిలో పర్యటించడం, ప్రజాకవి గుర్రం జాషువా రాజమండ్రి కోటిలింగాల పేటలో ఐదేళ్ళు నివసించడం ఇక్కడి ప్రజలకు మహా భాగ్యమని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) కొనియాడారు. డాక్టర్ అంబేడ్కర్ రాజమండ్రి పర్యటించిన 81 సంవత్సరాల వేడుక, గుర్రం జాషువా 130 వ జయంతి వేడుకలు దళిత గిరిజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదురుగా గల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కాంస్య విగ్రహం వద్ద నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు కోరుకొండ చిరంజీవి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, ఇతర నాయకులు తొలుత అంబేడ్కర్ విగ్రహానికి, గుర్రం జాషువా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజమండ్రి నగరంలో దళిత నాయకుల కోరిక మేరకు పలు ప్రాంతాల్లో అంబేడ్కర్, బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహాలు నెలకొల్పుతున్నామని చెప్పారు. అంబేడ్కర్ లాంటి గొప్ప మేధావి రాజమండ్రిలో పర్యటించిన సంగతిని నేటి తరం ప్రజలకు నిర్వాహకులు ఈ కార్యక్రమం ద్వారా తెలియజేయడం ఎంతో అవసరమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. 1930 సంవత్సరం నుంచి కోటిలింగాలపేటలో ఐదేళ్ళు నివసించిన గుర్రం జాషువా చిత్ర పరిశ్రమకు చేసిన సేవలు అమోఘమని, కవికోకిల గుర్రం జాషువా విగ్రహం ఎక్కడ ఏర్పాటు చేయాలో నాయకులు సూచిస్తే ఆ ప్రాంతంలో తన సొంత ఖర్చుతో ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ముఖ్య శిష్యుడైన పంతగడ బాలకృష్ణ కుమారులైన పంతగడ పావన పండరిరామ్ (బీఎస్ఎన్ఎల్ డివిజనల్ ఇంజనీర్), పీహెచ్ వీవీ ప్రసాద్( టుబాకో బోర్డు ఆక్షన్ సూపరింటెండెంటు) ను ఎమ్మెల్యే చేతుల మీదుగా దుశ్శాలువాతో సత్కరించి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ నాయకులు తాళ్లూరి బాబు రాజేంద్రప్రసాద్, దారా ఏసురత్నం, అర్ధాల కుమార్ బాబు, టీకే విశ్వేశ్వరరెడ్డి, మజ్జి రాంబాబు, చాపల చినరాజు, సోమా బత్తుల విజయ్, మొకమాటి సత్యనారాయణ, కాపారపు రాజబాబు, బొర్ర చిన్ని ,మోతా నాగ లక్ష్మి, తురకల నిర్మల, మహమ్మద్ భాష, బీ రత్నం, కోరుమిల్లి విజయ శేఖరు, తాళ్లూరు విజయ్ కుమార్, అజ్జరపు రమేష్, కోరుకొండ మురళీకృష్ణ, గండి ప్రదీప్ కుమార్, పాడి రామారావు, డీఎంఆర్ శేఖర్, విజయ్ పాల్, దాసి వెంకట్రావు, ఎల్వీ ప్రసాద్ రావు, కేకే సంజీవరావు, సానబోయిన రామారావు, బీ సత్య వెంకట ప్రతాప్, పోలవరపు రాము, రఫాయల్, దియ్యన ఠాగూర్, కాశీ నవీన్ కుమార్, రాచపల్లి ప్రసాద్, మర్రి బాబ్జి, సీహెచ్ సుబ్బారావు, అంబటి సత్యనారాయణ, జల్లి ప్రసాద్, మోత్రపు రాజబాబు, కొల్లాటి చిట్టిబాబు, బర్రె కొండబాబు, నాయక్, బత్తుల కిరణ్ బాబు, కడలి రామకృష్ణ, మామిడి శ్రీనివాసరావు, ఉల్లంపర్తి ఆనంద్, ఉడమల నాగేశ్వరరావు, జాగృతి కుమార్, బీ రత్నం, తగరం సురేష్, పీవీ సమీరా, టీఎస్ ప్రభాకర్, సీహెచ్ కూర్మయ్య, కొమ్మర్తి బాబ్జి, ప్రభాకర్, కొండపు ప్రాన్సీస్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరికి వెండి మకర తోరణం



పిఠాపురం, సెప్టెంబరు 29 (మనసులో మాట):స్థానిక కోట గుమ్మం సెంటర్ వద్ద గల శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరికి పట్టణానికి చెందిన చక్కా ఇందుశ్రీ వెండి మకర తోరణాన్ని సమర్పించారు. సుమారు రూ. 1.6 లక్షల విలువ గల రజిత మకర తోరణాన్ని ఆమె తల్లిదండ్రులు చక్కా సురేష్ గుప్తా, లక్ష్మీ ప్రసన్న సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తండ్రి గారైన చక్కా సుబ్రహ్మణ్యేశ్వర శ్రేష్ఠి ఆశీస్సులతో అమెరికాలో మంచి ఉద్యోగంలో స్థిరపడి వచ్చిన మొదటి సంపాదనలో కొంత భాగాన్ని తమ కుమార్తె అమ్మ వారికి సమర్పించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు దంగేటి సత్యనారాయణ మూర్తి, కాకినాడ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు వెలగ వెంకట నగేష్, చక్కా కుటుంబం సభ్యులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.


మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప

మంగళవారం 30 9 2025 పేజీ:9


# జల వృద్ధి.. రైతుకు లబ్ధి

నంద్యాల **(మనసులో మాట) 29:** ఉమ్మడి జిల్లాలో చిన్న నీటి పారుదలశాఖ పరిధిలోని చెరువులు నూతన కళను సంతరించుకోనున్నాయి. వీటిల్లో భూగర్భ జలాలు పెంపొందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఆర్ఆర్ఆర్ పథకం పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయనుందిఉమ్మడి జిల్లాలో మైనర్ ఇరిగేషన్ శాఖ పరిధిలోని అన్ని చెరువులను ఆర్ఆర్ఆర్ (మరమ్మతులు, ఆధునికీకరణ, నవీకరణ) పథకం కింద అభివృద్ధి చేయనున్నారు. ఇందులో భాగంగా కర్నూలు జిల్లాలో 310, నంద్యాల జిల్లాలో 326 చెరువులను గుర్తించారు. ఇప్పటికే వివరాలు సేకరించి అంచనాలు రూపొందించారు. డీపీఆర్‌ను చిన్న నీటిపారుదల శాఖ అధికారులు తయారుచేసి డీఎల్ఐ (డిస్ట్రిక్ట్ లెవల్ ఫర్ ఇంప్లిమెంటేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ)కి నివేదించారు. సమన్వయంతో..మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులు గత రెండు నెలలుగా భూగర్భజల శాఖతో సమన్వయం చేసుకుని చెరువులను వర్గీకరించారు. నంద్యాల జిల్లాలో 8 నుంచి 20 మీటర్ల లోపు నీరు ఉన్న చెరువులు 250 ఉండగా, 20 మీటర్లకుపైగా నీటిమట్టం ఉన్న చెరువులు 76గా ఉన్నట్లు గుర్తించారు. కర్నూలు జిల్లాలో 20 మీటర్ల లోపు నీటిమట్టం ఉన్న చెరువులు 201, ఆపై నీటిమట్టం ఉన్నవి 125 వరకు ఉన్నాయి. చేపట్టనున్న పనులివే..చెరువు కట్టలను బలోపేతం చేయనున్నారు. తూముల మరమ్మతులతోపాటు చెరువుల్లోకి సాఫీగా నీరు వెళ్లేలా ప్రణాళిక రూపొందించుకుని అమలు చేయనున్నారు. వాగులు, వంకలు



ద్వారా వచ్చే నీరు తగ్గిపోతున్న ప్రాంతాలను గుర్తించి చెక్‌డ్యామ్‌లు, వాటర్‌షెడ్లు నిర్మించి భూగర్భ జల నీటిమట్టం పెంచనున్నారు. ఫీడర్ ఛానళ్లను ఆధునికీకరించనున్నారు. ప్రత్యేకించి నీటి మట్టం తక్కువగా ఉన్న కర్నూలు జిల్లాలోని కోసిగి, ఆస్పరి, ఓర్వకల్లు, ఎమ్మిగనూరు మండలాలతోపాటు నంద్యాల జిల్లాలోని బేతంచెర్ల, నందికొట్కూరు, ప్యాపిలి ప్రాంతాల్లో చెరువుల విస్తీర్ణం పెంచడంతోపాటు ఆయా మండలాల పరిధిలోని పలు ప్రాంతాల్లో చెక్‌డ్యామ్‌లు నిర్మించేందుకు ప్రతిపాదనలు తయారు చేశారు. రెండు విడతలుగా.నంద్యాల జిల్లాలోని 326 చెరువులను రెండు విడతలుగా అభివృద్ధి చేయనున్నారు. మొదటి విడతగా రూ.22.87 కోట్లు, రెండో విడత కింద రూ.138.19 కోట్లు కేటాయించనున్నారు. కర్నూలు జిల్లాలో మొదట రూ.21.65 కోట్లు, రెండో విడతలో భాగంగా రూ.117.54 కోట్లు ఇవ్వనున్నారు.

# 13 తీర్మానాలకు ఆమోదం

## ఘనంగా రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సర్వసభ్య సమావేశం



**కడప (మనసులో మాట) 29:** రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సర్వసభ్య సమావేశం వైఎస్ఆర్ కడప జిల్లాలోని బ్రహ్మంగారిమఠంలో ఘనంగా నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పావులూరి హనుమంతరావు అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి రాష్ట్రంలోని విశ్వబ్రాహ్మణ నాయకులు, సంఘీయులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా తెలంగాణ అడిషనల్ పోలీస్ కమిషనర్ కె.కిరణ్‌కుమార్, ఏపీ విశ్వబ్రాహ్మణ అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ, హైదరాబాద్ అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ ఇ.వెంకటాచారి, హైదరాబాద్ కు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు నాగార్జున, ప్రముఖ వ్యాపార వేత్త తుంపాల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని విశ్వబ్రాహ్మణులు వృత్తి పరంగా, సామాజికంగా ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. అదేవిధంగా ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాల్సిన విషయాన్ని వివరించారు. బ్రహ్మంగారి మఠం అభివృద్ధిపై, శ్రీశైలం సత్రం కమిటీ పై చర్చించారు. ఈ సందర్భంగా ప్రవేశపెట్టిన 13 తీర్మానాలను సంఘం నాయకులు, సంఘీయులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం లీగల్ సెల్ చైర్మన్ పేరుసోముల గురుప్రసాద్ ఆచారి, విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవాధ్యక్షులు జవ్వాది కూర్మాచార్యులు, విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి దువ్వూరి నరసింహాచారి, విశ్వబ్రహ్మణ సంఘం క్రమశిక్షణ కమిటీ చైర్మన్ దార్ల పాపయ్య ఆచారి, రాష్ట్ర అధికార ప్రతినిధి వినుకొండ సుబ్బారావు, విశ్వబ్రాహ్మణ మహిళా సంఘం అధ్యక్షురాలు అంగలకుదిటి సుశీల, మహిళా సంఘం గౌరవ అధ్యక్షురాలు తాళభద్ర వాసవి, మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి లక్కోజు సుజాత, విశ్వబ్రాహ్మణ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్లు శ్రీనివాస ఆచారి, దశరథ ఆచారి, రంగాచారి, అప్పలస్వామి, శేషగిరి రావు, కోడూరు శేష బ్రహ్మ ఆచారి, చిలకపాటి మధుబాబు, మోడపల్లె నాగు, రామకృష్ణ ఆచారి, తిరువల్లూరు పద్మావతి, తాళాబత్తుల సాయి, తునికిపాటి శివ, వసంతవాడ ఫణీంద్ర కుమార్, ఎం.వీరాచారి, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్రస్థాయి, రాష్ట్రంలోని అన్ని జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

1) అన్ని జిల్లాలలో సమైక్య స్ఫూర్తి సభలు నిర్వహించి.. విశ్వబ్రాహ్మణుల సమస్యలు, డిమాండ్లు ఆ ప్రాంత ఎమ్మెల్యే, ఎంపీల దృష్టికి తీసుకెళ్లాలి.

2) శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి పేరు కడప, కర్నూలు, నంద్యాల ఏదో ఒక జిల్లాకు నామకరణం చేయాలి .

3) ఈ ఏడాది సెప్టెంబర్ 17 విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాలు అద్భుతంగా నిర్వహించారు. ఇందుకుగాను మండల, నియోజకవర్గ, జిల్లా, కమిటీలకు అభినందనలు తెలుపుట.

4) అమరావతిలో భగవాన్ విశ్వకర్మ 100 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి.

5) దేవాలయాలు, స్థానిక సంస్థలు, గ్రామ స్థాయి కమిటీల్లో నామినేటెడ్ పదవులు చేపట్టే విధంగా గట్టి ప్రయత్నం చేయడం.

6) సామాజిక కుల గణనలో కమ్మరి, కంచరి, వడ్రంగి, శిలాశిల్పులు, స్వర్ణకారులు అని విభజించకుండా.. విశ్వబ్రాహ్మణ జాతి మొత్తాన్ని విశ్వబ్రాహ్మణులుగా నమోదు చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి గౌరవ హైకోర్టు సూచించడం జరిగింది. హైకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణలో విశ్వబ్రాహ్మణులుగా నమోదు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా అలాగే నమోదు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని కోరుట.

7) పుణ్యక్షేత్రం తిరుమలలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠం, వసతి గృహం నిర్మాణం కోసం టీటీడీ ద్వారా ఎకరం భూమి కేటాయించాలని కోరుట.

8) రాష్ట్రంలో 25 లక్షల జనాభా కలిగిన విశ్వబ్రాహ్మణులకు ప్రతి ఎన్నికల్లో ఒక ఎంపీ, రెండు ఎమ్మెల్యే, ఒక ఎమ్మెల్సీ సీట్లను అన్ని



రాజకీయ పార్టీలు కేటాయించాలి.

9) మంగళ సూత్రం తయారీ హక్కుదారులుగా విశ్వబ్రాహ్మణ, స్వర్ణకారులకు వీలు కల్పిస్తూ అసెంబ్లీలో చట్టం చేయాలి. విశ్వబ్రాహ్మణ చేతివృత్తిదారులందరికీ విశ్వకర్మీయ కుటీర పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యేక రాయతీలు కల్పించాలి. వడ్రంగి పని చేయు వారికి 5 హెచ్‌పీ మోటార్ కరెంట్ వినియోగం కోసం రాయితీ ఇవ్వాలి. 45 ఏళ్లు నిండిన పంచవృత్తుల వారికి పెన్షన్ సదుపాయం కల్పించాలి.

10) రాష్ట్ర రాజధాని అమరావతిలో విశ్వమానవ కల్యాణ కారకులైన శ్రీవిశ్వకర్మ భగవాన్, గాయత్రీ మాత, బ్రహ్మంగారి ఆలయాల నిర్మాణం, విశ్వకర్మ నాలెడ్జ్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు, బ్రహ్మంగారి ప్రభోదాలు, ప్రచార కార్యక్రమాల నిర్వహణ కోసం 10 ఎకరాల స్థలం కేటాయించాలి.


11) చాలా ప్రాంతాల్లో అన్యాక్రాంతమైన విశ్వబ్రాహ్మణ ఆరామ క్షేత్రాలు, స్మశాన వాటికలు, దేవాలయ భూములు, సత్రాలు తిరిగి తమకు అప్పగించాలి.

12) వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా విశ్వబ్రాహ్మణులకు ధామాషా ప్రకారం సీట్లు కేటాయించాలి.

13) విశ్వబ్రాహ్మణులు ఐకమత్యంతో ముందుకు సాగి.. రాజ్యాధికారంలో మన వాటా సాధించాలి







# భక్తులకు ఏ లోటూ రానీయకండి

-పిఠాపురం పాదగయా క్షేత్రాన్ని పరిశీలించిన కలెక్టర్ షణ్మోహన్

**పిఠాపురం, సెప్టెంబరు 29 (మనసులో మాట):**పిఠాపురంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కుక్కుటేశ్వర దేవాలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. సోమవారం పిఠాపురంలోని ప్రముఖ పుణ్య క్షేత్రం కుక్కుటేశ్వర స్వామి దేవాలయం, కోనేరును, దేవాలయంలో చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. అధికారులతో కలిసి పరిశీలించారు. భక్తులు కల్పిస్తున్న సేవలు, పారిశుధ్య కార్యక్రమాలపై అధికారులను వివరణ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుక్కుటేశ్వర స్వామి దేవాలయంలో భక్తులకు ప్రశాంత వాతావరణం కల్పించేలా





పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఇందుకు అధికారులు పెద్ద ఎత్తున పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రాముఖ్యంగా కోనేరులోని నీరు, పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లిబాబు, దేవదాయ శాఖ డీఈ, పిఠాపురం తహసీల్దార్ గోపాలకృష్ణ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హస్తకళా ఉత్పత్తులను ప్రోత్సహించాలి

-ఆకట్టుకున్న గాంధీ శిల్ప బజార్
-ప్రారంభించిన కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ
-వాకలపూడి శిల్పా రామంలో ఈ నెల 29 నుంచి అక్టోబరు 6 వరకు చేనేత, హస్తకళా ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకం..



**కాకినాడ, సెప్టెంబరు 29 (మనసులో మాట):**కాకినాడ జిల్లా వాసులు చేనేత హస్తకళ ఉత్పత్తులపై అవగాహన పెంపొందించుకుని వాటిని ప్రోత్సహించాలని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేారు. సోమవారం కాకినాడ గ్రామీణం వాకలపూడి శిల్పారామంలో హ్యాండీక్రాఫ్ట్స్, మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్ గవెర్నమెంట్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాంధీ బజార్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ ముఖ్య అతిథిగా హాజరై గాంధీ శిల్ప బజార్ చేనేత, హస్తకళా ఉత్పత్తుల ప్రదర్శనను రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ప్రదర్శన హస్త కళాకారులకు అద్భుతమైన వేదికను కల్పించడమే కాకుండా, ప్రజలకు నాణ్యమైన, కళాత్మక వస్తువులను అందుబాటులోకి తీసుకురావడానికి ఉద్దేశించబడిందన్నారు.వివిధ ఐటీడీఏల నుండి వచ్చిన హస్త కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని గొప్ప కళాత్మక విలువ కలిగిన, స్వయంగా చేతులతో చేసిన హ్యాండీక్రాఫ్ట్‌లు, కుట్టు పనులు, కలపతో చేసిన వివిధ కళాఖండాలను ప్రదర్శించారని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ఈ కళాకారులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వబడిందని, వారు తమ ప్రాంతాలకే పరిమితం కాకుండా, తమ ఉత్పత్తులను బయటి ప్రపంచానికి పరిచయం చేయడానికి ఈ ఎగ్జిబిషన్ ఒక గొప్ప అవకాశాన్ని కల్పిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా హస్త కళాకారుల వసతి, సౌకర్యాల గురించి కలెక్టర్ ప్రత్యేకంగా ఆరా తీశారు. వచ్చిన కళాకారులందరికీ మంచి సౌకర్యాలు కల్పించాలని, ప్రజలకు అందుబాటులో మంచి కళాత్మక వస్తువులు కాకినాడలో దొరికేలా చూడాలని అధికారులను కోరారు. ఈ దసరా పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను కాకినాడ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు. ప్రజలందరూ వచ్చి ఈ అద్భుతమైన హస్తకళా ఉత్పత్తులను కొనుగోలు చేసి కళాకారులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. వాకలపూడి శిల్పారామంలో ఈ నెల 29 నుంచి అక్టోబరు 6 వరకు ఈ చేనేత, హస్తకళా ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ ఈ రోజు కాకినాడ జిల్లాలో గాంధీ శిల్ప బజార్‌ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రదర్శన మన హస్తకళాకారుల ప్రతిభకు, శ్రమకు నిదర్శనమని, వారు తమ చేతులతో ఎంతో అందమైన కళాఖండాలను తయారు చేశారన్నారు. ఈ ఉత్పత్తులు నాణ్యతతో పాటు, చాలా సరసమైన ధరలకే అందుబాటులో ఉన్నాయని, ఇది కేవలం ఒక ప్రదర్శన మాత్రమే కాదని మన సంస్కృతిని, సంప్రదాయాలను ముందుకు తీసుకెళ్లే ప్రయత్నమని, ప్రజలందరూ వచ్చి ఈ అద్భుతమైన కళా వస్తువులను కొనుగోలు చేసి, మన కళాకారులను ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో హ్యాండీక్రాఫ్ట్ సర్వీస్ సెంటర్ విజయవాడ అసిస్టెంట్ డైరెక్టర్ అపర్ణ లక్ష్మి, ఓఎన్జీసీ రాజమండ్రి సెంటర్ ప్రతినిధి ఆర్ఎస్ రామరావు తదితరులు పాల్గొన్నారు

# ధర దక్కక.. పంట కాపాడుకోలేక మొక్కజొన్న రైతుల



**దిగాలుకణేకల్లు, సెప్టెంబరు 29 (మనసులో మాట):**కళ్యాణదుర్గం గ్రామీణంగోళ్ల గ్రామంలో పంటను ఆరబోస్తున్న రైతు సాగు సమయంలో ఆశాజనకంగా ఉన్న మొక్కజొన్న ధర తాజాగా తగ్గుముఖం పట్టడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోగా.. విపణిలో దళారులు కనీస మద్దతు ధర కంటే రూ.400 తగ్గిస్తుండటంతో పంటను ఎలా విక్రయించుకోవాలో తెలియక పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో సుమారు 64 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగైంది. అత్యధికంగా రాయదుర్గం, కణేకల్లు, గుమ్మఘట్ట, డి.హీరేహాళ్, బ్రహ్మసముద్రం, బొమ్మనహాళ్, కళ్యాణదుర్గం, పెద్దపప్పూరు తదితర ప్రాంతాల రైతులు మొక్కజొన్నపై ఆశలు పెట్టుకున్నారు. పెట్టుబడి భారమై.రైతులు నాలుగు కిలోల విత్తన ప్యాకెట్ రూ.3,500 చొప్పున కొనుగోలు చేసి పంట సాగు చేశారు. అన్ని కలిపి ఎకరాకు సుమారు రూ.35 వేలకు పైగా ఖర్చు చేశారు. సగటున 20 క్వింటాళ్ల దిగుబడి వచ్చినా.. ధర తగ్గుముఖం పట్టడంతో కనీసం ఖర్చులైనా వచ్చేలా లేవని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు.మద్దతు' ప్రకటించినా..పభుత్వం క్వింటాలుకు రూ2,400 చొప్పున మద్దతు ధర ప్రకటించినా.. విపణిలో దళారులు రూ2,000 నుంచి రూ2,100 మాత్రమే చెల్లిస్తామంటున్నారు. ఈ నేపథ్యంలో కొందరు రోడ్డు పక్కన, పొలాల్లోనే పంటను ఆరబోసి ఎదురుచూస్తున్నారు. మరోవైపు వర్షాలు కురుస్తుండటంతో పంటను కాపాడుకోలేక పడరాని పాట్లు పడుతున్నారు.ఖర్చు కూడా వచ్చేలా లేదు రామాంజిని, యర్రగుంటదిగుబడులు వచ్చినా మద్దతు ధర దక్కక ఎకరాకు రూ.10 వేలు నష్టపోవాల్సిన దుస్థితి. మార్కెట్‌కు తెచ్చాక ధర తగ్గించి ఇస్తామని చెబుతుండటంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నాం.

రోడ్డుపైనే ఆరబోస్తున్నాం.. శ్రీరామప్ప, బోరంపల్లి రెండెకరాల్లో సాగుకు రూ.65 వేలకు పైగా పెట్టుబడి పెట్టాం. పంట ఆశాజనకంగా ఉన్నా ధర తగ్గింది. రోడ్డుపైనే పంట ఆరబోశాం. వర్షాలు కురుస్తుండటంతో కవర్లు కప్పి రక్షించుకోలేకపోతున్నాం. మొక్కజొన్న తడిస్తేఎందుకూ పనికిరాకుండా పోతుంది.త్వరలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు రాఘవేంద్రకుమార్, ఏడీ, పెన్నేశ్వరి, మార్క్‌ఫెడ్ అధికారిణిత్వరలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరతో కొంటాం. ఈ మేరకు సన్నాహాలు చేస్తున్నాం. పంటలో తేమశాతం ఎక్కువగా ఉన్న రైతులు ఆరబెట్టుకొని తీసుకొస్తే మద్దతు ధర లభిస్తుంది.

# అదరహో విజయవాడ ఉత్సవ్ మైసూరు దసరా తరహాలో విజయవాడ సంస్కృతి ప్రతిబింబం

డ్రోన్ షోలు, వయొలిన్, గ్రామీణ కళారూపాలతో ప్రేక్షకుల్ని మంత్రముగ్ధుల్ని చేసిన ఉత్సవం
- రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు






**విజయవాడ,(మనసులోమాట) సెప్టెంబర్29:** శరన్నవరాత్రుల నేపథ్యంలో విజయవాడలో జరుగుతున్న విజయవాడ ఉత్సవాలు నిజంగా మైసూరు దసరా ఉత్సవాలకు ఏమాత్రం తీసిపోని రీతిలో ఉన్నాయని రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కొనియాడారు. మన తెలుగునేల సంస్కృతి, సంప్రదాయాలు, కళావైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పే వేదికగా విజయవాడ ఉత్సవ్ నిలుస్తోందన్నారు. ఇంద్రకీలాద్రి అమ్మవారి సన్నిధిలో జరుగుతున్న ఈ వేడుకలు రాష్ట్రానికి ఆధ్యాత్మిక%-%సాంస్కృతిక గర్వకారణం" అని అన్నారు. సోమవారం పున్నమిఘాట్‌లో జరిగిన కార్యక్రమాలు ప్రతిభా ప్రదర్శనలకు నిలువెత్తు నిదర్శనమన్నారు. కామాక్షి బృందం చేసిన వయోలిన్ వాయిద్యం, ఉత్తరాంధ్ర కళాకారుల తప్పెట గుళ్ళు ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేశాయన్నారు. చేనేత వస్త్రాలతో మహిళలు చేసిన ప్రత్యేక కళాప్రదర్శన రాష్ట్రంలోని చేనేత వైభవానికి అద్దం పట్టిందన్న పల్లా బెరం పార్కులో జరిగిన డ్రోన్ షో కన్నులపండువగా సాగిందన్నారు. ఇవన్నీ మన సాంస్కృతిక సమృద్ధికి చక్కటి అద్దం పడుతున్నాయని అని ప్రశంసించారు. నాస్తిక పాలనలో వెనుకబడి పోయిన రాష్ట్రం తిరిగి గాడిలో పడుతున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టి, ప్రజా సంకల్పం, దేవి దుర్గమ్మ ఆశీస్సులతో రాష్ట్రం అన్ని రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. మైసూరు చాముండేశ్వరీ అమ్మవారి దసరా ఉత్సవాలను స్ఫూర్తిగా తీసుకొని విజయవాడలో అంతకంటే గొప్పగా రూపుదిద్దుకున్న ఈ ఉత్సవం విజయవాడకి గర్వకారణం అని పల్లా శ్రీనివాసరావు ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలతో కలసి స్టాళ్లను పరిశీలించి, కళాకారుల ప్రదర్శనలను ఆస్వాదించారు. విజయవాడ ఉత్సవ్ రాష్ట్ర సాంస్కృతిక ఐక్యతను చాటిచెప్పే విశిష్ట వేదికగా నిలుస్తుందని ఆయన అభినందించారు



# హస్ర్త కుంకుమార్చన, పడిపూజ

-మాజీ ఎంపీ భరత్ ఆధ్వర్యంలో..
-హాజరైన వైసీపీ మాజీ ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు

**రాజమండ్రి, సెప్టెంబరు 29 (మనసులో మాట):** భవానీ మాలధారణలో ఉన్న మాజీ ఎంపీ, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి స్థానిక వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ లో సహస్ర కుంకుమార్చన, పడిపూజ, భవాని భజన జరిగాయి. భరత్ దంపతులు, కుమార్తెలు అలాగే రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ అధ్యక్షుడు మార్గాని నాగేశ్వరరావు దంపతులు పీటలపై కూర్చుని శాస్త్రోక్తంగా కుంకుమార్చన, పడిపూజ నిర్వహించారు. శ్రీదేవీ నవరాత్రుల సందర్భంగా మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్, వైసీపీ మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు , పుర ప్రముఖులు, వైసిపి



శ్రేణులు, భవానీలు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం వచ్చినవారందరికీ అల్పాహారం అందజేశారు.

# యువత సేవా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

-నేషనల్ క్యాడెట్ కార్ప్ (ఎన్ సీసీ) ప్రత్యేక శిబిరంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్
-సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరంలో ఎన్ సీసీ జాతీయ సమైక్యత ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్న మంత్రి దుర్గేష్

**రాజమండ్రి, సెప్టెంబరు 29 (మనసులో మాట):**ఏపీలో సాంస్కృతిక రాజధానిగా విలసిల్లుతున్న రాజమహేంద్రవరంలో జాతీయ సమైక్యత, సంస్కృతి, సంప్రదాయాల పట్ల యువతలో అవగాహన పెంపొందించేలా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రాజమహేంద్రవరం సమీపంలోని దివాన్ చెరువులో ఉన్న శ్రీ ప్రకాష్ విద్యా నికేతన్ లో నిర్వహిస్తున్న నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్ సీసీ) జాతీయ సమైక్యత ప్రత్యేక శిబిరంలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశంలోని యువతను క్రమశిక్షణ, దేశభక్తి, బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో ఎన్ సీసీ చేస్తున్న కృషిని మంత్రి దుర్గేష్ కొనియాడారు.ఈ సందర్భంగా ఎన్ సీసీ క్యాడెట్ల నుండి గౌరవ వందనం స్వీకరించిన మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా వారితో ఫోటోలు దిగారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను మంత్రి దుర్గేష్ ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ జాతీయ సమైక్యత కోసం చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగం పంచుకోవడం సంతోషంగా



ఉందన్నారు. విభిన్న జాతులు, మతాలు, భాషలు, ఆచార వ్యవహారాలు, జీవన విధానాలు, సంస్కృతులు, సంప్రదాయాల సమ్మేళనం భారతదేశమన్నారు. భిన్నత్వంలో ఏకత్వం మన విధానం అన్నారు. విభిన్న ప్రాంతాల నుండి వచ్చిన విభిన్న వ్యక్తులు కలిసిన చోటు ఈ కార్యక్రమం అన్నారు.విద్యార్థి దశ నుండే జాతీయ సమైక్యతను పెంపొందించుకుని సోదర భావంతో మెలగాలని మంత్రి దుర్గేష్ క్యాడెట్లకు సూచించారు. దేశంలోని అన్ని ప్రాంతాల వారిని, విభిన్న సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాల స్థాయిలో విద్యార్థులకు ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ తదితర దేశ రక్షణకు సంబంధించిన సర్వీస్ లలో శిక్షణ అందజేస్తుండటం గొప్ప అవకాశంగా భావించాలన్నారు. ఇందులో చేరిన ప్రతి ఒక్కరికీ భవిష్యత్తు లో



అద్భుతమైన అవకాశాలు కలుగుతాయన్నారు. ఎన్ సీసీ అద్భుతమైన ఆర్గనైజేషన్ అని కొనియాడారు. ప్రతి స్కూల్, కాలేజీ విద్యార్థి ఎన్ సీసీ ద్వారానే క్రమశిక్షణతో కూడిన కార్యక్రమాలు నేర్చుకుంటారన్నారు. ఎన్ సీసీలో చేరి శిక్షణ పొందే వారికి భవిష్యత్ లో మంచి అవకాశాలు ఇస్తుందన్నారు. ఇక్కడ పొందే శిక్షణా కార్యక్రమాల ద్వారా విభిన్న కోణంలో ఆలోచించగలుగుతామన్నారు.మాతృభూమికి ఏం చేయాలో ఇక్కడ నేర్పిస్తారన్నారు. దేశానికి సేవ చేసే భాగ్యం కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. కార్యక్రమ నిర్వాహకులను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. బాధ్యత గల దేశ పౌరుడిగా తీర్చిదిద్దేందుకు ఎన్ సీసీ ఆర్గనైజేషన్ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో పహల్గాం దాడికి ప్రతీకారంగా నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ అద్భుత విజయం సాధించిందని, తద్వారా వ్యూహాత్మకంగా వ్యవహరించిన భారతదేశం తమ సైనిక సత్తాను ప్రపంచానికి చూపించిందని మంత్రి దుర్గేష్ వివరించారు.

ప్రధాని నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో జాతీయ, ప్రాంతీయ పార్టీలతో కూడిన ఏపీలోని కూటమి ప్రభుత్వం ప్రజోపయోగ కార్యక్రమాలు చేస్తూ ప్రజల జీవన ప్రమాణాలు పెంచుతోందన్నారు. తాము రాజకీయాల్లో ఉన్న వ్యక్తులమని, తాము ప్రజాసేవ చేయగలమన్నారు. తాను పాఠశాల దశలో ఉన్నప్పుడు ఎన్ సీసీలో చేరానని తనకు క్రమశిక్షణ అలవడింది ఇక్కడే అని మంత్రి దుర్గేష్ గుర్తుచేసుకున్నారు.



## త్వరలో సాగునీటి వినియోగదారుల సంఘాల ఏర్పాటు: మంత్రి ఉత్తమ్


**హైదరాబాద్,(మనసులోమాట)సెప్టెంబరు29:** సాగునీటి వినియోగదారుల సంఘాలఅంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపేర్కొన్నారు. సాగునీటి సంఘాలతో చెరువులు, కాలువలు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి(నిర్ణయించారని ఆయన తెలిపారు. స్థానిక సంస్థల తర్వాత సాగునీటి వినియోగదారుల సంఘాల ఏర్పాటు చేసి మొదట చెరువులతో ప్రారంభించి పెద్ద ప్రాజెక్టుల వరకు విస్తరిస్తామని మంత్రి ఉత్తమ్ వ్యాఖ్యానించారు. ప్రతి సంఘానికి నీటిపారుదలశాఖ నుంచి ఒక అధికారి కన్వీనర్ గా ఉంటారని, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్, సభ్యులతో చర్చించాక సంఘాలు ఏర్పాటు చేస్తామన్నారు.నీటి వినియోగదారుల సంఘాలు ఏర్పాటు చేయాలని గతంలో కోదండరెడ్డి కోరారని, ఆల్మట్టి ఎత్తు పెంచాలన్న కర్ణాటక నిర్ణయానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో వాదించాలని మంత్రి చెప్పారు. కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్ర హక్కులపై రాజీపడే ప్రసక్తే లేదని, తుమ్మిడిహట్టి ఆనకట్ట కోసం సవరణలతో డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కేబినెట్ ఆమోదం తర్వాత ఎస్ఎల్బీసీ సొరంగం పనులు చేపడతామని, చిన్న కాళేశ్వరం, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం)పై, దేవాదుల ఆరో ప్యాకేజీ



సవరించిన అంచనాలపై త్వరగా కేబినెట్ పరిశీలనకు చర్యలు తీసకుంటుందని మంత్రి ఉత్తమ్ ధీమ వ్యక్తం చేశారు.

## ప్రజల పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడ్డట్లయ్యింది..

### ఎమ్మెల్యే పాయల్ శంకర్...



**ఆదిలాబాద్ (మనసులోమాట)సెప్టెంబరు 29 :** ఎన్నిక సమయంలో రేషన్ డీలర్ లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. డీలర్ల నిరసన శిబిరానికి హాజరైన ఎమ్మెల్యే వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని రేషన్ డీలర్లు ఎమ్మెల్యేకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఏప్రిల్ నెల నుంచి ఆగస్టు వరకు పెండింగ్ లో ఉన్న రేషన్ డీలర్ల కమిషన్ వెంటనే చెల్లించాలన్నారుతెలంగాణ రాష్ట్రం వస్తే తమ సమస్యలు పరిష్కారం అవుతాయి అనుకున్న డీలర్ల సమస్య గత 10 ఏళ్ళు బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం సైతం మోసగిస్తూనే ఉందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వాని కంటే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన చూస్తే, ప్రస్తుతం తెలంగాణ ప్రజల బ్రతుకులు పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లు అయినదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు వేణుగోపాల్ తో పాటు పలువురు రేషన్ డీలర్లు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఇల్లందు ఏరియాలో ఘనంగా ఫ్యామిలీడే, సద్దుల బతుకమ్మ సంబురాలు..

**హైదరాబాద్,(మనసులోమాట)సెప్టెంబరు29:** సింగరేణి ఇల్లందు ఏరియా ఆధ్వర్యంలో ఫ్యామిలీ డే, సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని బ్లాక్ డైమండ్ స్టేడియం, జెకె కాలనీ నందు బతుకమ్మ సంబురాలను సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇల్లందు ఏరియా జిఎం వి.కృష్ణయ్య, సేవా అధ్యక్షురాలు వి.రమ పాల్గొనారు. తదుపరి వారు జ్యోతి ప్రజ్వలన చేసి గౌరీ పూజ నిర్వాహించి సద్దుల బతుకమ్మ పండుగను సాంప్రదాయబద్దంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణా రాష్ట్రంలో అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగ. బతుకమ్మ పండుగ తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమయిన పండుగ. తెలంగాణ సాంస్కృతిక ప్రతీక. రంగు రంగుల పూలను త్రికోణాకారంలో పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు చరుస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలను పాడతారుబొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపువ్వ బతుకమ్మ, సద్దుల బతుకమ్మ.. ఇలా దేని ప్రత్యేకత దానిదే.. తొమ్మిది రోజుల పాటు కొనసాగుతుంది. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళలు తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, అభయం, తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఈ పండుగ ఎంతో ప్రాచుర్యంలోకి వచ్చిన గత వెయ్యి ఏళ్లుగా బతుకమ్మను ఇక్కడి ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తున్నారు. ఈ బతుకమ్మపాటలు చాలా



వినసొంపుగా ఉంటాయి. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉంది. తెలంగాణ నేలపై బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపుకుంటున్నారు. బతుకమ్మ పండుగను మంచి అహ్లాద వాతావరణంలో జరుపుకోవటానికి మరియు గ్రౌండ్ ఆవరణలో బతుకమ్మలను నిమజ్జనానికి తాత్కాలిక నీటి కొలను ఏర్పాట్లను చేయడమైనదని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు కార్మిక కుటుంబాల మహిళలు తమతో సద్దుల బతుకమ్మలను తీసుకోని వచ్చి ఈ పండుగలో పాల్గొన్నారు. బతుకమ్మలను తిసుకవచ్చిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సొలేషన్ ద్వారా ఎంపికైన వారికి నగదు బహుమతులను ఇవ్వటం జరిగింది. హాజరైన మహిళల ఆధ్వర్యంలో

## పంచాయతీ కార్యదర్శులకు గుడ్ న్యూస్




**హైదరాబాద్,(మనసులోమాట)సెప్టెంబరు29:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్యదర్శులకు నిధులను సోమవారం విడుదల చేసింది. పంచాయతీ కార్యదర్శుల బిల్లుల క్లియరెన్స్ కోసం రూ.104 కోట్ల బిల్లులను విడుదల చేస్తూ పంచాయతీ రాజ్ శాఖత్తర్వులు జారీ చేసింది. ఒకే విడుతలో బిల్లులు విడుదల చేయడం రాష్ట్ర చరిత్రలోనే ఇదే తొలిసారి. దసరా పండుగ ముందు తమ కుటుంబాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆనందం నింపిందని, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క చొరవతోనే నిధులు విడుదలయ్యాయని విలేజ్ సెక్రటరీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి, మంత్రి సీతక్కకి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... గత కొన్ని రోజులుగా గ్రామల్లోని పంచాయతీ కార్యదర్శుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టితో మాట్లాడడంతో వారు వెంటనే స్పందించి ఒకే విడతలో రూ.104 కోట్ల నిధులు విడుదల చేశారని చెప్పారు. ఈ సందర్భం సీతక్క సీఎం, డిప్యూటీ సీఎంలకు కృతజ్ఞతలు తెలపారు. ఈ నిధులను స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ రాకముందే విడుదల చేయడం హర్షించదగిన విషయమన్నారు.

## ఇందిరమ్మ క్యాంటీన్ రూ.5కే టిఫిన్

**హైదరాబాద్,(మనసులోమాట)సెప్టెంబరు29:** ఆకలి బాధలు లేని హైదరాబాద్ లక్ష్యంగా ఇందిరమ్మ క్యాంటీన్లు( ఏర్పాటు చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్పేర్కొన్నారు. హైదరాబాద్ మోతీనగర్ ఎక్స్ రోడ్స్, ఖైరతాబాద్ మింట్ కాంపౌండ్ వద్ద ఇందిరమ్మ క్యాంటీన్ ను మంత్రి పొన్నం, మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి, మేయర్ లు ప్రజలను టిఫిన్స్ వడ్డించారు. అనంతరం మంత్రి పొన్నం, మేయర్, ఎంపీ అనిల్ కుమార్, ఎమ్మెల్యే దానం ఇందిరమ్మ క్యాంటీన్ లో టిఫిన్ చేశారు. ఇవాళ జీహెచ్ఎంసీ పరిధిలో 12 వేర్వేరు ప్రాంతాల్లో ఇందిరమ్మ క్యాంటీన్లు ప్రారంభం అయ్యాయి. ఇందిరమ్మ క్యాంటీన్లలో రూ. 5కే మిల్లెట్ బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం భోజనం అందించనున్నారు.హరే కృష్ణ మూవ్‌మెంట్ ఛారిటబుల్ ఫౌండేషన్ సహకారంతో, ఇందిరమ్మ క్యాంటీన్లు కేవలం రూ.5కే పోషకమైన అల్పాహారం, మధ్యాహ్నం వేడి భోజనాన్ని అందిస్తాయి. రోజువారీ వేతన జీవులు, విద్యార్థులు, డ్రైవర్లు, వలస కార్మికులు, ప్రతిరోజూ సరసమైన ఆహారంపై ఆధారపడే నిరుపేద పౌరులకు గౌరవం, ఉపశమనం అందిస్తాయని మేయర్ పేర్కొన్నారు. ప్రస్తుతం, జీహెచ్ఎంసీ అంతటా




150 ఇందిరమ్మ క్యాంటీన్లు పనిచేస్తున్నాయి. ప్రతిరోజూ 30,000 మందికి పైగా లబ్ధిదారులకు సేవలు అందిస్తున్నాయి. ప్రారంభం నుండి, ఈ కార్యక్రమం 12.3 కోట్లకు పైగా భోజనాలను అందించింది. పేదలకు సరసమైన ఆహారాన్ని నిర్ధారించడానికి జీహెచ్ఎంసీ దాదాపు రూ. 254 కోట్లు ఖర్చు చేసింది. క్యాంటీన్లకు ఆధునిక ఆహార పాత్రలు, సరైన సీటింగ్, ఆర్ఓ వాటర్, హ్యాండ్ వాష్ సౌకర్యాలు, డ్రైనేజీ, విద్యుత్ కనెక్షన్లు అందించబడుతున్నాయి.

## స్థానిక ఎన్నికలపై బీఆర్ఎస్ ఫోకస్

**హైదరాబాద్,(మనసులోమాట)సెప్టెంబరు29:** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు బీఆర్ఎస్( సిద్ధమవుతుంది. గత వారమే అన్ని జిల్లాల నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లకు పూర్తి భాద్యతలిచ్చారు. బీఆర్ఎస్ అధిష్ఠానం అభ్యర్థులను ఫైనల్ చేసే బాధ్యత ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జ్‌లకు ఇచ్చింది. స్థానిక సమస్యలను లక్ష్యంగా చేసుకుని ప్రచారం చేయాలని సూచించింది. రైతుల సమస్యలు, యూరియా ఇబ్బందులను హైలెట్ చేయాలని పార్టీ అధినేత కేసీఆర్బీఆర్ఎస్ నాయకులకు దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో హామీలు ఇచ్చి, కాంగ్రెస్ నెరవేర్చని హామీలపై బాకీ కార్డులను ఇంటింటికీ చేర్చేందుకు పార్టీ నేతలు ప్లాన్ చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేసేందుకు బీఆర్ఎస్ ప్రత్యేక టీంలను ఏర్పాటు చేస్తున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.ాగా, రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం రాష్ట్రంలోని 33 జిల్లాల్లోని 565 మండలాల్లో స్థానిక సంస్థలకు ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ. రాణి కుముదిని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... మొదట ఎంపీటీసీఎం, జెడ్పీటీసీలకు ఎన్నికలు నిర్వహించి, తరువాత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని వెల్లడించారు. అక్టోబర్ 9 నుండి ఐదు దశల్లో మొత్తం



ఎన్నికల ప్రక్రియ జరుగుతుంది. మొదటి దశ ఎన్నికలు అక్టోబర్ 23న, రెండవ దశ ఎన్నికలు అక్టోబర్ 27న జరుగుతాయి. గ్రామ పంచాయతీలకు మొదటి దశ ఎన్నికలు అక్టోబర్ 31న, రెండవ దశ నవంబర్ 4న, మూడవ దశ నవంబర్ 8న జరుగుతాయి. గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తయిన తర్వాత, అదే రోజున లెక్కింపు జరుగుతుంది. ఎంపీటీసీలు, జెడ్పీటీసీల ఓట్ల లెక్కింపు నవంబర్ 11న జరుగుతుందని రాణి కుముదిని పేర్కొన్నారు.

## జేబీఎస్‌లో ప్రయాణికుల రద్దీ



**హైదరాబాద్,(మనసులోమాట)సెప్టెంబరు29:** హైదరాబాదీలు పల్లెబాట పట్టారు. స్వగ్రామాలకు వెళ్లేందుకు ప్రయాణికులు బస్సుల కోసం పడిగాపులు కాస్తున్నారు. దీంతో జేబీఎస్ బస్టాండులో ప్రయాణికుల రద్దీ నెలకొంది. బతుకమ్మ, దసరా పండగకు ప్రజలు సొంతూళ్లకు వెళు_న్నారు. కుటంబ సమేతంగా నగరం నుంచి సొంతూళ్లకు పయనం అవుతున్నారు. ప్రయాణిలకు రద్దీ దృష్ట్యా టీజీఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలకు వెళ్లేందుకు ప్రజలు జేబీఎస్ కు క్యూ కడుతున్నారుఅటు మూసీ నదికి భారీ వరద నేపథ్యంలో ఎంబీజీఎస్ ప్రాంగణంలోకి వరద నీరు చేరింది. దీంతో ఎంజీబీఎస్ బస్ స్టేషన నుంచి బస్సుల రాకపోకలను టీజీఎస్ఆర్టీసీ తాత్కాలికంగా నిలిపివేసిన విషయం తెలిసిందే. బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా 7,754 స్పెషల్ బస్సులు ఏర్పాటు చేసినట్లు టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ పేర్కొన్నారు. ప్రత్యేక పండుగల సందర్భంగా టికెట్ రేట్లను సవరించుకోవచ్చు. ఇందుకోసం 2003 లోనే అప్పటి ప్రభుత్వం జీవో 16 తెచ్చిందన్నారు. ఆ జీవో ప్రకారమే ఇప్పుడు కూడా టికెట్ రేట్లను సవరించామని, స్పెషల్ బస్సుల్లో మహాలక్ష్మి పథకం యధావిధిగా కొనసాగుతుందని ఆర్టీసీ స్పష్టం చేసింది. టికెట్ రేట్లపై ఎలాంటి అపోహలను నమ్మొద్దు సజ్జనార్ తెలిపారు.

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై కాసేపట్లో విచారణ

**హైదరాబాద్,(మనసులోమాట)సెప్టెంబరు29:** ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితినుండి అధికార కాంగ్రెస్ పార్టీకి ఫిరాయించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎన్నికైన శాసనసభ్యులపై అనర్హత పిటిషన్లకు సంబంధించి తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సోమవారం కీలకమైన విచారణను ప్రారంభించనున్నారు. రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన టి. ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య (చేవెళ్ల), గూడెం మహిపాల్ రెడ్డి (పటాన్చేరు), బండ్ల కృష్ణమోహన్ రెడ్డి (గద్వాల్)లతో ప్రారంభించి, విచారణల మొదటి రోజు నలుగురు ఎమ్మెల్యేలకు స్పీకర్ ఒక్కొక్క గంట సమయం కేటాయించారు. కాంగ్రెస్‌కు విధేయత చూపారనే ఆరోపణలతో కొంతమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై విచారణ జరగనున్న దృష్ట్యా, సోమవారం నుండి అక్టోబర్ 6 వరకు ఒక వారం పాటు రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో ఎన్నికైన ప్రతినిధులు, ఇతరుల కదలికలపై ఆంక్షలు అమలులో ఉంటాయి. అసెంబ్లీ ఆవరణలోకి ప్రవేశించడానికి, మీడియా సమావేశాలు, ఫోన్లపై ప్రభుత్వం నిషేధం విధించింది. పిటిషన్ దాఖలు చేసిన ఎమ్మెల్యేలను ప్రతివాదుల లాయర్లు క్రాస్ ఎగ్జామినేషన్ చేయనున్నారు.ఈ కేసును రాజ్యాంగంలోని పదవ షెడ్యూల్ ప్రకారం, పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టానికి కీలకమైన పరీక్షగా చూస్తున్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వాన్ని వదులుకున్నారని బీఆర్ఎస్ ఆరోపించింది, ఇది చట్టాన్ని స్పష్టంగా ఉ



ల్లంఘించడమేనని, వారిపై అనర్హత వేటు వేయాలని వారు వాదిస్తున్నారు. 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడం వల్ల అధికార పార్టీ బలం, ఇమేజ్ దెబ్బతింటాయి. రాజకీయంగా ఉప ఎన్నికలు వచ్చే అవకాశం ఉంది. అలాంటి పరిణామం బీఆర్ఎస్ కోల్పోయిన స్థానాన్ని తిరిగి పొందే అవకాశాన్ని కల్పిస్తుంది. దీంతో కాంగ్రెస్ ఇబ్బందుల్లో పడే అవకాశం ఉంది. స్పీకర్ చర్య తీసుకున్న సుప్రీంకోర్టు నుండి ప్రత్యక్ష ఒత్తిడి మేరకు, విచారణలో జాప్యాన్ని తీవ్రంగా విమర్శించింది. అక్టోబర్ 31తో ముగిసే మూడు నెలల వ్యవధిలోపు అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలని కోర్టు స్పీకర్‌ను ఆదేశించిన విషయం తెలిసిందే.

## సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్, హరీశ్

**హైదరాబాద్,(మనసులోమాట)సెప్టెంబరు29:** సద్దుల బతుకమ్మసందర్భంగా ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు శుభాకాంక్షలు తెలిపారు. ఇది తెలంగాణ సాంస్కృతిక గుర్తింపును సూచించే పండుగ అని కేటీఆర్ అన్నారు. బతుకమ్మ భక్తి పండుగని, పువ్వులు, ప్రకృతి గౌరమ్మను పూజిస్తారు. "రంగురంగుల పువ్వులు... ఆడపడుచుల ఆటపాటలు... ప్రకృతిని ఆరాధించే వేడుకలు! తెలంగాణ సాంస్కృతిక వారసత్వం, అస్తిత్వ ప్రతీక బతుకమ్మ పండుగ సందర్భంగా... ప్రపంచ వ్యాప్తంగా పండుగ జరుపుకుంటున్న ప్రతీ ఒక్కరికి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు." అంటూ కేటీఆర్ ఎక్స్ లో



పేర్కొన్నారు. ఈ పండుగ ప్రతి ఇంటికి శ్రేయస్సును తీసుకురావాలని ఆశిస్తూ, తెలంగాణ ప్రజలందరి జీవితాల్లో ఆనందం, విజయం కోసం కేటీఆర్ ప్రార్థించారు. మాజీ మంత్రి, సీనియర్ ఎమ్మెల్యే టి. హరీష్ రావు కూడా బతుకమ్మను తెలంగాణ ఆత్మ, గర్వంగా అభివర్ణిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. పూల పండుగను జీవిత గీతంగా, మహిళల ఆత్మగౌరవ వేడుకగా అభివర్ణిస్తూ, రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# వేడెక్కిన స్థానిక రాజకీయం

**జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాల రిజర్వేషన్ల ఖరారు**
**స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్న నాయకులు**
**రిజర్వేషన్ల ఖరారుతో మారనున్న సమీకరణాలు**
**గెలుపోటములపై అంచనాలు వేస్తున్న రాజకీయ పార్టీలు**



**కుమ్రం భీం ఆసిఫాబాద్, (మనసులోమాట)సెప్టెంబరు29:** ఎంతోకాలంగా స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఎదురుచూస్తున్న ఆశావాహుల కు రిజర్వేషన్ల స్థానాలు ఖరారు చేయడంతో ఉత్కంఠకు తెరపడింది.జిల్లాలో 15 మండలాల్లో జడ్పిటిసి ఎపీపి స్థానాలకు సంబంధించి ఎన్నికల అధికారులు రిజర్వేషన్లను ఖరారు చేశారు. రిజర్వేషన్ల ప్రకటనతో ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నాయకుల అంచనాలు కొన్నిచోట్ల తారుమారు కావడం తో గందరగోళంగా మారిఎంతోకాలంగా ప్రాతినిథ్యం వహిస్తున్న చోట్ల రిజర్వేషన్ మారడంతో నాయకులు తలలు పట్టుకుంటున్నారు.ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించేం దుకు వేగవంతంగా ముందుకు సాగడంతో పలు రాజకీయ పార్టీలు సైతం బలమైన నాయకుల వేటలో పడ్డాయి. శనివారం రిజర్వేషన్లను ఖరారు చేయడంతో ప్రధాన పార్టీల అధినాయకులు అభ్యర్థుల జాబితాను సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యాంస్థానిక సంస్థల ఎన్నికల్లో ఎట్లాగైనా గెలవాలని అధికార పార్టీ నాయకులు ఓవైపు వ్యూహం చేస్తుండగా బిఆర్ఎస్ పార్టీ జెండాను స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎగర వెయ్యాలని ఆ పార్టీ నాయకులు వ్యూహరచన చేస్తుండగా బిజెపి పార్టీ ముఖ్య నాయకులు సైతం ఎన్నికల్లో కాషాయం సత్తా చూపాలని చూస్తున్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ప్రధాన పార్టీ లు బలమైన అభ్యర్థులను నిలబెట్టి తమ సత్తాను చాటాలని ప్రణాళికలు వేస్తున్నారుదాదాపు రెండు సంవత్సరాలుగా స్థానిక సం స్థల ప్రాతినిథ్యం లేకపోవడంతో గ్రామాలలో అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలు క్షేత్రసా-ృయిలోకి వెళ్లడం జాప్యం జరుగుతూ వచ్చింది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా స్థానిక సంస్థల్లో గెలుపొంది ప్రభుత్వానికి మరింత ఉత్తేజాన్ని నింపేందుకు ఆ పార్టీ అధిష్టానం ముందుకు వెళు తుంది.స్థానికంలోనూ త్రిముఖ పోటీ..రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ జిల్లాలో మాత్రం ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు లేకపోవడంతో స్థానిక సంస్థల లోనైనా కాంగ్రెస్ ప్రాతినిథ్యం ఉండాలని ఆ పార్టీ అధిష్టానం సీరియస్‌గా ముందు కు వెళుతుంది. జిల్లాలోని ఆసిఫాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే కోవలక్ష్మి ప్రాతినిథ్యం వహిస్తుండగా సిర్పూర్ నియోజకవర్గంలో పాల్వాయి హరీష్ బాబు ప్రాతిని థ్యం వహిస్తున్నారు.బిఆర్ఎస్ బిజెపి ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో వారి అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆ పార్టీల ఎమ్మెల్యేలు ముందు కు వెళుతున్నారు.రిజర్వేషన్లు ఖరారు కావడంతో జిల్లా వ్యాప్తంగా రాజకీయ వేడి మొదలైంది.జెడ్పీ బీసీ జనరల్..జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని బీసీ జనరల్ కు కేటాయించారు. నూతన జిల్లాలు ఏర్పా టు అయిన తర్వాత మొదటిసారి జిల్లా పరిషత్ చైర్మన్ ఎస్టీ కి కేటాయించగా రెండవసారి చైర్మన్ ను బీసీ జనరల్ కు కేటాయించారు. జిల్లా పరిషత్ చైర్మన్ బీసీ జనరల్‌కు కేటాయించడంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న 15 జడ్పి టిసి స్థానాలలో అత్యధిక స్థానాలను గెలిపించుకొని జడ్పీ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయా లని అధికార పార్టీ నాయకులు యోచిస్తున్నా రుమొదటిసారి జరిగిన జడ్పీ చైర్మన్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రస్తుత ఎమ్మె ల్యే కోవ లక్ష్మి మొట్టమొదటి జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. రెండవసారి కూడా జడ్పీ చైర్మన్ కైవసం చేసుకోవాలని ఆ పార్టీ అధిష్టానం పావులు కదుపుతుందిఎంపీపీ రిజర్వేషన్.లింగాపూర్, సిర్పూర్ యూ, ఆసిఫాబాద్, (ఎస్టీ మహిళ), జైనూర్, బెజ్జూర్, వాంకిడి (ఎస్టీ జనరల్), పెంచికల్ పెట్ (ఎస్సీ మహిళా), దహేగాం(ఎస్సీ జనరల్), చింతలమనేపల్లి, కాగజ్‌నగర్,(బీసీ మహిళ),సిర్పూర్ టీ,రెబ్బెన, కౌటల,(బీసీ జనరల్),తిర్యాణి(జనరల్), కెరమెరి (మహిళ జనరల్జడ్పీటీసీ రిజర్వేషన్లు...ఆసిఫాబాద్, బెజ్జూర్, చింతలమనే పల్లి(ఎస్టీ జనరల్) ,వాంకిడి,దహెగాం (ఎస్టీ మహిళ), సిర్పూర్ యూ(జనరల్),పెంచికల్ పెట్ (ఎస్సీ మహిళా), సిర్పూర్ టీ (ఎస్సీ జనరల్),రె బ్బెన, తిర్యాణి, కాగజ్‌నగర్ (బీసీ మహిళ), జైనూర్, కెరమెరి (బీసీ జనరల్),లింగాపూర్ (జనరల్ మహిళ)కు కేటాయించారు.

## అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబురాలు

**పటాన్ చెరు,(మనసులోమాట)సెప్టెంబరు29:** సద్దుల బతుకమ్మ సంబరాలు పటాన్ చెరులో అంబరాన్ని అంటాయి. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పటాన్ చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై సోమవారం సా యంత్రం ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ సంబరాల్లో వేలాదిమంది మహిళలు తమ బతుకమ్మలతో హాజరయ్యారు. ప్రముఖ జానపద, సంగీత గాయకుల ఆధ్వర్యం లోని బృంద సభ్యులు ఆలపించిన బతుకమ్మ గీతాలకు అనుగుణంగా మహిళలు బతుకమ్మ ఆడాంబిత్తిరి సత్తి హాస్యం అందరినీ అలరించింది. సాయంత్రం ప్రారంభమైన సంబరాలు రాత్రి 11 గంటల వరకు నిర్విరామంగా కొనసాగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో ప్రకృతిని ప్రేమి స్తూ పూలను పూజించే అరుదైన పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. అనంతరం ఉత్తమ బతుకమ్మలకు నగదు బహుమతులు అందజేశారప్రథమ బహు-మతి రూ.20 వేలు, ద్వితీయ బహుమతి రూ.15 వేలు, తృతీయ బహు-మతి రూ.10 వేలను విజేతలకు అందించారు. 10 మంది మహిళలకు పట్టు చీరలు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, కుమార్తె, కోడలు, మనుమరాళు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి అందరినీ ఉత్సాహపరిచారు. పటాన్ చెరు డీఎస్పీ ప్రభాకర్ ఆధ్వర్యంలో సిఐలు వినాయక రెడ్డి, లాలూ నాయక్ లు బందోబస్తును ఏర్పాటు చేశారుసద్దుల బతుకమ్మ అలంకరించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడి: శివంపేట మండలంలో వివిధ గ్రామాలలో సోమవారం ఘనంగా బతుకమ్మ వే డుకలు జరిగాయి. అందులో భాగంగా శివంపేట గ్రా మంలో సాంప్రదాయాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పం డుగను భక్తి భావంతో జరుపుకుంటూ, మహిళల ఐక్యతను ప్రతిబింబించే ఈ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని ఆడపడుచులు అన్నారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి శివ్వంపేట మండలంలోని స్వగ్రామమైన గోమారంలో బతుకమ్మను అలంకరించారుప్రతీ సంవత్సరంలాగే బతుకమ్మ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే తన కుటుంబ సభ్యులందరితో కలిసి తీరొక్క పువ్వులతో బతుకమ్మను అలంకరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను భక్తి భావంతో జరుపుకుంటూ, మహిళల ఐక్యతను ప్రతిబింబించే ఈ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉంటుందని అన్నారు. బతుకమ్మ పండుగ ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు. నియోజకవర్గ,మండల నాయకులు గ్రామస్తులు తదితరులు

శాస్త్రీయమైనది బతుకమ్మ పండుగ దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సిద్దిపేట జిల్లా కొండపాక మండలం మర్పడ్గ గ్రామంలోని శ్రీ విజయ దుర్గా సమేత శ్రీ సంతాన మల్లి ఖార్జున దేవాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సిద్దిపేట నియోజకవర్గంలోని పలు గ్రామాలలో ఏర్పాటుచేసిన దుర్గామాతలను దర్శించుకుని పూజలు చేశారు. సాయంత్రం జరిగిన బతుకమ్మ సంబరాలలో ఆయన సతీమణి శ్రీనీతతో కలిసి పాల్గొన్నారుఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతు బతుకమ్మ పండుగ ప్రపంచంలోనే తెలంగాణకు ప్రత్యేక స్థానాన్ని కైవసం చేస్తుందన్నారు. ప్రపంచంలో పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణలోనే ఉందన్నారు. తెలంగాణ ఉద్యమ ప్రస్థానంతో, తెలంగాణ రాష్ట్ర సాధనతో తెలంగాణ పండుగలు విశ్వవిఖ్యాతమయ్యాయనీ చెపా-ృరు. తెలంగాణ వాళ్ళు ఏ దేశంలో ఉన్నా, ఎక్కడున్నా చాలా గొప్పగా జరుపుకుంటున్నారనీ తెలిపారు. బతుకమ్మ పండగ శాస్త్రీయమైనదని అందుకే ప్రపంచ స్థాయి గుర్తింపు లభించిందన్నారు. సంగారెడ్డిలోని బాలసదనంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆడపిల్లలకు బతుకమ్మ సంబరాలు చేయడం జరిగింది. ఈ బతకమ్మ సంబరాలలో భాగంగా జిల్లా మహిళా సంక్షేమ అధికారిని లలిత కుమారి, డీసీపీవో రత్నం, సూపరింటెండెంట్ విజయకుమారి, రజిత, సీనియర్ అసిస్టెంట్ సంజీవ్, హేమంత్, ఎఫ్ఆర్ఓ సతీష్, సిబ్బంది పాల్గొనగా. పిల్లలందరూ కూడా ఆటపాటలతో నృత్యం చేశారనార్సింగి మండల వ్యాప్తంగా బతుకమ్మ పండుగ సంబరాలు ఆకట్టుకున్నాయి, ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మ తో ముగిసాయి. దసరా నవరాత్రులను పురస్కరించుకుని జరిగే తొమ్మిది రోజుల బతుకమ్మ ఉత్స వాలు సోమవారం సద్దుల బతుకమ్మ తో ముగియగా, మండల వ్యాప్తంగా బతుకమ్మ ఉత్సవాలు ఆయా గ్రామాలలో ఘనంగా నిర్వహించారనార్సింగి పట్టణ కేంద్రం లో నిర్వహించిన కార్యక్రమంలో ఆనవాయితీ ప్రకారం బతుకమ్మలను, డప్పు చప్పుళ్ళతో బతుకమ్మలను ఎదుర్కోలు పలుకుతూ ఇళ్ల నుండి తెచ్చి, అంగడి ప్రధాన వీధి లోని మధ్య రంగం వద్ద ఉంచారు. బతుకమ్మ పాటలు డీజే లో మోగుతుండగా మహిళలు భక్తితో మైమరచిపోయి బతుకమ్మ ఆడాంఅనంతరం మహిళలు కమిటీ సభ్యుడు అంచనూరి రాజేష్ వేడుకలను వీక్షించారు. మండల కేంద్రమైన మునిపల్లితో పాటు ఆయా గ్రామాల్లో బతుకమ్మ పండుగ వేడుకలు సోమవారం నాడు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా రెండు రోజుల నుంచి గునుగు పువ్వుతో పాటు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి రంగురంగులతో మహిళలు తయారు చేశారు.

## దాడి కేసులో బిఆర్ఎస్ నేత అరెస్ట్



**కాటారం (మనసులోమాట)సెప్టెంబరు29:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జోడు శ్రీనివాస్ ను గత సంవత్సరం ఒక వ్యక్తిపై దాడి చేసిన ఘటనలో ప్రధాన నిందితుడిగా పేర్కొంటూ పోలీసులు అరెస్టు చేశారు. గతేడాది కాటారం గ్రామంలో ఒక రిసెప్షన్ కార్యక్రమంలో మరుగొని స్వామి అనే వ్యక్తిపై కాటారానికి చెందిన జోడు శ్రీనివాస్, కొండపర్తి రమేష్ అనే వ్యక్తులు ఇద్దరు కలిసి దాడి చేసిన ఘటనలో శ్రీనివాస్ ను అరెస్టు చేసినట్లు కాటారం పోలీసులు తెలిపారు. మరుగొని స్వామిని నానా విధాలుగా దుర్భాషలాడి, ఇష్టం వచ్చినట్లు కొట్టి, పక్కనే ఉన్న బండరాయితో తలపై కొట్టి చంపే ప్రయ-ృత్నం చేయగా అక్కడ ఉన్న కొంతమంది ఆపే ప్రయత్నం చేశారుకాగా ఈ ఘటనలో జోడు శ్రీనివాస్, కొండపర్తి రమేష్ లు తప్పించుకుని పారిపోయారని పోలీసులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా సోమవారం జుడిషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని పోలీసులు తెలిపారు. ప్రధాన నిందితుడు జోడు శ్రీనివాస్ పై గతంలో కూడా పలు కేసులు ఉన్నాయని పోలీసులు పేర్కొన్నారు. కొంత మంది వ్యక్తులు అక్రమ అరె-స్టుగా చిత్రీకరించడం సరైనది కాదని పోలీసులు పేర్కొన్నారు.

## వ్యాపార కేంద్రాలతో ఉపాధి పొందాలి



**రేగొండ (మనసులోమాట)సెప్టెంబరు29:** వ్యాపార కేంద్రాలతో ప్రజలకు సేవ చేస్తూనే ఉపాధి పొందవచ్చని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటైన మైసూర్ బేకరి, స్వీట్ షాపును సోమవారం ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. వినియోగదారులకు నాణ్యమైన బేకరి స్వీట్స్, తిను బండారాలు అందజేయాలని అన్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మైసూర్ బేకరి, స్వీట్స్ షాప్ య-ృజమానులకు అభినందనలు తెలిపి అనంతరం బేకరి యజమాని మునిస్వామిని శాలువతో సన్మానించి మండల ప్రజలకు, నాణ్యమైన

మైసూరు బేకరీ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే..

స్వీట్స్ అందించాలని కోరారు. వ్యాపారం దినదినాభివృద్ధి జరగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఆర్ చైర్మన్ రాష్ట్ర నాయకులు నాయినేని సంపత్ రావు, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, భూపాలపల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు మోడెమ్ ఉమేష్ గౌడ్, మేకల బిక్షపతి, గంగుల రమణారెడ్డి,మాజీ ఎంపిటిసి సుమలత బిక్షపతి పట్టెం శంకర్, రేగొండ మండల మహిళా మండలి అధ్యక్షురాలు బూర్గుల ప్రమోద రాణి ,కాంగ్రెస్ పార్టీ రేగొండ టౌన్ అధ్యక్షుడు ఏనుగు రవీందర్ రెడ్డి, లింగాల గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆకుల మల్లయ్య, బుగులోని జాతర మాజీ చైర్మన్ రొంటాల వెంకటస్వామి, తిరుమలగిరి గ్రామ కమిటీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్,రూపురెడ్డి పల్లె మాజీ సర్పంచ్ బండారి కవిత దేవేందర్, జగ్గయ్యపేట సర్పంచ్ పాత పెల్లి సంతోష్,మండల సీనియర్ నాయకుడు మటికే సంతోష్,ఉమ్మడి మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు పొనుగోటి వీర బ్రహ్మం,గోరి కొత్తపల్లి మాజీ సర్పంచ్ సూదనబోయిన ఓం ప్రకాష్,సత్తన్న యువసేన అధ్యక్షులు మోట్టే కిరణ్ పటేల్, సత్తన్న యువసేన నాయకులు సామల సురేందర్ రెడ్డి,మైసూర్ బేకరి నిర్వాహకులు ముకేష్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కమిషన్ బకాయిలు వెంటనే చెల్లించాలి



**కుమ్రం భీం ఆసిఫాబాద్, (మనసులోమాట)సెప్టెంబరు29:** ంషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రేగుంట కేశవ్ రావ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట సోమవారం రేషన్ డీలర్లు నిరసన చేపట్టారు. రేషన్ డీలర్ల జిల్లా అధ్యక్షుడు రేగుంట కేశవ్ రావ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల జీవితాలతో ఆడుకుంటున్నాయన్నారమేము ప్రజలకు ప్రభుత్వాల మధ్య వారధిగా పనిచేస్తున్నా, ఇచ్చే కమిషన్తో కుటుంబాలను పోషించలేకపోతున్నమని , ఇప్పటికే 6 నెలల కమిషన్ బకాయిలు ఉన్నా చెల్లించకపోవడం తో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.బతుకమ్మ, దసరా, దీపావళి వంటి పెద్ద పండగలకు కనీ సం కుటుంబాలకు బట్టలు కొనడానికైనా డబ్బులేక ఇబ్బందులు పడుతున్నామన్నాంఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రేషన్ డీలర్లకు రూ.5000 గౌరవ వేతనం ఇస్తామ ని హామీ ఇచ్చినా ఇప్పటిదాకా అమలు చేయలేదని ఆరోపించారు. కింటాల బియ్యానికి రూ.300 కమిషన్ ఇస్తామని చెప్పినా అమ లు కాలేదన్నారు. రేషన్ డీలర్లకు హెల్త్ కార్డు లు, రూ.25 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ వర్తించించాలని,ఎమ్మెల్సీ పాయింట్ వద్ద తూకంలో తక్కువ రాకుండా వెబ్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలని, హమాలీ చార్జీలు ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశా-ృరు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేరు శేషగిరిరావు, ఉపాధ్యక్షుడు పైడి పురుషోత్తం, కోశాధికారి జాడే ఆత్మరావు ,జిల్లాలోని డీల ర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జల ఉద్యమం తప్పదా?

**ఆల్మట్టి ఎత్తు పెంపు.... తెలంగాణకు పెను ప్రమాదం?**
**- ఆల్మట్టి ఎత్తు పెంచితే సాగుతో పాటు తాగునీటికి ఇబ్బందులే**
**- పాలమూరు జిల్లాలో భారీ సామర్థ్యంతో రిజర్వాయర్లు నిర్మించలేమా?**
**- ఎత్తు పెంచితే పాలమూరు జిల్లా ఎడారి గా మారే ప్రమాదం?**



**గద్వాల, (మనసులోమాట)సెప్టెంబరు29:** కర్ణాటక ప్రభు త్వం ఆల్మట్టి డ్యామ్ ఎత్తును 519. 60 నుం చి 524.26 మీటర్లకు పెంచేందుకు చకచకా అడుగులు వేస్తుంది దీనికోసం గాను భూసేకరణ నిమిత్తం 70 వేల కోట్లు కేటాయించిన ట్లు సమాచారం. దీనిపై తెలంగాణలో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతుంది డ్యామ్ ఎత్తు పెంపుతో కృష్ణాజిల్లా లభ్యత తగ్గిపోయి పా లమూరు రంగారెడ్డి నల్గొండ వంటి తెలంగాణ దక్షిణ జిల్లాలు ఎడారి గా మారే ప్రమా దం ఉందని నీటిపారుదల నిపుణులు హెచ్చరిస్తున్నారుఇదే విషయంపై గద్వాల ఎమ్మె ల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచినట్లయితే కృష్ణా నది పరివాహక ప్రాంతాలైన వనపర్తి గద్వా ల జిల్లాలో మనుగడకి కష్ట సాధ్యమవుతుందని దీనిపైన ప్రభుత్వం ఆలోచన చేయాలని సూచించడం జరిగింది. జూరాల పూర్తి సా మర్థ్యం 11 టీఎంసీలు కాగా దాని కింద ఉన్నటువంటి ఎత్తిపోతల పథకాల రిజర్వాయర్లు నీటిని నింపుకునే సామర్థ్యం తక్కువగా ఉ న్నది ఈ మధ్యకాలంలో జీవో 34 ద్వార రేలంపాడు, గట్టు ఎత్తిపోతల పథకం రిజర్వాయర్ సామర్థ్యం పెంచుకోవడానికి జీవోను ఇష్యూ చేయడం జరిగినప్పటికీ ఇప్పటిదాకా ఆర్థిక శాఖ క్లియరెన్స్ ఇవ్వలేకపోవడం పలు అనుమానాల కు తావు తీస్తోంది. రేలంపాడు రిజర్వాయర్ ని 15 టీఎంసీల కు గట్టు రిజర్వాయర్ని నాలుగు లేదా ఐదు టీఎంసీలకు నింపే విధం గా సూచనలు చేసినప్పటికీ ఇప్పటిదాకా ప్రభుత్వం నుంచి ఎటువంటి నిర్ణయం రాలే దు.కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచినట్లయితే ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాది ఎకరాలపై ప్రభావం పడనుండగా భూగర్భ జలాలు కూడా ఇంకిపోయే ప్రమాదం సైతం ఉంది. గతంలో కూడా కృష్ణా నదిపై కర్ణాటక రాష్ట్రంలో నిర్మించిన ఆల్మట్టి ప్రాజె క్టు ఎత్తు పెంపులకు వ్యతిరేకంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే ఆందోళన జరిగాయి దీనిపై సుప్రీంకోర్టులో వాదన నడుస్తున్నా యి. ఇదిలా ఉండగా కర్ణాటక ప్రభుత్వం ఈ మధ్యకాలంలో మంత్రివర్గ సమావేశంలో ఆల్మట్టి డ్యాం ఎత్తును 519 60 మీటర్ల నుండి524.26మీటర్ల ఎత్తు పెంచేలా తీర్మానం చేసినట్లు సమాచారం. దీనికి గానీ భూసేకరణలో బాగంగా నిర్వాసితులకు పరిహారం చెల్లించేందుకు రూ 70వేల కోట్ల మంజూరు కు కర్ణాటక ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు సమాచారం. ఈ విధంగా ఎత్తు పెంచడం వలన మరో జల ఉద్యమం తప్పదని ఇక్కడి రైతులు అంటున్నారు. అన్ని రాజకీయ పార్టీ లు ఏకతాటి పైకి వచ్చి దీనిపై న గళం విప్పాలని లేకపోతే రై తుల మనుగడకే కష్టసాధ్యం అ య్యే ప్రమాదం పొంచి ఉంది.


భారీ సామర్థ్యంతో రిజర్వాయర్లు నిర్మించలేమా

పత్యేక వానాకాలం సీజన్లో వర్షాలు స మృద్ధిగా పడినప్పటికీ ఆల్మట్టి నారాయణపూర్ నుంచి వచ్చే నీటినీ జూరాల ప్రాజెక్టు ద్వారా నీరు దిగకు వృధాగా వెళుతున్నది త ప్ప దాన్ని ఒడిసి పట్టుకోవడంలో ఎటువం టి ప్రయత్నం చేయడం లేదు. ఈ వర్షాకా లం సీజన్లో ఎగువ నుండి ఇప్పటికే 1159. 72 టీఎంసీల నీటిని దిగువకు విడుదల చేశా రు.ఇక్కడ ఉన్న రిజర్వాయర్ల అయినా నెట్టెంపాడు ఎత్తిపోతల పథకానికి కేవలం 5 టీఎం సీలు బీమా 1,2 ద్వారా 7 టీఎంసీలు, కోయి ల్ సాగర్ 2 టీఎంసీలు, జూరాల కుడి ఎడమల కాల్వల ద్వారా 7.5 టీఎంసీలు అదేవి ధంగా ఆర్డీఎస్ లింక్ కెనాల్ ద్వారా 0.5టీఎంసీ నీటిని మాత్రమే వాడుకుంటున్నాం. ఇన్ని లక్షల క్యూసెక్కుల నీరు వృధాగా దిగువకు వదులుతూ సముద్రం పాలవుతు న్నాయి. అలాకాకుండా ఇక్కడనే ఈ నీటిని మళ్లించుకోవడానికి భారీ ఎత్తున ఇప్పుడు ఉ న్న రిజర్వాయర్ల సామర్థ్యం పెంచినట్లయితే ఎక్కువ నీటిని ఒడిసి పట్టుకునే అవకాశం ఉంది. ఉమ్మడి జిల్లా వ్యక్తి ముఖ్యమంత్రి కా వడం ఆయన దీనిపైన ప్రత్యేక దృష్టి పెట్టి రిజర్వాయర్లు సామర్థ్యం పెంచడం గాని కొ త్తగా రిజర్వాయర్లు నిర్మించినట్లయితే భూగ ర్భ జలాలు పెరిగి సుభిక్షంగా ఉంటారు.

జీవోలు జీరో రూపంలోనే ఉన్నాయి..

ఆల్మట్టి ఎత్తు పెం చడంపై జీవో నెంబ ర్ 34 ద్వారా ర్యా లంపాడు గట్టు రిజర్వాయర్ల సామర్థ్యం పెంచుకోవడానికి జీవోని ఇష్యూ చేయడం జరిగింది కానీ ఈ జీవోలు జీరో రూపంలోనే ఉన్నాయని ఇప్పటిదాకా వీటికి ఆర్థిక శాఖ క్లి యరెన్స్ ఇవ్వలేదు. గతం లోకూడా గు డ్డెం దొడ్డి రిజర్వాయర్ సామర్థ్యం 15 టీ ఎంసీలకు పెంచాలని ప్రభుత్వం జీవో జారీ చేసినప్పటికీ జీవోలు జీరోలుగా మిగిలిపోయాయి. గత ప్రభుత్వం దక్షిణ తెలంగాణపై సవితి ప్రేమ చూపించింది.. ఉమ్మడి జిల్లా వ్యక్తి ముఖ్యమంత్రి కావ డం ఆయన దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి కర్ణాటక ప్రభుత్వ పన్నాగాన్ని తిప్పి కొ ట్టాలని దాంతోపాటు రిజర్వాయర్ ని ర్మాణం చేపట్టాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాం. ఎత్తు పెంపు జరిగితే ఇక్కడి రైతులు జీవన ఉనికి ప్రశ్నార్థకమవుతుందని మరోఉ ద్యమంతప్పదు.

# యూట్యూబ్ ప్రీమియం లైట్




భారత్‌కూ యూట్యూబ్ ప్రీమియం లైట్.. నెలకు రూ.89కే గూగుల్‌కు చెందిన వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్.. ప్రీమియం లైట్ సబ్‌స్క్రిప్షన్‌ను భారత్‌లో అందుబాటులోకి తీసుకొచ్చింది. యూట్యూబ్ ప్రీమియం ఎక్కువ ధర అని భావించే వారికోసం అందుబాటు ధరలో ఈ ప్లాన్‌ను తెచ్చింది. ఇప్పటికే ప్రీమియం లైట్ సదుపాయం యూఎస్‌లో అందుబాటులో ఉంది. యూట్యూబ్ ప్రీమియం లైట్ ప్లాన్ ధరను నెలకు రూ.89గా నిర్ణయించారు. ప్రస్తుతం ఇదే ధరకు యూట్యూబ్ ప్రీమియం స్టూడెంట్ సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ అందుబాటులో ఉంది. ఈ ప్లాన్‌లో గేమింగ్, ఫ్యాషన్, బ్యూటీ వంటి కేటగిరీలకు చెందిన 'చాలా వరకు' వీడియోలకు యాడ్‌ఫ్రీ ఎక్స్‌పీరియన్స్ లభిస్తుందని యూట్యూబ్ తన బ్లాగ్‌పోస్ట్‌లో పేర్కొంది. అయితే, 'మోస్ట్' అని పేర్కొందే తప్ప.. ఏయే వీడియోలకు వర్తిస్తుందనే విషయాన్ని స్పష్టంచేయలేదు. మ్యూజిక్, షార్ట్స్ కంటెంట్‌కు యాడ్స్ చూపిస్తోంది.అలాగే, యూట్యూబ్ ప్రీమియం మాదిరిగా లైట్ ప్లాన్‌లో బ్యాగ్రౌండ్‌లో కంటెంట్‌ను వీక్షించడం, డౌన్‌లోడ్ చేసుకోవడం కుదరదు. పైగా లైట్ సబ్‌స్క్రిప్షన్ కేవలం యూట్యూబ్ ప్రధాన యాప్‌నకు మాత్రమే వర్తిస్తుంది. యూట్యూబ్ మ్యూజిక్‌కు వర్తించదు. టు ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌టీవీలు ఇలా ఏ డివైజ్‌లోనైనా లైట్‌ప్లాన్ పనిచేస్తుంది. ప్రస్తుతం యూట్యూబ్ ప్రీమియం ఏడాది ప్లాన్ రూ.1490గా ఉంది. నెలకైతే రూ.149 చొప్పున చెల్లించాలి. నెలకు రూ.299, రూ.219 అద్దె ప్రాతిపదికన ఫ్యామిలీ ప్లానులను కూడా విక్రయిస్తోంది.

# టాటా క్యాపిటల్ ఐపీఓ




దిల్లీ: టాటా గ్రూప్ నుంచి మరో బిగ్ ఐపీఓ వస్తోంది. ఆ గ్రూపునకు చెందిన నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ టాటా క్యాపిటల్ మార్కెట్ నుంచి పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.15,512 కోట్లు సమీకరించనుంది. అక్టోబర్ 6 నుంచి అక్టోబర్ 8 వరకు సబ్‌స్క్రిప్షన్‌కు అందుబాటులో ఉంటుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు అక్టోబర్ 3న బిడ్డింగ్ విండో తెరుచుకోనుంది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా ఒక్కో షేరు ధరను రూ.310-326గా నిర్ణయించారు. 13న మార్కెట్‌లోకి ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది.ఈ ఐపీఓ గురించి ముఖ్యమైన 10 పాయింట్లు ఐపీఓలో భాగంగా మొత్తం 47.58 కోట్ల షేర్లను టాటా క్యాపిటల్ విక్రయించనుంది. 21 కోట్ల షేర్లను ఫ్రెష్ ఇష్యూ ద్వారా, 26.58 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించనున్నారు. ఈ కంపెనీలో టాటాసన్స్‌కు 88.6 శాతం వాటా ఉండగా.. ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు 1.8 శాతం వాటా ఉంది. టాటా సన్స్ 23 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించనుండగా.. ఐఎఫ్‌సీ 3.58 కోట్ల షేర్లను అమ్మనుంది.

పబ్లిక్ ఇష్యూలో భాగంగా 50 శాతం షేర్లను క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు రిజర్వ్ చేశారు. 35 శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు, 15 శాతం షేర్లను నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోసం కేటాయించారు.పబ్లిక్ ఇష్యూ ద్వారా సమీకరించిన నిధులను టైర్-1 క్యాపిటల్ బేస్‌ను బలోపేతం చేయడానికి, భవిష్యత్ క్యాపిటల్ అవసరాలకు వినియోగించనుంది.అప్పర్ లేయర్ ఎన్‌బీఎఫ్‌సీలు 3 ఏళ్లలో మార్కెట్‌లో లిస్ట్ అవ్వాలన్న ఆర్‌బీఐ ఆదేశాల మేరకు టాటా క్యాపిటల్ పబ్లిక్ ఇష్యూకు సిద్ధమైంది. ఇదే కేటగిరీలో హెచ్‌డీబీ ఫైనాన్షియల్, బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ పబ్లిక్ ఇష్యూకు వచ్చాయి.పబ్లిక్ ఇష్యూ కోసం టాటా క్యాపిటల్ ఈ ఏడాది ఏప్రిల్‌లో ప్రీ-ఫైలింగ్ రూట్‌లో సెబీకి ముసాయిదా పత్రాలను సమర్పించింది. జులైలో అనుమతులు పొందింది. 2023లో వచ్చిన టాటా టెక్నాలజీస్ తర్వాత వస్తున్న అతిపెద్ద ఐపీఓ ఇదే కావడం గమనార్హం.ఆర్థిక వివరాలు చూస్తే.. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.3,655 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. అంతకుముందు ఏడాది ఈ మొత్తం రూ.3,327 కోట్లుగా ఉంది. ఆదాయం సైతం రూ.18,175 కోట్ల నుంచి రూ.28,313 కోట్లకు పెరిగింది.

2007లో టాటా క్యాపిటల్ వాణిజ్య సేవలను ప్రారంభించింది. 2025 మార్చి 31 వరకు 70 లక్షల మంది కస్టమర్లకు రుణాలు అందించింది. వేతన, స్వయంఉపాధి పొందే వ్యక్తులతో పాటు సూక్ష్మచిన్న మధ్యతరహా వ్యాపారులతో పాటు కార్పొరేట్లకూ ఈ సంస్థ రుణాలు అందిస్తోంది. రుణాలతో పాటు ఇన్సూరెన్స్, క్రెడిట్ కార్డులు, వెల్త్‌మేనే-జ్‌మెంట్ సేవలు, ప్రైవేటు ఈక్విటీ ఫండ్స్‌కు ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్‌గానూ వ్యవహరిస్తోంది.ఈ ఇష్యూకు యాక్సిస్ క్యాపిటల్, కోటక్ మహీంద్రా క్యాపిటల్ కంపెనీ, పీఎన్‌బీ పారిబాస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, హెచ్‌ఎస్‌బీసీ సెక్యూరిటీస్ క్యాపిటల్ మార్కెట్స్ ప్రైవేట్ లిమిటెడ్, సిటీ గ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఐసీఐసీఐ సెక్యూరిటీస్, ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసెస్, ఎస్‌బీఐ క్యాపిటల్ మార్కెట్స్, జేపీ మోర్గాన్ ఇండియా బుక్ రన్నింగ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

# అభిషేక్ శర్మకు రూ.33 లక్షల కారు గిఫ్ట్



ఆసియా కప్ ఫైనల్ మినహా టోర్నీ సాంతం అద్భుతంగా ఆడిన భారత యువ బ్యాటర్ అభిషేక్ శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ' అవార్డు దక్కింది. అతడు 7 మ్యాచుల్లో 314 పరుగులు చేసి, టాప్ స్కోరర్‌గా నిలిచాడు. దానికింద గిఫ్ట్‌గా 'హవల్ హెచ్ 9' కారు వరించింది. మరి ఆ కారు విశేషాలు తెలుసా ఎలాంటి కఠిన పరిస్థితుల్లోనైనా తట్టుకొనేలా అధునాతన సాంకేతికతతో చైనాకు చెందిన గ్రేట్ వాల్ మోటార్ హవల్ బ్రాండ్ కారును రూపొందించింది. ఈ ఎస్‌యూవీ లో 2.0 లీటర్ టర్బోఛార్జ్‌డ్ 4 సిలిండర్ గ్యాసోలిన్ ఇంజిన్ ఉంటుంది. ప్రయాణికుల భద్రతకు సంబంధించిన ప్రత్యేకమైన ఫీచర్లు ఉన్నాయి.ఆరు ఎయిర్‌బ్యాగ్స్ సౌకర్యంతో పాటు బ్లైండ్ స్పాట్ డిటెక్షన్ సదుపాయం ఉంది. అడాప్టివ్ క్రూజ్ కంట్రోల్ ద్వారా ట్రాఫిక్ కండీషన్‌ను బట్టి వేగం సర్దుబాటు అవుతుంది.

360 డిగ్రీస్ వ్యూ కెమెరాతో పాటు ఆటో, ఎకో, స్పోర్ట్, సాండ్, స్నో, మడ్ వంటి డ్రైవ్ మోడ్స్ ఉన్నాయి.

అలాగే 14.6 అంగుళాల టచ్‌స్క్రీన్ డిస్‌ప్లే, 10-స్పీకర్ సౌండ్ సిస్టమ్ సౌలభ్యం కూలింగ్ కోసం సీట్ వెంటిలేషన్, రిఫ్రెష్ డ్రైవింగ్ కోసం మసాజ్ ఫీచర్‌హవల్ సౌదీ అరేబియా వెబ్‌సైట్ ప్రకారం దీని ధర మన కరెన్సీలో రూ.33,60,658గా ఉంది.

## బంగారం ధర ధగ ధగ



హైదరాబాద్, సెప్టెంబర్ 23: బంగారం ధరలు రోజురోజుకూ దూసుకెళ్తున్నాయి. గోల్డ్‌ధర మంగళవారం మరోసారి పెరిగి ఆల్ టైం రికార్డును సృష్టించింది. న్యూఢిల్లీలో మంగళవారం తులం (10 గ్రాములు) బంగారం ధర ఏకంగా రూ.1,18,900 పలికింది. సోమవారం రూ.1,16,000 పలికిన ధర ఒక్కరోజులోనే అమాంతం పెరగడం గమనార్హం. మరోవైపు వెండి ధరలు కూడా పెరిగాయి. న్యూఢిల్లీలో కిలో వెండి ధర రూ.1,39,600 పలికింది. డాలర్‌తో పోలిస్తే రుపాయి విలువ కనిష్ఠ స్థాయికి పడిపోవడం, అమెరికా ప్రభుత్వం హెచ్‌1బీ వీసా దరఖాస్తు ఫీజు పెంపు అంశాలన్నీ బంగారం ధరలు పెరగడానికి కారణమయ్యాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ధరలు అకస్మాత్తుగా పెరగడానికి ప్రధాన కారణం అనిశ్చిత భౌగోళిక రాజకీయ పరిస్థితులు, ఇతర పెట్టుబడి సాధనాల కంటే పసిడిపై ప్రజలకు నమ్మకం పెరగడం కారణాలని అభిప్రాయపడుతున్నారు. రానున్న నాలుగేళ్లలో తులం బంగారం ధర రూ.1.81 లక్షలకు చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు.

# కొత్త ఎలక్ట్రిక్ ప్యాసింజర్, గూడ్స్ వాహనాలన్నీ అలర్ట్ సిస్టమ్



దిల్లీ: సాధారణంగా వాహనాలు రోడ్డు మీదకి వచ్చినపుడు ఇంజిన్ సౌండ్ వల్ల హారన్ కొట్టకపోయినా గుర్తించడం సులువే. అదే ఎలక్ట్రిక్ వాహనాల విషయానికొచ్చినప్పుడు అవి బ్యాటరీ, మోటార్ సాయంతో పనిచేయడం వల్ల వాటి నుంచి శబ్దం వెలువడదు. కాబట్టి వెనక నుంచి ఏదైనా వాహనం వస్తున్నా గుర్తించడం కష్టం. దీంతో ప్రమాదాలకు ఆస్కారం ఉంటుందని భావించిన కేంద్రం.. ఎలక్ట్రిక్ వాహనాలకు వెహికల్ అలర్ట్ సిస్టమ్ తప్పనిసరి చేసింది.2027 అక్టోబర్ 1 నుంచి అన్ని ఎలక్ట్రిక్ కార్లు, బస్సులు, ట్రక్కులకు ఈ సిస్టమ్ తప్పనిసరి అని రోడ్డు రవాణా, రహదారి మంత్రిత్వశాఖ స్పష్టం చేసింది. రోడ్డు భద్రతను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. 2026 అక్టోబర్ 1 తర్వాత తయారయ్యే కొత్త ఎలక్ట్రిక్ ప్యాసింజర్, గూడ్స్ వాహనాలన్నీ అలర్ట్ సిస్టమ్ సదుపాయంతోనే రోడ్లపైకి రావాలని మంత్రిత్వశాఖ విడుదల చేసిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌లో పేర్కొంది.వాహనం కదిలే సమయంలో ఈ సిస్టమ్ కృత్రిమ శబ్దాన్ని విడుదల చేస్తుంది. దీంతో పాదచారులు, రోడ్డుపై ఉన్న ఇతర ప్రయాణికులు వాహనం వస్తుందని ముందుగానే గుర్తించొచ్చు. ఏఐఎస్-173 ప్రమాణాల ప్రకారం వినిపించే శబ్ద స్థాయిలతో ఈ సౌండ్ సిస్టమ్ అమర్చాలని నోటిఫికేషన్ స్పష్టం చేసింది. ఇప్పటికే అమెరికా, జపాన్, యూరోపియన్ యూనియన్‌లోని కొన్ని దేశాలు హైబ్రిడ్ వాహనాలకు వినియోగాన్ని తప్పనిసరి చేశాయి.

## జొమాటోలో కొత్త ఫీచర్




ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో సరికొత్త ఫీచర్‌తో ముందుకువచ్చింది. వినియోగదారులు ఆర్డర్ చేసేటప్పుడు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ఎంచుకునేలా హెల్తీమోడ్‌ను తీసుకువచ్చింది ఈ మోడ్‌తో ఎంచుకున్న ఆహారంలోని పోషక విలువల రేటింగ్‌ను తెలుసుకోవచ్చు. ఈ విషయాన్ని తెలియజేస్తూ జొమాటో సీఈఓ దీపిందర్ గోయల్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. వినియోదారులు ఆహారాన్ని ఆర్డర్ చేసుకోవడాన్ని జొమాటో సులభతరం చేసింది. అయితే ఆరోగ్యానికి మేలు చేసే ఆహారం గురించి తెలియజేసే విషయంలో మాత్రం తగిన సదుపాయం లేదు. ఇది నన్ను ఆలోచింపచేసింది. ఈ లోపాన్ని సరిదిద్దేందుకు హెల్తీమోడ్‌ను తీసుకువస్తున్నాం. ఈ మోడ్‌లోని ప్రతీ వంటకానికి ఒక స్కోర్ ఉంటుంది. ప్రొటీన్లు, కాంప్లెక్స్ కార్బ్స్, ఫైబర్, మైక్రోన్యూట్రియెంట్స్ ఆధారంగా లో-సూపర్ స్కోర్ కనిపించనుంది. ప్రస్తుతం ఇది గురుగ్రామ్‌లో అందుబాటులోకి వచ్చింది. ఇతర నగరాల్లో సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురానున్నాం. దీనిని ప్రయత్నించండి. ఏవైనా లోపాలు ఉంటే చెప్పండి. మా మిషన్..'బెటర్ ఫుడ్ ఫర్ మోర్ పీపుల్' లక్ష్యానికి ఇది దగ్గరగా ఉందని నేను భావిస్తున్నాను" అని రాసుకొచ్చారు. ప్రొఫెషనల్ అథ్లెట్లు కూడా ఆధారపడేలా తాము హెల్తీమోడ్‌ను రూపొందించామని వెల్లడించారు. యూజర్ల ఆరోగ్యంపై శ్రద్ధ చూపేలా గతంలోనూ జొమాటో ఒక ఫీచర్‌ను తీసుకువచ్చింది. "ఉదాహరణకు.. మీరు నాన్‌ను ఎంపిక చేసుకొనేందుకు ప్రయత్నిస్తే ఆ సమయంలో నాన్‌కు బదులు రోటీ ఎంచుకుంటారా? అంటూ ఓ ప్రత్నామ్యాయ ఎంపికను చూపిస్తాం. లేదా మీకు ఏదైనా తీపి పదార్థం తినాలనుకుంటే తక్కువ కేలరీలు ఉన్న స్వీట్‌ను ఎంపిక చేసేందుకు ఫీచర్ తోడుంటుంది" అని గోయల్ వెల్లడించిన సంగతి తెలిసిందే.

# ఫోర్డ్, ఫోక్స్‌వ్యాగన్‌ను దాటేసిన మారుతీ సుజుకీ



ఫోర్డ్, ఫోక్స్‌వ్యాగన్‌ను దాటేసిన మారుతీ సుజుకీ దేశీయ ఆటోమొబైల్ దిగ్గజం మారుతీ సుజుకీ ప్రపంచంతో అత్యంత విలువైన టాప్-10 ఆటోమేకర్స్ జాబితాలో స్థానం సంపాదించింది. దాదాపు 57.6 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువతో ఈ జాబితాలో ఎనిమిదో స్థానంలో నిలిచింది. ఈ క్రమంలో ఫోర్డ్, జనరల్ మోటార్స్ (జీఎం), ఫోక్స్‌వ్యాగన్ వంటి అంతర్జాతీయ దిగ్గజాలను దాటేసింది.

ప్రపంచ ఆటోమేకర్స్ ర్యాంకింగ్స్‌లో టెస్లా అగ్రస్థానంలో ఉంది. దాని మార్కెట్ విలువ 1.4 ట్రిలియన్ డాలర్లు. రెండో స్థానంలో టయోటా (314 బిలియన్ డాలర్లు), మూడో స్థానంలో బీవైడీ (133 బిలియన్ డాలర్లు), నాలుగో స్థానంలో ఫెరారీ (92.7 బిలియన్ డాలర్లు), ఐదో స్థానంలో బీఎండబ్ల్యూ (61.3 బిలియన్ డాలర్లు), ఆరో స్థానంలో మెర్సిడెస్-బెంజ్ (59.8 బిలియన్ డాలర్లు) ఉన్నాయి. తాజాగా 57.6 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువతో మారుతీ సుజుకీ.. ఫోర్డ్ (46.3 బిలియన్ డాలర్లు), జీఎమ్ (57.1 బిలియన్ డాలర్లు), ఫోక్స్‌వ్యాగన్‌లను (55.7 బిలియన్ డాలర్లు) వెనక్కి నెట్టి ఎనిమిదో స్థానాన్ని అందుకుంది.

# అరట్టై' డౌన్‌లోడ్స్‌లో దూసుకెళ్తోంది




దూసుకెళ్తున్న అరట్టై.. 3 రోజుల్లో 3 వేల నుంచి 3.5 లక్షలకు క్లౌడ్ ఆధారిత సర్వీసులు అందించే స్వదేశీ ప్లాట్‌ఫాం జోహో తీసుకొచ్చిన మెసేజింగ్ యాప్ 'అరట్టై' డౌన్‌లోడ్స్‌లో దూసుకెళ్తోంది. కేవలం మూడు రోజుల్లోనే రోజువారీ సైన్‌అప్స్ 3 వేల నుంచి 3.5 లక్షలకు పెరిగాయి. ఈమేరకు జోహో వ్యవస్థాపకులు శ్రీధర్ వెంబు ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. మూడు రోజుల్లో వంద రెట్ల వృద్ధి సాధించిందన్నారు. కొందరు దీన్ని 'వాట్సప్ కిల్లర్'గా పేర్కొంటున్నారు. ఈ యాప్ గురించి 5 ముఖ్యమైన విషయాలు ఇప్పుడు చూద్దాం.అరట్టై అంటే..?అరట్టై అంటే తమిళంలో మాట్లాడుకోవడం. ఈ యాప్‌ను జోహో కార్పొరేషన్ 2021లోనే లాంచ్ చేసింది. అయితే ప్రస్తుతం దీనికి మంచి ఆదరణ లభిస్తోంది. వన్-టు-వన్, గ్రూప్ చాట్స్, వాయిస్ నోట్స్, ఫొటో/వీడియో షేరింగ్, స్టోరీస్, బ్రాడ్‌కాస్ట్ ఛానల్స్ వంటి సదు-పాయాలు ఉన్నాయి.ఒకే యాప్.. బహుళ ఫీచర్లుటెక్స్ట్, మీడియా, ఫైల్ షేరింగ్, ఆడియో, వీడియో కాల్స్ (ఎండ్ టు ఎండ్ ఎన్‌క్రిప్షన్)బీ డెస్క్‌టాప్, ఆండ్రాయిడ్- టీవీ ఇంటిగ్రేషన్‌తో కూడిన మల్టీ డివైజ్ సపోర్ట్‌బీ స్టోరీస్, ఛానల్ క్రియేషన్, వ్యాపారుల కోసం అవసరమైన బేసిక్ ఫీచర్లన్నీ ఈ యాప్ అందిస్తోంది. ప్రైవసీకి ప్రాధాన్యం ఇవ్వడం ఈ యాప్ ప్రధానాంశం. వ్యక్తిగత డేటాను మోనిటైజ్ చేయబోమని జోహో స్పష్టం చేసింది.3 వేల నుంచి 3.5 లక్షల డౌన్‌లోడ్లు..2021 నుంచే ఈ యాప్ అందుబాటులో ఉన్నప్పటికీ.. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ఈ యాప్‌ను ప్రోత్సహిస్తూ ప్రజలు వాడాలని పిలుపునివ్వడంతో డౌన్‌లోడ్లు గణనీయంగా పెరిగాయి. దీంతో అరట్టై ఆండ్రాయిడ్, యాపిల్ యాప్ స్టోర్‌లో నెట్‌వర్కింగ్ విభాగంలో నంబర్-1 స్థానంలో నిలిచింది. సోషల్ మీడియాలో ఈ యాప్‌పై చర్చలు మరింత పెరిగాయి. "మూడు రోజుల్లో 100 రెట్లు వృద్ధి వచ్చింది. రోజూ 3 వేల నుంచి 3.5 లక్షల సైన్‌అప్స్‌కి వెళ్లిపోయాం. మరో 100 రెట్లు పెరుగుదల కోసం ఎమర్జెన్సీ బేసిస్‌లో సర్వర్లను పెంచుతున్నాం" అని శ్రీధర్ వెంబు పేర్కొన్నారు.నెల ముందే..వాస్తవానికి కంపెనీ ఈ యాప్‌ను అదనపు ఫీచర్లతో నవంబర్‌లో పెద్దఎత్తున రిలీజ్ చేసేందుకు నిర్ణయించింది. కానీ నెల మందే యూజర్లు విపరీతంగా పెరగడంతో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విస్తరణపై జోహో టీమ్ దృష్టిసారించింది. ఓటీపీ ఆలస్యమవడం, కాంటాక్ట్ సింక్ సమస్యలు, కాల్ ఫెయిల్యూర్లు వంటి ఇబ్బందులు కొందరు యూజర్లు రిపోర్ట్ చేస-్తున్నారు. దీన్ని జోహో అంగీకరించింది. దీన్ని త్వరలోనే పరిష్కరిస్తామని పేర్కొంది.వాట్సప్‌కి పోటీ?భారత్‌లో వాట్సప్ యూజర్లు 50 కోట్లకు పైగా ఉన్నారు. ఫ్యామిలీ చాట్స్, ఆఫీస్ వర్క్, బిజినెస్ ట్రాన్సాక్షన్స్ అన్నింటిలోనూ భాగమైపోయింది. ఈ నేపథ్యంలో అరట్టైకి ఇది పెద్ద సవాలుగానే చెప్పాలి. రెండింటిలోనూ ప్రధాన తేడా ఏంటంటే.. ప్రస్తుతం అరట్టైలో కాల్స్ ఎన్‌క్రిప్టెడ్ అయినా, చాట్స్ మాత్రం ఎండ్ టు ఎండ్ ఎన్‌క్రిప్టెడ్ కావు. వాట్సాప్‌నకు ఇది ఒక అడ్వాంటేజ్ అనే చెప్పొచ్చు. అయితే జోహో తన ప్రైవసీ ప్రామిస్‌ని త్వరగా అమలుచేస్తూ, తన మౌలిక సదుపాయాలను విస్తరించుకుంటే ఇది వాట్సాప్‌కి గట్టి పోటీ ఇవ్వగలదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



# ట్రోఫీ ఎక్కడ?

టీమ్‌ఇండియా ఆసియాకప్ గెలిచిన అనంతరం దుబాయ్ స్టేడియంలో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఏసీసీ ఛైర్మన్ నఖ్వీ నుంచి ట్రోఫీని అందుకోవడానికి టీమ్‌ఇండియా తిరస్కరించగఅతడు మరేవిధంగానూ అది భారత్‌కు అందకుండా చేశాడు. నఖ్వీ ట్రోఫీతో పాటు భారత ఆటగాళ్లకు దక్కాల్సిన విజేత పతకాలను కూడా తనతో పట్టుకెళ్లిపోయాడు. దీనిపై ఆగ్రహించిన బీసీసీఐ.. అతడిపై చర్యల కోసం ఐసీసీ సంప్రదిచాలని నిర్ణయించింపహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఆసియాకప్ ఆరంభం నుంచి భారత క్రికెటర్లు.. పాకిస్థాన్ ఆటగాళ్లతో స్నేహభావాన్ని ప్రదర్శించకపోవడం, వాళ్లతో కరచాలనానికి తిరస్కరించడం తెలిసిందే. ఆసియాకప్ గెలిచిన అనంతరం కూడా అదే వైఖరిని కొనసాగించిన టీమ్‌ఇండియా.. ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) ఛైర్మన్ మోసిన్ నఖ్వీ నుంచి ట్రోఫీని అందుకోవడానికి నిరాకరించింది. నఖ్వీ పాకిస్థాన్ మంత్రి, ఆ దేశ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఛైర్మన్ కూడా. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా భారత్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలూ చేశాడు. పహల్గాం ఉగ్రదాడి బాధితులకు సంఘీభావాన్ని తెలిపిన భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌పై ఐసీసీకి పాక్ ఫిర్యాదు చేయడం వెనుక అతడు ఉన్నాడు. ఇప్పుడు నఖ్వీ తన స్థాయికి తగని విధంగా వ్యవహరించాడు. తనతో పాటు ట్రోఫీని, భారత ఆటగాళ్లకు దక్కాల్సిన పతకాలను తీసుకుని మైదానాన్ని వీడడంతో.. భారత ఆటగాళ్లు బహు-మతి లేకుండా సంబరాలు చేసుకోవాల్సివచ్చింది. అసలేమైటీమ్‌ఇండియా ఆసియాకప్ గెలిచిన అనంతరం స్టేడియంలో గంటన్నర పాటు గందరగోళం చెలరేగింది. నఖ్వీ నుంచి ట్రోఫీని అందుకోవడానికి భారత జట్టు తిరస్కరించగా.. తానే ఇస్తానని అతడు పట్టుబట్టాడు. నఖ్వీ నుంచి భారత జట్టు ట్రోఫీని అందుకోదని బీసీసీఐ అప్పటికే ఏసీసీకి తెలిపినట్లు సమాచారం. బహుమతి ప్రదాన కార్యక్రమం ఆలస్యం

కాగా.. తొలి గంటలో పాకిస్థాన్ ఆటగాళ్లెవరూ మైదానానికి రాలేదు. అప్పటికే మైదానంలో ఉన్న భారత జట్టు.. నఖ్వీ తప్ప వేదిక మీద ఉన్న ఎవరి నుంచైనా ట్రోఫీ తీసుకోవడానికి సుముఖతను వ్యక్తం చేసింది. ఎమిరేట్స్ క్రికెట్ బోర్డు వైస్ ఛైర్మన్ ఖాలిద్ జరూని ట్రోఫీని అందిస్తారని భావించారు. కానీ నఖ్వీ వేదిక మీద ఉన్నంతవరకు భారత ఆటగాళ్లు అక్కడికి వెళ్లరని బీసీసీఐ స్పష్టం చేయగా.. వేదిక నుంచి వెళ్లిపోవడానికి అతడు తిరస్కరించాడుఈ పరిణామాల నేపథ్యంలో ప్రెజెంటర్ సైమన్ డౌల్.. స్పాన్సర్లు ఇచ్చే వ్యక్తిగత అవార్డులను ప్రకటించాడు. విలువైన ఆటగాడిగా కుల్‌దీప్, విలువైన ఇన్నింగ్స్‌కు దూబె అవార్డులు అందుకున్నారు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా తిలక్,ప్లేయర్ ఆఫ్ ద సిరీస్'గా అభిషేక్ పురస్కారాలు తీసుకున్నారు. తర్వాత పాకిస్థాన్ ఆటగాళ్లు తమ బహుమతులను బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు (బీసీబీ) అమినుల్ ఇస్లామ్ నుంచి అందుకున్నారు. ఆ తర్వాత డౌల్.. "భారత క్రికెట్ జట్టు తన అవార్డులను అందుకోవట్లేదని ఏసీసీ నాకు సమాచారమిచ్చింది. కాబట్టి ఈ కార్యక్రమం ముగిసింది" అని ప్రకటించాడు. ఆ తర్వాత నఖ్వీ పోడియం నుంచి దిగిపోయాడు. ఏసీసీ ఈవెంట్ సిబ్బంది సహా అందరినీ ఆశ్చర్యపరుస్తూ తన వెంట ట్రోఫీని తీసుకెళ్లిపోయాడు.నఖ్వీని తప్పించేలాఆసియా కప్‌ను నఖ్వీ తన వెంట తీసుకెళ్లడంపై బీసీసీఐ సీరియస్‌గా ఉంది. ఐసీసీ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లనుంది. ఏసీసీ అధ్యక్ష పదవి నుంచి అతణ్ని తప్పించడానికి భారత బోర్డు ప్రయతిస్తున్నట్లు సమాచారం. "నఖ్వీ నుంచి ట్రోఫీ అందుకోవడానికి మేం తిరస్కరించాం. ఎందుకంటే పాకిస్థాన్‌లో ముఖ్య నాయకుల్లో అతడొకడు. భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాడు. మేం తిరస్కరించామంటే దానర్థం.. ట్రోఫీతోపాటు పతకాలను తనతో తీసుకెళ్లమని కాదు. అతడలా చేయడం దురదృష్టకరం. నఖ్వీ వీలైనంత త్వరగా ట్రోఫీ, పతకాలు తిరిగిస్తాడని భావిస్తున్నాం" అని సైకియా చెప్పాడు. "నఖ్వీ ఇలా చేస్తాడని ఊహించలేదు. అతడిది పిల్ల చేష్ట. నవంబరు మొదటి వారంలో జరిగే సమావేశంలో ఐసీసీకి ఫిర్యాదు చేస్తాం" అని అన్నాడుట్రోఫీ లేకున్నా.. ఉన్నట్లు!పాకిస్థాన్ ఆటగాళ్లు రన్నరప్ పతకాలు అందుకుంటున్న సమయంలో కాస్త దూరంలో భారత క్రికెటర్లు కింద పడుకుని ముచ్చట్లు చెప్పుకుంటూ సరదాగా కనిపించారు. బహుమతి ప్రదాన వేడుక ముగిసినట్లు డౌల్ ప్రకటించాక.. టీమ్‌ఇండియా భిన్న రీతిలో సంబరాలు చేసుకుంది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కప్పు పట్టుకుని వస్తున్నట్లు అభినయించగా.. మిగతా జట్టు దాన్ని అందుకుంటున్నట్లు నటించింది. ఆ తర్వాత అందరూ కప్పును పైకెత్తినట్లుగా చేతులు పైకెత్తి సంబరాలు చేసుకున్నారు. అప్పుడే నిర్వాహకులు బాణసంచా వెలుగులతో సహకారం అందించారు. మ-రోవైపు స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి హోటల్లో తన పడకపై టీ కప్పునే ఆసియా కప్‌లా పట్టుకున్నట్లు పోజిచ్చాడు. ఇక ఫైనల్లో శాంసన్‌ను ఔట్ చేసినపుడు పాక్ స్పిన్నర్ అబ్రార్ తల తిప్పుతూ సంబరాలు చేసుకోగా.. మ్యాచ్ అనంతరం హర్షిత్, అర్ష్‌దీప్, జితేశ్ అతణ్ని అనుకరిస్తూ కౌంటర్ ఇచ్చారు.

# అమ్మాయ్.. అదరగొట్టేయ్

## మహిళల వన్డే ప్రపంచకప్ నేటి నుంచే



భారత జట్టుపై భారీ అంచనాలుతొలి మ్యాచ్‌లో శ్రీలంకతో ధీమధ్యాహ్నం 3 నుంచిగువాహటిఉత్కంఠభరిత ఆసియా కప్ ఫైనల్లో అద్భుత విజయంతో అభిమానులను ఉర్రూతలూగించింది టీమ్‌ఇండియా. ఆ టోర్నీ ముగిశాక ఒక్క రోజు విరామంలో సొంతగడ్డపై మెగా క్రికెట్ టోర్నీకి రంగం సిద్ధమైంది. మహిళల వన్డే ప్రపంచకప్‌నకు మంగళవారమే శ్రీకారం. స్వదేశంలో ఆడుతుండడం, ఇటీవలి ప్రదర్శన మెరుగ్గా ఉండడంతో భారత జట్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికాల రూపంలో హర్మన్‌ప్రీత్ సేన అధిగమించాల్సిన అడ్డంకులూ గట్టివే. మరి రెండుసార్లు ఫైనల్ చేరినా విజేతగా నిలవలేకపోయిన భారత జట్టు.. ఈసారైనా కథ మారుస్తుందా? కప్పు కోసం సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతుంమహిళల క్రికెట్లో అత్యున్నత టోర్నీ వన్డే ప్రపంచకప్‌నకు సమయం ఆసన్నమైంది. ఈసారి భారత్ ఆతిథ్యమిస్తున్న టోర్నీ మంగళవారమే గువాహటిలో ఆరంభం కానుంది. తొలి మ్యాచ్‌లో ఆతిథ్య భారత్.. శ్రీలంకను ఢీకొనబోతోంది. ఈ రెండు జట్లతో పాటు ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ కప్పు కోసం పోటీ పడుతున్నాయి. రౌండ్ రాబిన్ పద్ధతిలో సాగే టోర్నీలో ప్రతి జట్టు.. మిగతా ఏడు జట్లతో ఒక్కో లీగ్ మ్యాచ్ ఆడుతుంది. లీగ్ దశ ముగిసేసరికి టాప్-4 నిలిచే జట్లు సెమీస్‌కు అర్హత సాధిస్తాయి. గ్రూప్ దశ అక్టోబరు 26న ముగుస్తుంది. 29, 30 తేదీల్లో సెమీస్ జరుగుతాయి. ఫైనల్ నవంబరు 2న ఉంటుందిపాకిస్థాన్ తన మ్యాచ్‌లన్నింటినీ కొలంబోలో ఆడుతుంది. ఈ ఏడాది ఆరంభంలో పాకిస్థాన్ ఆతిథ్యమిచ్చిన పురుషుల ఛాంపియన్స్ ట్రోఫీలో తన మ్యాచ్‌లను భారత్ తటస్థ వేదిక యూఏఈలో ఆడింది. అందుకు బదులుగా ఈ టోర్నీ కోసం పాక్ మహిళల జట్టు భారత్‌కు రాలేదు. కొలంబోను వేదికగా ఎంచుకుంది. ఆ జట్టు సెమీస్, ఫైనల్‌కు వస్తే ఆ మ్యాచ్‌లు కూడా కొలంబోలోనే జరగొచ్చు. ఇక తొలి మ్యాచ్‌లో భారత్ స్పష్టమైన ఫేవరెట్‌గా కనిపిస్తోంది. స్మృతి మంధాన, ప్రతీక రావల్, హర్లీన్ డియోల్, హర్మన్‌ప్రీత్, దీప్తి శర్మ, రిచాలతో భారత బ్యాటింగ్ ఆర్డర్ బలంగా ఉంది. రేణుక సింగ్, దీప్తి, రాధ యాదవ్, అరుంధతి రెడ్డి, శ్రీ చరణిలతో బౌలింగ్‌కూ ఢోకా లేదు. మరోవైపు లంక.. కెప్టెన్ చమరి ఆటపట్టు, ఆల్‌రౌండర్ కవిష్క.. బ్యాటర్లు విష్మి, హర్షిత.. స్పిన్నర్లు సుగంధిక, ఇనోకాలపై ఎక్కువ ఆశలు పెట్టుకుందివీళ్ల చేతుల్లోనేఈసారి భారత జట్టు బలమైన బృందంతోనే ప్రపంచకప్ వేటకు సిద్ధమైంది. అయితే ఆ బృందంలో కొందరు ఎంతో కీలకం. వారి ప్రదర్శన మీదే జట్టు భవితవ్యం ఆధారపడనుంది. బ్యాటింగ్‌లో స్మృతి మంధాన, హర్మన్‌ప్రీత్ భారత్‌కు అత్యంత కీలకం. ఆస్ట్రేలియాపై 400 పైచిలుకు లక్ష్య ఛేదనలో భారత్ దీటుగా స్పందించిందంటే వీరి దూకుడే కారణం. స్మృతి ప్రస్తుతం కెరీర్ ఉత్తమ ఫామ్‌లో ఉంది. మెరుపు ఆరంభాలతో జట్టుకు అదిరే ఆరంభాలందిస్తోంది. ఆమె టోర్నీలో నిలకడగా రాణిస్తే సగం చింత తీరిపోతుంది. ఇక మిడిలార్డర్లో భాగస్వామ్యాలు నెలకొల్పి జట్టుకు పెద్ద స్కోర్లు సాధించి పెట్టాల్సిన బాధ్యత హర్మన్‌దే. ఆమె అపార అనుభవం జట్టుకు ఎంతో ఉపకరిస్తుందనడంలో సందేహం లేదు. మధ్యలో ఫామ్ లేమితో ఇబ్బంది పడ్డా.. ప్రపంచకప్ ముంగిట ఆమె ఊపందుకుంది. ఆల్‌రౌండర్ దీప్తి శర్మ ఇటు బ్యాటుతో, అటు బంతితో కీలక పాత్ర పోషించాల్సి ఉంది. ఆమె కూడా సూపర్ ఫామ్‌లో ఉండడం జట్టుకు కలిసొచ్చే అంశం. బౌలింగ్‌లో కొత్త బంతి బౌలర్ రేణుక సింగ్‌పై జట్టుకు శుభారంభాలందించాల్సిన బాధ్యత ఉంవైజాగ్.. కీలకఈసారి



జట్టుకు బాగానే అవగాహన ఉంటుంది. ఈ సానుకూలతతో ప్రత్యర్థులపై జట్టు పైచేయి సాధించి సెమీస్ అవకాశాలను మెరుగు పరుచుకుంటుందేమో చూడాలి.అడ్డంకులను అధిగమిస్తారా?గతంతో పోలిస్తే భారత జట్టుపై ఈసారి ప్రపంచకప్‌లో ఎక్కువ అంచనాలే ఉ న్నాయి. హర్మన్‌ప్రీత్ సేన ఇటీవలి ఆటతీరే అందుక్కారణం. ప్రపంచకప్ ముంగిట ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌లో భారత్ దీటుగా స్పందించింది. ఆసీస్‌ను ఓ మ్యాచ్‌లో వందకు పైగా పరుగుల తేడాతో ఓడించడంతో పాటు.. 413 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడానికి తుదికంటా పోరాడింది. ఈ ప్రదర్శన చూశాకే.. ప్రపంచకప్‌లో కంగారూ జట్టు ఎదురైనా ఎదుర్కోగలదనే ధీమా వచ్చింది. అయితే ఇలాంటి మెగా టోర్నీలంటే ఆస్ట్రేలియా పురుషుల జట్టు లాగే మహిళలు కూడా చెలరేగిపోతారు. ప్రపంచకప్‌ల్లో వారి రికార్డు చూస్తే ఆ విషయం అర్థ-మైపోతుంది. అన్ని రంగాల్లో భీకరంగా కనిపిస్తున్న ఆస్ట్రేలియాను ఆపడం భారత్ సహా అన్ని జట్లకూ కష్టమే. ఇక టోర్నీలో ఆస్ట్రేలియా తర్వాత మరో మేటి జట్టు.. ఇంగ్లాండ్. ప్రపంచ మేటి ఆల్‌రౌండర్లలో ఒకరైన నాట్ సీవర్ నేతృత్వంలో ఆ జట్టు ఆల్‌రౌండ్ బలంతో కనిపిస్తోంది. బ్యూమాంట్, డంక్లీ, ఎకిల్‌స్టోన్, బెల్, క్యాప్సీ లాంటి బలమైన క్రికెటర్లు ఆ జట్టు సొంతం. దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ కూడా మెరుగైన జట్లే. భారత్ కప్పు గెలవాలంటే ప్రధానంగా వీటి ఎదురయ్యే సవాళ్లను ఛేదించాలి.ఌడుసార్లు చేజారింది.. మరి ఈసారి?వన్డే ప్రపంచకప్‌లో భారత మహిళల ప్రదర్శన పర్వాలేదు. ఇప్పటిదాకా కప్పు గెలవకపోయినా.. రెండుసార్లు ఫైనల్ చేరింది.

# వాట్ ఏ కమ్‌బ్యాక్.. టీమ్‌ఇండియాతో అట్లుంటది మరి



ఆరంభంలో చప్పగా సాగిన ఆసియా కప్ (%ూంఖు జబజూ% 2025)నకు అదిరే ముగింపు లభించింది. భారత్, పాక్ (%×చీణ జం ాూఖ%) మధ్య జరిగిన గ్రూప్ దశ, సూపర్-4 మ్యాచ్‌లు వినోదభరితంగా సాగకపోయినా.. ఆ లోటును మాత్రం నిన్నటి ఫైనల్ మ్యాచ్ తీర్చేసింది. మ్యాచ్ ఆద్యంతం ఇరుజట్ల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. కొన్ని ఓవర్ల పాటు ఒక జట్టు ఆధిపత్యం చెలాయిస్తే.. కాసేపటికే ప్రత్యర్థి జట్టు నుంచి ఊహించని ప్రతిఘటన ఎదురైంది. ఇలా తీవ్ర ఉత్కంఠ నడుమ సాగిన 2025 ఆసియా కప్ ఫైనల్ టోర్నీ చరిత్రలోనే ప్రత్యేక స్థానం సంపాదించుకుందనడంలో ఎలాంటి సందేహం లేదు. జోరుకు బ్రేక్‌లు లేసి.. కుప్పకూల్చాఓపెనర్లు ఫర్హాన్ (57), ఫకార్ జమాన్ (46) రాణించడంతో పాక్ భారీ స్కోరు దిశగా సాగడంతో ఫలితంపై భారత అభిమానుల్లో టెన్షన్ మొదలైంది. పాక్ చేతిలో షాక్ తప్పదా? అని అనుమానాలూ ఒక దశలో వ్యక్తమయ్యాయి. ఈ మ్యాచ్‌లో భారత్ (%ఋఖుఎ ×అఞఖు%) పుంజుకున్న తీరు గురించి కచ్చితంగా చెప్పుకోవాల్సిందే. మ్యాచ్ అర్ధభాగం ముగిసిన తర్వాత మనోళ్లు పాక్ బ్యాటర్ల జోరుకు బ్రేక్‌లేశారు. ముఖ్యంగా స్పిన్నర్లు తమ తడాఖా చూపించారు. మన స్పిన్నర్ల దెబ్బకు పాక్ చూస్తుండగానే చేతులెత్తేసి కుప్పకూలిపోయింది. ఒకదశలో 107/1తో ఉన్న దాయాది జట్టు నిమిషాల వ్యవధిలో వరుసగా వికెట్లు కోల్పోయి 146కే ఆలౌటైయిందంటే మన బౌలర్లు ఏ సా-ధయిలో చెలరేగారో అర్థం చేసుకోవచ్చు.ఇది కదా కమ్‌బ్యాక్ అంటేచిన్న టార్గెట్.. ఫామ్ ఉన్న అభిషేక్.. ఇంకేముంది? భారత్ సునాయసంగా గెలుస్తుందనుకుంటే 20 పరుగులకే మూడు వికెట్లు. అభిషేక్, గిల్, సూర్య ఔట్. మళ్లీ భారత అభిమానుల్లో టెన్షన్. అయినా, భారత్ పుంజుకున్న తీరు మాత్రం అమోఘం. ఆరంభంలో ఆచితూచి ఆడిన తిలక్ వర్మ క్రమంగా బ్యాటు ఝుళిపించి ఆఖరి వరకు క్రీజులో నిలబడ్డాడు. ఒత్తిడిలోనూ ధైర్యంగా భారీ షాట్లు ఆడిన ఈ యువ బ్యాటర్ పాక్ బౌలర్లకు సవాలు విసిరాడు. క్రమంగా లక్ష్యాన్ని కరిగించి పాక్ గెలుపు ఆశలపై నీళ్లుచల్లాడు. సంజు శాంసన్, శివమ్ దూబె కూడా రాణించడంతో భారత్ సగర్వంగా తొమ్మిదోసారి ఆసియా కప్ టైటిల్‌ను సొంతం చేసుకొని చరిత్ర సృష్టించింది. ఈ ఫైనల్ మ్యాచ్ యువ క్రికెటర్లకు కచ్చితంగా స్ఫూర్తిదాయకమే!


SRI KANCHARLA ATCHUTA RAO
PROUDLY PRESENTS
SSLS Creations
COMING
SOON
Yadha Kumar's
VICTOR OVER ENEMIES
PRODUCER K.UPENDRA DIRECTOR YADHA KUMAR CO PRODUCERS K SUBBA LAKSHMI K SUNITHA


K. ATCHUTA RAO
PRESENTS
SSLS
CREATIONS
ఉపేంద్ర
B Pharmacy
DIRECTOR : SAI KUMAR GUNTREDDI
PRODUCER : UPENDRA KANCHARLA
CO-PRODUCERS : KANCHARLA SUBBALAKSHMI, KANCHARLA SUNEETHA DOP : MANOHAR KOLLI MUSIC : SUKUMAR PAMMI
EDITING & VFX : ANIL KUMAR JALLU LYRICS : SRI SIRAAG CO-DIRECTOR : NANI BORRA MANAGER : BALA GANGADHAR
SOUND DESIGNING : RAAM GANDIKOTA 5.1 MIXING : SANTOSH VODNALA @ V STUDIOS M.SARATH KUMAR, KUDAPA RAMESH
PUBLICITY DESIGNER : WORKLITE (BALAJI)


SLS
EATIONS
KANCHARL
ATCHYUTHRA
PRESENT
అనగనగా
కథలో
ఉగాది
శుభాకాంక్షలు

## 3300 కోట్ల బడ్జెట్‌లో

# హీరో దర్శకరచయితలకు 660కోట్లు?

దాదాపు 3300కోట్ల బడ్జెట్ తో నమిత్ మల్హోత్రా రామాయణం ఫ్రాంఛైజీని నిర్మిస్తున్నానని ప్రకటించాడు. రణబీర్ కపూర్, యష్, సాయిపల్లవి, సన్నీడియోల్ వంటి పెద్ద స్టార్లు ఈ చిత్రంలో నటిస్తున్నారు. ప్రస్తుతం రామాయణం పార్ట్ 1 చిత్రీకరణ శరవేగంగా పూ-ర్తవుతోంది. అయితే ఈ ఫ్రాంఛైజీ బడ్జెట్ లో ఎవరికి ఎంత వాటా వెళుతుంది? అనేదానికి నమిత్ మల్హోత్రా ఇచ్చిన వివరణ ఆశ్చర్యపరిచింనిజానికి ఆయన పారితోషికాల విషయంలో 20: 80 నియమాన్ని అనుసరిస్తున్నానని తెలిపాడు. హీరో, దర్శకరచయితల కోసం 20 శాతం, మిగతాది ఇతర కీలకమైన సినీనిర్మాణం కోసం ఖర్చు అని చెప్పాడు. అంటే అనవసరంగా హీరో-డైరెక్టర్ కోసం సగం బడ్జెట్ పెట్టాల్సిన అవసరం లేదని అతడు స ్ప ష్ట ం గా నే చెప్పాడు. అయితే 20 శాతంలోనే హీరో పారితోషికం, దర్శకుడి పారితోషికంతో పాటు రచయితల బృందం పారితోషికం కూడా ఉంటుంది. మిగతా 80శాతం నుంచి సంగీతం, సెట్లు, వీఎఫ్ఎక్స్, కాస్ట్యూమ్స్, స్టంట్స్, ఎడిటింగ్ అంటూ 24 విభాగాలకు చెల్లించాలి. చాలా మంది ఇతర స్టార్లకు కూడా దీని నుంచే అతడు చెల్లిస్తాడుదీనిని బట్టి రణబీర్ కపూర్ కి, ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న నితీష్ తివారీ వంటి వారికి ఏమేరకు పారితోషికం ముడుతుందో అంచనా వేస్తున్నారు. దాదాపు 3,300 కోట్ల బడ్జెట్‌లో 20 శాతం అంటే 660 కోట్లు. ఈ మొత్తాన్ని రణబీర్, నితీష్ తివారీ అతడి దర్శకత్వ బృందం పంచుకుంటారు. ఇది సముచితమైనదేనని అంచనా వేస్తున్నారు. ఇక ఏ.ఆర్.రెహమాన్, హన్స్ జిమ్మర్ లాంటి దిగ్గజాలకు భారీ ప్యాకేజీలు ముట్టజెప్పాల్సి ఉంటుంది. అయితే ఇంత పెద్ద బడ్జెట్ సినిమా వర్కవుటవ్వాలంటే కేవలం ఇండియా వసూళ్లు సరిపోవు. వరల్డ్ వైడ్ దీనిని ఒక హాలీవుడ్ సినిమా రేంజులో విడుదల చేయాల్సి ఉంటుంది. నమిత్ మల్హోత్రాకు చెందిన డిఎన్ఇజి సంస్థ వీ.ఎఫ్.ఎక్స్ ని పర్యవేక్షిస్తోంది. %-%అవతార్%-% రేంజ్ విజువల్స్ ని భారతీయ పురాణేతిహాస కథ కోసం ఆవిష్కరిస్తారని ప్రజలు అంచనా వేస్తున్నారు. ఆ రేంజుకు తగ్గితే థియేటర్లకు వెళ్లేందుకు ప్రజలు సిద్ధంగా లేరన్నది నమిత్ మల్హోత్రా బృందం గ్రహించాల్సి ఉంటుంది. ఓవైపు ఇబ్బడిముబ్బడిగా భారీ బడ్జెట్ల తో రూపొందుతున్న హాలీవుడ్ సినిమాల వెల్లువలో మునుముందు భారతీయ సినిమాల క్వాలిటీని బడ్జెట్లు కూడా డిసైడ్ చేయనున్నాయి.



## ఆ సక్సెస్ ఫుల్ కాంబినేషన్ కోసం కళావతి!

%'బేబిజాన్' తో కీర్తి సురేష్ బాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కానీ తొలి సినిమా అమ్మడికి డిజాస్టర్ నే మిగిల్చింది. విజయంతో బాలీవుడ్ లో మరిన్ని అవకాశాలు అందుకుంటుందనుకుంటే? అందుకు ఆస్కారం లేకుండా పోయింది. ఇటు తెలుగులో కూడా అవకాశాలు రాలేదు. ప్రస్తుతం తమిళ్ లో రెండు సినిమాలు చేస్తోంది. 'రివాల్వర్ రీటా', 'కన్నై వేడి' చిత్రాల్లో నటిస్తోంది. మరి బాలీవుడ్ సంగతేంటి? అక్కడ లైట్ తీసుకున్నట్లేనా? అంటే నో ఛాన్స్ అంటూ మరో కొత్త ఛాన్స్ తో మురిపించేలా ఉ ందికీర్తి కి మరో బాలీవుడ్ ఛాన్స్యంగ్ హీరో కార్తీక్ ఆర్యన్ కి జంటగా ఓ సినిమాలో ఛాన్స్ అందుకుందని బాలీవుడ్ మీడియాలో వార్తలొస్తున్నాయి. ఇంతకీ ఏంటా సినిమా? అంటే వివరాల్లోకి వెళ్లాల్సిందే. కార్తీక్ ఆర్యన్-లవ్ రంజన్ మ-రోసారి చేతులు కలిపిన సంగతి తెలిసిందే. ఇద్దరు కలిసి ఐదవ సినిమా చేస్తున్నారు. ఇందులో హీరోయిన్ గా కీర్తి సురేష్ పేరును పరిశీలిస్తున్నట్లు తెలిసిందే. ఇటీవలే లవ్ రంజన్ కీర్తికి టచ్ లో కి వెళ్లి స్టోరీ నేరేట్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. కార్తీ కూడా పాత్ర నచ్చడంతో సానుకూలంగా స్పందించిందిట. అయితే ఆ పాత్రకు సంబంధించి టెస్ట్ షూట్ నిర్వహించిన తర్వాతే హీరోయిన్ ఎంపిక ఫైనల్ అవుతుందని లవ్ రంజన్ చెప్పాడుట్ఫైనల్ డెసిషన్ ఎప్పుడోకీర్తితో పాటు మరో నలుగురు బాలీవుడ్ హీరోయిన్లకు స్టోరీ నేరేట్ చేసారుట. అందులో ఇద్దరు భామల్ని టెస్ట్ షూట్ అనంతరం ఎంపిక చేస్తారని వార్తలొస్తున్నాయి. మరి టెస్ట్ షూట్ లో కీర్తి ఫెయిల్ అవుతుందా? పాస్ అవుతుందా? అన్నది ఇప్పుడే తేలదు. అందుకు సమయం పడుతుంది. వాస్తవానికి ఏ నటినైనా బాలీవుడ్ మేకర్స్ టెస్ట్ షూట్ నిర్వహిచంచిన తర్వాత స్టోరీ నేరేట్ చేస్తుంటారు. పాత్రకు సెట్ అవుతుందా? లేదా? అన్నది అక్కడే తేల్చేస్తారకొత్త ఏడాదిలో షురకానీ లవ్ రంజన్ తాను ఎంపిక చేసిన నలుగురు భామలు పాత్రలకు పోటా పోటీగా ఉన్నారు? అన్న ధీమాతో టెస్ట్ షూట్ కి వెళ్లకుండానే స్టోరీ నేరేట్ చేసినట్లు తెలుస్తోంది. కానీ హీరోయిన్ ఛాన్స్ అన్నది ఇద్దరికే ఉంటుంది. మరి మిగతా ఇద్దరు భామల్ని ఇతర పాత్రలకేమైనా పరిశీలిస్తున్నాడా? మరేదైనా సినిమాకు పరిశీలిస్తున్నాడా? అన్నది తేలాలి. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ కి సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. గత చిత్రాల్లాగే బలమైన వినోదం, సంగీతం కామెడీ ఎంటర్ టైగనర్ గా సాగే చిత్రమిది. అన్ని అనుకున్నట్లు జరిగితే వచ్చే ఏడాది పట్టాలెక్కించాలని ప్లాన్ చేస్తున్నారు.



# 800 కోట్ల బ్యూటీ క్రేజ్ ని ఇలా కూడా!



ఏకంగా 800 కోట్ల వసూళ్లనే సాధించింది. ఈ నేపథ్యంలో మడాక్ ఫిల్మ్స్ కామెడీ యూనివర్స్ లో భాగంగా %-%ఛోటా స్త్రీ%-% అనే యానిమేషన్ సినిమా ప్రకటించింది.

%ఇండియాలో యానిమేషన్ చిత్రాలు ఎవరూ చూస్తారులే? అన్న భ్రమని %-%మహావతార్ నరసింహ%-% తుడిచి పెట్టేసిన సంగతి తెలిసిందే. నిజమే అప్పటి వరకూ యానిమేషన్ చిత్రాలకు ఇండియాలో అంతగా ఆదరణలేదు. అలాంటి సినిమాలు చేసినా వృద్ధా ప్రయత్నం తప్ప అంతకు మించి ఒరిగిందేమి లేదు. కానీ %-%మహావతార్ నరసింహ%-% తర్వాత ప్రేక్షకుల ఆలోచన ఎంతగా మారిందన్నది ఆ సినిమా ఫలితం చెప్పకనే చెప్పింది. ఎలాంటి అంచనాలు లేకుండా రిలీజ్ అయినా ఈ చిత్రం పాన్ ఇండియాలో ఎంత పెద్ద విజయం సాధించిందో తెలిసిందే. 40 కోట్లలో నిర్మించిన సినిమా ఏకంగా 300 కోట్ల వసూళ్లను రాబట్టి ఓ చరిత్ర సృష్టించింది. ఓ యానిమేషన్ సినిమా ఈ రేంజ్ లో వసూళ్లు సాధిచిందింది అంటే ఇప్పటికీ నమ్మలేని పరిస్థితే. కానీ ఆడియన్స్ అభిరుచిలో ఎంతగా మార్పు వచ్చిందనడానికి ఈసినిమా విజయమే ఓ ఉ దాహరణ. సరిగ్గా ఇదే స్ట్రాటజీని పట్టుకుని మడాక్ ఫిల్మ్స్ ఓ సినిమా చేస్తోంది. ఇక్కడ తెలివిగా బాలీవుడ్ నటి శ్రద్ధా కపూర్ క్రేజ్ ని ఎన్ క్యాష్ చేసుకుంటుంది. %-%స్త్రీ %-%ఫ్రాంచైజీతో అమ్మడు బాలీవుడ్ లో ఎంత ఫేమస్ అయిందో తెలిసిందే. %-%స్త్రీ %-%ఫ్రాంచైజీ నుంచి రిలీజ్ అయిన రెండు సినిమాలు భారీ విజయాలు సాధించాయిస్త్రీ 2%-% ఏకంగా 800 కోట్ల వసూళ్లనే సాధించింది. ఈ నేపథ్యంలో మడాక్ ఫిల్మ్స్ కామెడీ యూనివర్స్ లో భాగంగా %-%ఛోటా స్త్రీ%-% అనే యానిమేషన్ సినిమా ప్రకటించింది. %-%స్త్రీ %-%ఫ్రాంచైజీలో శ్రద్ధా కపూర్ పాత్ర ఆధారంగా ఈ చిత్రాన్ని తీర్చి దిద్దారు. ఈ యానిమేటెడ్ సినిమా స్త్రీ పాత్ర నేపథ్యానికి సంబంధించిన ప్రశ్నలన్నింటికీ సమాధానం ఇచ్చేలా తెరకెక్కుతుందని తెలిపారు. %-%స్త్రీ 3%-% విడుదలవ్వడానికి ఆరు నెలలు ముందుగానే ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు ప్రకటించారుమొత్తానికి బాలీవుడ్ లో శ్రద్ధా కపూర్ ఇమేజ్..స్త్రీ అనే బ్రాండ్ ఇమేజ్ తో తెలివిగా సినిమాను జనాల్లోకి తీసుకొస్తున్నట్లు అర్థమైంది. కంటెంట్ ఉన్న యానిమేషన్ సినిమాలు అక్కడ బాగానే కనెక్ట్ అవుతాయి. కానీ తెలుగు మార్కెట్ లో ఛాన్స్ లేదు. %-%స్త్రీ %-%సినిమాను ఇక్కడా రిలీజ్ చేసి ఉంటే? ప్లాన్ వర్కౌట్ అయ్యేది . కానీ స్త్రీ ఫ్రాంచైజీ ని కేవలం బాలీవుడ్ కే పరిమితం చేసారు. %-%స్త్రీ 2%-% ని పాన్ ఇండియాలో రిలీజ్ చేస్తారనే ప్రచారం జరిగింది కానీ ఆ ఛాన్స్ మడాక్ ఫిల్మ్స్ ఆ ఛాన్స్ తీసుకోలేదు.

## 95 కేజీల బరువున్న ఎన్టీఆర్‌ని చూసి షాక్



బాలీవుడ్ నటుడు రాహుల్ దేవ్ చాలా తెలుగు చిత్రాల్లో నటించారు. ఇటీవల తన కెరీర్ ప్రారంభంలో తారక్ తో కలిసి పనిచేసిన అనుభవాన్ని గుర్తుచేసుకున్నాడు. సింహాద్రి, నరసింహుడు, దమ్ము చిత్రాలలో విలన్ గా నటించిన రాహుల్ దేవ్ ఆ సమయంలో 95 కేజీలు పైగా బరువున్న జూనియర్ ఎన్టీఆర్ ను మొదటిసారి చూసినప్పుడు తాను ఆశ్చర్యపోయానని తెలిపాడు. ఫస్ట్ ఇంప్రెషన్ చూసి షాక్ అయ్యాను. జూనియర్ ఎన్టీఆర్ ఇంత బరువు ఉండటాన్ని చూసి ఆశ్చర్యపోయానని రాహుల్ దేవ్ అన్నారు. యువ నటుడు సాంప్రదాయ హీరో ఇమేజ్ కు సరిపోడని దేవ్ అనుకున్నాడట. అయితే అతడి ఆకారం ఎలా ఉన్నా, తెరపై నటన, నృత్యం చేయడం, భావోద్వేగాలను వ్యక్తపరచడం, ప్రేక్షకులకు కనెక్ట్ అవ్వడంలో జూనియర్ ఎన్టీఆర్ నేచురల్ ట్యాలెంట్ గొప్పగా ఆకట్టుకుంటాయని అంగీకరించారు. ఫిజికల్ గా రూపం ఎలా ఉన్నా, జూనియర్ ఎన్టీఆర్ తన అసాధారణ ప్రతిభ, ఎనర్జీతో బలమైన ముద్ర వేయగలిగాడని దేవ్ అన్నారఎన్టీఆర్ కొన్నేళ్లుగా తనను తాను మలుచుకున్నాడు. శారీరకంగా తిరిగి తనను తాను ఆవిష్కరించుకున్నాడని అన్నారు. ఎన్టీఆర్ సిక్స్ ప్యాక్ యాబ్స్ ని ప్రదర్శించే వీడియోను చూసిన రాహుల్ దేవ్, ఇప్పుడు పూర్తిగా రూపాంతరం చెందాడు. ఎప్పుడూ లేనంతగా సన్నగా, ఫిట్‌గా కనిపిస్తున్నాడని చెప్పాడు. ఎన్టీఆర్ పరిణామం కష్టపడి పనిచేయడమే కాకుండా అతడికి కళపై అంకితభావం గొప్పది అని రాహుల్ దేవ్ తెలిపాడతాను కెరీర్ ప్రారంభించిన కొత్తలో తెలుగు సినిమాలు డ్రమటిగ్గా ఉండేవి.... కానీ సినిమాటిక్ శైలి ఎలా ఉన్నా ఎన్టీఆర్ లాంటి నటులు ప్రత్యేకంగా ప్రతిభావంతులు.. వారు నిలదొక్కుకోగలిగారని అన్నారు. సరస్వతి దేవి ఆశీర్వాదంతో కొందరు తమను భర్తీ చేయలేని దశకు చేరుకుంటారని గమనించినట్టు దేవ్ తెలిపాడుఅహ్మద్ ఖాన్ దర్శకత్వం వహిస్తున్న %-%వెల్‌కమ్ టు ది జంగిల్%-%లో రాహుల్ దేవ్ నటిస్తున్నారు. అక్షయ్ కుమార్, సునీల్ శెట్టి, సంజయ్ దత్, అనిల్ కపూర్, పరేష్ రావల్, జాక్వెలిన్ ఫెర్నాండెజ్, దిశా పటాని, లారా దత్తా, శ్రేయాస్ తల్పాడే , తుషార్ కపూర్ తదితరులు నటిస్తున్నారు. ఈ ఏడాది డిసెంబర్‌లో విడుదల కానుంది. ఎన్టీఆర్ ప్రస్తుతం డ్రాగన్ చిత్రీకరణను పూర్తి చేస-్తున్నారు. తదుపరి దేవర 2లో నటించే వీలుంది. ఎన్టీఆర్ ఇటీవలి రూపం నిజంగా షాకిస్తోంది. అతడు వార్ 2 కోసం బాగా సన్నబడ్డాడు. ఇప్పుడు ఇంకా పూర్తిగా బక్క చిక్కి కనిపిస్తున్నాడు.




Chief In Editor By KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA...D.NO. 1-96-3,LIG-239/5,SECTOR-5,MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. "RNI,Title-Code:-APTEL/25/A2169", PRINTED By CHAITANYAVARADHI PRINTERSD.NO. 3-9, BHARINIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL :kancharlamediapvtltd@gmail.com, CELL : 8374758811